www.velthuru.com
RNI TEL TEL/ 2019 / 78609
రంగారెడ్డి
VELTHURU TELUGU DAILY

# వెలుతురు

తెలుగు దినపత్రిక
ఆదివారం 06 ఏప్రిల్ 2025
సంపుటి :06 సంచిక : 305 , పేజీలు : 12 వెల:రూ.5/-
TELANGANA, ANDHRA PRADESH






## దేశానికి అనేకమైనటువంటి సేవలు అందించిన మహానుభావుడు బాపు జగ్జీవన్ రామ్ గారు

- ఎమ్మెల్యే పాయాల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:** జవహర్లాల్ నెహ్రూ క్యాబినెట్ లోనే అతి చిన్న వయసులోనే దేశ ఉప ప్రధానిగా,

2 లో..

## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

- సీతారామ కళ్యాణోత్సవ వేడుకలు

**భద్రాచలం,ఏప్రిల్5( వెలుతురు):** ఈ నెల 6న శ్రీరామనవమి పర్వదినం సందర్భంగా భద్రాద్రిలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధం అయ్యింది. ఇక్కడ ఆదివారం జరిగే కళ్యాణోత్సవానికి ప్రముఖులు హాజరువుతన్నారు. ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రాముల వారి



2 లో..



( రాపర్తి భాస్కర్ గౌడ్)

## కృత్రిమ వివాదం సృష్టించడం పట్ల
# ప్రభుత్వం ఆందోళన

- ఫేక్ ఏ ఐ వీడియోస్ వెనుక ఉన్న నిజాలు బయటకు రావాలి
- కంచె గచ్చి బౌలి భూముల పై సీఎం రేవంత్ సమీక్ష సమావేశం
- సమావేశం లో పాల్గొన్న మంత్రులు- రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులు
- ఫేక్ సోషల్ మీడియా పోస్టులతో వివాదం సృష్టించారు
- గతంలో ఇక్కడ అనేక నిర్మాణాలు జరిగాయి
- ఏ ఐ ఫేక్ కాంటెంట్ పై విచారణ కు అనుమతి కోరుతూ హైకోర్టులో పిటీషన్ వేయాలి

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో,ఏప్రిల్ 5:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను లాక్కున్నట్లుగా సోషల్ మీడియా నెట్వర్క్ ద్వారా కృత్రిమంగా వివాదం సృష్టించటం పట్ల రాష్ట్ర ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేసింది. కంచె గచ్చిబౌలి భూములకు సంబంధించి కోర్టులో ఉన్న కేసులపై ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శని వారం సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు ధనసరి అనసూయ సీతక్క , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి , డీజీపీ జితేందర్ , పీసీసీఎఫ్ ఆర్.ఎం. డోబ్రియల్ , టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి , అటవీ శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా తయారు చేసే ఫేక్ వీడియోలు , ఫొటోలు కరోనా వైరస్‌ను మించిన మహమ్మారి లాంటివని ఈ సమావేశం ఆందోళన వ్యక్తం చేసింది. సమాజాన్ని తప్పుదోవ పట్టించే ఏఐ ఫేక్ కంటెంట్ తయారీపై విచారణకు ఆదేశించేలా రాష్ట్ర ప్రభుత్వం తరపున కోర్టుకు విజ్ఞప్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అధికారులను ఆదేశించారు. అలాగే కంచె గచ్చిబౌలిలోని సర్వే నెంబర్ 25 లో ఉన్న భూముల్లో గత 25 ఏండ్లుగా ఎన్నో ప్రాజెక్టులు నిర్మించారు. ఐఎస్‌బీతో పాటు గచ్చిబౌలి స్టేడియం, ఐఐఐటీ, ప్రైవేటు బిల్డింగ్‌లు, రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు,

2 లో..

## అభివృద్ధిని కాంక్షించే వారు
# బీజేపీకి ఓటేయ్యండి

- ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కోడతాం
- ఎంఐఎంను పెంచిపోషించిన కాంగ్రెస్, బీఆర్ఎస్

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):** తమకు సంఖ్యా బలం లేదని అందరూ అంటున్నారని.. కానీ అభివృద్ధిని కాంక్షిచే వారు బీజేపీకే ఓటు వేయబోతున్నారని బీజేపీ అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పారు. శనివారం

2 లో..

## జగ్జీవన్ రాం సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు

- సీఎం రేవంత్ రెడ్డి



2 లో..

## హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



2 లో..

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

- చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే పథకం సన్న బియ్యం పంపిణీ పథకం
- ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ పథకాలకు పెద్దపీట
- పేద ప్రజల పక్షాన నిలిచే ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- అటవీ,పర్యావరణం,దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ

**వరంగల్ వెలుతురు ఏప్రిల్ 05:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం దేశానికి ఆదర్శమని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 27వ డివిజన్ లో రేషన్ దుకాణాలను లబ్ధిదారులకు సన్న బియ్యం అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ నిరుపేదల కడుపు నింపాలనే ఉద్దేశంతో ప్రారంభించిన సన్నబియ్యం కార్యక్రమం ఎంతో విజయవంతం అయిందని లబ్ధిదారులు కూడా దానిని సద్వినియోగం చేసుకుంటున్నారని తెలిపారు. గతంలో దొడ్డు బియ్యం ఇవ్వడం వల్ల దళారీ వ్యవస్థ ఏర్పడి రేషన్ బియ్యాన్ని ఇతర ప్రాంతాలకు అమ్ముకుని సొమ్ము చేసుకునే వారిని నేడు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంతో ప్రతి లబ్ధిదారుడు సన్నబియాన్నే

2 లో..



## చేతగాని పాలనతో
# తెలంగాణ అగాథం

- బిఆర్ఎస్‌కు ఉన్న కమిట్‌మెంట్ మరే పార్టీకి లేదు
- ఉద్యమస్ఫూర్తితో తెలంగాణను అగ్రగామిగా నిలిపాం
- రజతోత్సవ సభపై నేతలో చర్చలో కెసిఆర్



**గజ్వేల్,ఏప్రిల్5( వెలుతురు):** తెలంగాణలో పాలన చేతకాక కాంగ్రెస్ రాష్ట్రాన్ని అగాధంలోకి నెట్టిందని బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అన్నారు. తెలంగాణ బాగోగులపై బీఆర్ఎస్‌కు ఉన్న ఆవేదన మరో పార్టీకి లేదని కేసీఆర్ తెలిపారు. ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్యమ స్ఫూర్తి బీఆర్ఎస్ సొంతమని, దశాబ్దాలుగా పోరాటం చేసిన నిరాశ నిస్పృహల్లో కూరుకుపోయిన తెలంగాణ సమాజానికి స్వరాష్ట్ర చైతన్యాన్ని, స్ఫూర్తిని నింపామన్నారు. రాష్ట్ర సాధనకు శాంతియుత పంథాలో పోరాటాలు నడిపిన ఘన చరిత్ర బీఆర్ఎస్‌ది అని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లు జనరంజకంగా పాలించి దేశానికే ఆదర్శంగా నిలిచామన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ, రజతోత్సవ మహాసభ నేపథ్యంలో ఉమ్మడి ఖమ్మం, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాల ముఖ్య నేతలతో పార్టీ అధినేత కే చంద్రశేఖర్ రావు అధ్యక్షతన సన్నాహక సమావేశం జరిగింది. ఎర్రవెల్లిలో నివాసంలో జరిగిన సమావేశంలో పార్టీ

2 లో..

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

- జపాన్‌లో వారం రోజుల పర్యటన
- 15నుంచి సిఎం రేవంత్ బృందం పర్యటన ఖరారు

**హైదరాబాద్,ఏప్రిల్5( వెలుతురు):** రాష్ట్రానికి భారీ ఎత్తున పెట్టుబడులు రప్పించడమే లక్ష్యంగా సిఎం రేవంత్‌రెడ్డి మరోమారు విదేశీ పర్యటనకు వెళుతున్నారు. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి జపాన్ టూర్ షెడ్యూల్ దాదాపు ఖరాయ్యింది. ఏప్రిల్ 15వ తేదీ నుంచి సిఎం రేవంత్‌రెడ్డి జపాన్‌లో పర్యటించనున్నారు. ఏప్రిల్ 15వ తేదీ నుంచి 23వ తేదీ వరకు 'ఒకాసా ఎక్స్‌ఫో2025'కు సిఎం రేవంత్ హాజరుకానున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో పాటు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు, ఆ శాఖ ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ ఇతర అధికారులు ఈ పర్యటనకు వెళ



2 లో..

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

- కాథలిక్ చర్చిల ఆస్తుపై ఆర్ఎస్ఎస్ కన్ను
- సమిష్టి ఎదుర్కోవాల్సిందే : రాహుల్ ట్వీట్



2 లో..

# మహిళల స్టాళ్లను పరిశీలించిన సిఎం చంద్రబాబు

- మహిళా పథకాలతో ఉన్నతంగా ఎదగాలని సూచన
- బాలికల వసతి గృహం సదర్శించి విద్యార్థులతో ముచ్చట్లు

**అమరావతి,ఏప్రిల్5( వెలుతురు):** బాబూ జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా చందర్లపాడు మండలం, ముప్పాళ్లలో శనివారం నిర్వహించిన ప్రజా వేదిక కార్యక్రమం సందర్భంగా సాంఘిక సంక్షేమ శాఖ, ఎస్సీ కార్పొరేషన్, విభిన్న ప్రతిభావంతుల శాఖ తదితర శాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సందర్శించారు. ఎస్సీ కార్పొరేషన్ సబ్సిడీతో కూడిన సెర్ప్ ఉన్నతి వడ్డీలేని రుణాల మంజూరుకు సంబంధించిన స్టాల్‌ను సందర్శించి.. మహిళలతో మాట్లాడారు. మహిళా సాధికారత దిశగా ప్రభుత్వం అమలుచేస్తున్న కార్యక్రమాలు, పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. విభిన్న ప్రతిభావంతులు,



2 లో..

(మొదటి పేజీ తరువాయి..)

## దేశానికి అనేకమైనటువంటి సేవలు అందించిన మహానుభావుడు బాపు జగ్జీవన్ రామ్ గారు

వ్యవసాయ శాఖ మంత్రిగా దేశానికి అనేక మైనటువంటి సేవలు అందించిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని అదిలాబాద్ పట్టణంలో అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, ఎస్ పి గారి తో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... అతి చిన్న వయసులో దేశ రాజకీయాల ప్రభాహితం చేసే సామాజికతనాన్ని వెనుకబడన తనాన్ని దూరం చేయాలని, వివక్ష లేనటువంటి సమాజాన్ని నిర్మించాలని ఆలోచనతో ముందుకు సాగరని గుర్తు చేశారు. ఈ దేశానికి ఒకపక్క డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మరోపక్క బాబు జగ్జీవన్ రామ్ వీరు ఆలోచనలు ఎప్పుడు కూడా ఈ సమాజమంతా వివక్ష లేని సమాజం నిర్మాణం కావాలని గొప్పగా కలలుగన్నారన్నారు. ఈరోజు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ వారి ఆశయాలకు అనుగుణంగా మనమందరం ముందుకు వెళ్లాలన్నారు. జయంతి వర్ధంతి ఉత్సవాలలో అనేక సందర్భాల్లో మాట్లాడే మాటలు మనం ప్రతి ఒక్కరం నిత్య జీవితంలో రోజుకొకసారైనా గుర్తు చేసుకోవాలన్నారు. వారి ఆలోచనలకు విదంగా మనం అందరం ముందుకు వెళ్లాలని సూచించారు.

## నేటి భద్రాద్రి కళ్యాణోత్సవానికి సర్వం సిద్ధం

ఆలయంలో వసంత పక్ష ప్రయుక్త శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం గరుడ ధ్వజ పట లేఖనం కార్యక్రమంతో ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గరుడ ధ్వజ పటావిష్కరణ చేసారు. అనంతరం గరుడ ధ్వజాధివాసం కార్యక్రమాలు నిర్వహించారు. అత్యంత పవిత్రమైన వస్త్రంపై ధ్వజపటాన్ని లిఖిస్తారు. దానికి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీతాయారు అమ్మ కోవెలలో పూజలు చేసారు. బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఆటంకాలు కలగకుండా రక్షగా ఉండాలని కోరుతూ గరుత్మంతుని పటాన్ని ధ్వజస్తంభంపై ఎగరేస్తారు. శుక్రవారం) అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు కార్యక్రమం జరుగునుంది. 6న నవమి రోజున తిరుకల్యాణం, పునర్వసు దీక్ష ప్రారంభం తదితర కార్యక్రమాలు జరుగుతాయి. అలాగే ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది. శ్రీరామనవమి, మహాపట్టాభిషేక మహోత్సవాలకు గవర్నర్, సీఎంలను ఆహ్వానిస్తూ అధికారులు రాజ పత్రాలను అందించారు. కాగా శ్రీ రామ నవమి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భద్రాచలాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఇకపోతే ఏటా ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించడం ఆనవాయితీ. సిఎం రేవంత్ రెడ్డి వస్తాడా లేక మంత్రులు తుమ్మల, పొంగులేటిలు సమర్పిస్తారా అన్నది సస్పష్టత రావాల్సి ఉంది. యావత్ భారతదేశంతో పాటు తెలుగురాష్ట్రల్లో నవమి వేడుకలు అంబరాన్ని తాకుతాయి. ప్రతి ఇల్లు, వీధి, వాడ, పట్టణం, నగరం... శ్రీరామ నామ స్మరణతో ప్రతిధ్వనిస్తాయి. తెలంగాణలో భద్రాచలం, ఆంధ్రప్రదేశ్‌లోని ఒంటిమిట్ట ఆలయాల్లో జరిగే శ్రీరాముని బ్రహ్మోత్సవాలకు అంతా సిద్ధం అయ్యింది. పవిత్ర గోదావరి నదితీరంలోని భద్రాద్రిలో వెలసిన శ్రీసీతారామస్వామి ఆలయం దేశంలోని పవిత్ర పుణ్యక్షేత్రాల్లో ఒకటిగా భాసిల్లుతోంది. తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల్లో భాగంగా భద్రాద్రి దేవస్థానంలో ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది. పూర్ణిమ నాటి వరకు నిర్వహించే ఈ బ్రహ్మో త్సవాలకు సంకేతంగా అటు దేవతలకు, ఇటు మానవులకు తెలిపే విధంగా ఈ ధ్వజారోహణ జరుపుతారు. అలాగే అష్టదిక్పాలకులు, పంచలోక పాలకులు, దేవతలకు ఆహ్వానించే బేరిపూజ కార్యక్ర మాన్ని ఆచార్యులు వైభవంగా నిర్వహించారు. ఆదివారం స్వామి వారి జన్మదినం రోజైన శ్రీరామనవమి రోజు కల్యాణం నిర్వహించనున్నారు. రామయ్య కల్యాణం, మహాపట్టాభిషేకం కార్యక్రమాలను ప్రత్యక్ష ప్రసారాల ద్వారా భక్తులు వీక్షించేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## అభివృద్ధిని కాంక్షించే వారు బీజేపీకి ఓటేయ్యండి

కిషన్ రెడ్డి మాట్లాడుతూ ఇక అధికారంలో ఎవరు ఉన్నా మజ్లిస్‌కు హైదరాబాద్ రాసి ఇవ్వడం అలవాటుగా మారిందన్నారు. అందులో భాగంగానే ఈసారి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉన్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో అధికారంలో ఎవరు ఉంటే వాళ్లతో అంటకాగి హైదరాబాద్‌ను దోచుకోవడం ఎంఐఎంకు పరిపాటి అయిందంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈసారి ఎంఐఎం కోటలు బద్దలు కొడతామని స్పష్టం చేశారు. సంఖ్యాబలం ఉంటే బీజేపీనే గెలిచేదని.. సంఖ్యా బలం లేదు కాబట్టే ఓటింగ్ జరుగుతోందన్నారు. ఈ ఎన్నికల్లో 120 మంది ఓటర్లు ఆచితూచి ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. మజ్లిస్ పార్టీని పెంచి పోషిస్తున్నాయని ఆరోపించారు. మజ్లిస్ పార్టీ కనుసైగలో ఈ రెండు పార్టీలు నడుస్తున్నాయని అన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండూ కూడా ఎంఐఎం పార్టీ అడుగులకు మడుగులు ఒత్తుతూ పెంచి పోషిస్తున్నాయన్నారు. మజ్లిస్‌కు ఓటేస్తే ప్రజలెవరూ కూడా క్షమించరని అన్నారు. హైదరాబాద్‌లో కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ పార్టీలపై ప్రజల్లో వ్యతిరేకత ఉందన్నారు. ఈసారి కచ్చితంగా హైదరాబాద్ నగరంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని.. మేయర్ పీఠం మీద కూర్చోబోయేది భారతీయ జనతా పార్టీనే అని ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలకు, జీహెచ్ఎంసీ ఎన్ని కలకు సంబంధం లేదని అన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా దేశంలో ప్రజల మధ్య చిచ్చుపెట్టే విధంగా, హిందువులకు, హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా ఉపన్యాసాలు ఇచ్చే పార్టీ మజ్లిస్ పార్టీ అంటూ మండిపడ్డారు. గతంలో హైదరాబాద్‌లో అనేక సార్లు మతకలహాలు ప్రేరింపించిందన్నారు. అలాంటి మజ్లిస్ పార్టీ అభ్యర్థిని ఏకగ్రీవం చేసేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పోటీ చేయకుండా ఉండటం రాజకీయ కుట్రే అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండూ కూడా ఎంఐఎంకు బానిసత్వంతో ఉండే పార్టీలని వ్యాఖ్యలు చేశారు. ప్రజల ఆకాంక్షలను గౌరవించి మజ్లిస్ పార్టీని ఓడించాలని... బీజేపీ అభ్యర్థిని గెలిపించాల్సిందిగా ఓటర్లను కోరారు. పార్టీలో అంతర్గత విబేధాలు ఉండటం సహజమని చెప్పుకొచ్చారు. అలాంటివి ఏవైనా ఉంటే పార్టీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## జగ్జీవన్ రాం సమానత్వం కోసం పోరాడిన మహనీయుడు

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 5**

బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయనకు రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఘన నివాళి అర్పించారు, నగరంలోని బషీర్ బాగ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం సీఎం మాట్లాడారు ,సామాజిక సమానత్వం కోసం పోరాడిన మహానాయకుడు, దేశ నిర్మాణంలో తనదైన ముద్ర వేసిన గొప్ప రాజనీతిజ్ఞుడు.వారి ఆశయాలు మనకు చిరస్మరణీయంగా మారాల ని సీఎం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి తో పాటు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మంత్రి పొన్నం ప్రభాకర్ సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి ఎంపీ డాక్టర్ మల్లు రవి ,హనుమంత రావు, అంజన్ కుమార్ యాదవ్,ఇతర ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,తదితరులుపాల్గొన్నారు.

## హిందూ బంధువులందరికీ శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**కరీంనగర్ వెలుతురు ఏప్రిల్ 05:**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కరీంనగర్ పార్లమెంట్ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. మహోత్సవ పర్వదినమైన శ్రీరామ నవమిని ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని కోరారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యపాలన చేసిన శ్రీరాముడు ఆదర్శ పరిపాలకుడని పేర్కొన్నారు. ధర్మబద్ధ పాలనను కొనసాగించడమే కాకుండా కష్టనష్టాలు ఎదురైనా మనసావాచా జీవిత పర్యంతం ధర్మాన్ని ఆచరించి భావితరాలకు తన జీవితాన్ని ఆదర్శప్రాయం చేసిన దైవ స్వరూపుడు శ్రీరాముడు అని కొనియాడారు. సీతారామచంద్రస్వామి ఆశీస్సులతో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్రమోదీ భారతదేశంలో సుస్థిర పాలనను కొనసాగిస్తూ ప్రపంచ ఆర్థిక ప్రగతిలో అగ్రస్థానానికి తీసుకెళ్లేందుకు, అవినీతిరహిత పాలనను కొనసాగించేందుకు అహర్నిశలు క్రుషి చేస్తున్నారని తెలిపారు. అయోధ్య రామ మందిర నిర్మాణం కోట్లాది ప్రజల ఆరాధ్యదైవమని, అందులో భాగంగా భవ్యమైన దివ్యమైన రామ మందిరాన్ని నిర్మించిన ఆకాంక్షలను నెరవేర్చిన ఘనత కూడా నరేంద్రమోదీ ప్రభుత్వానిదేనన్నారు.

# కృత్రిమ వివాదం సృష్టించడం పట్ల ప్రభుత్వం ఆందోళన

హైదరాబాద్ యూనివర్సిటీ భవనాలను నిర్మించారు. వాటిని నిర్మించే సందర్భాల్లో ఎలాంటి వివాదాలు, ఆందోళనలు జరగలేదని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తెచ్చారు. అప్పుడు వన్యప్రాణుల సంరక్షణ, పర్యావరణ విధ్వంసం లాంటి వివాదాలు కూడా లేవన్నారు. అలాంటప్పుడు అదే సర్వే నెంబర్లోని 400 ఎకరాల ప్రభుత్వ భూమిని అభివృద్ధి చేసేటప్పుడు ఎందుకు వివాదాస్పదమైందని అంశంపై సమావేశంలో తీవ్ర చర్చ జరిగింది. అర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఉన్నవి లేనట్లు, లేనివి ఉన్నట్లుగా వీడియోలు, ఫొటోలు సృష్టించి కొందరు సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేయటంతో ఈ వివాదం జాతీయ స్థాయిలో చర్చకు దారి తీసిందని అధికారులు సీఎం కు వివరించారు. వాస్తవాలు వెల్లడించే లోగా అబద్ధాలు సోషల్ మీడియాలో జాతీయ స్థాయిలో వైరల్ కావటం ప్రభుత్వానికి సవాలుగా మారిందని అధికారులు ముఖ్యమంత్రి కి వివరించారు. ఏకంగా నెమళ్లు ఏడ్చినట్లుగా ఆడియోలు, బుల్లోజర్లకు జింకలు గాయపడి పరుగులు తీస్తున్నట్లుగా ఫేక్ ఫొటోలు, వీడియోలు తయారు చేశారని పోలీసు అధికారులు సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డికి వివరించారు.వివిధ రంగాల్లో పేరొందిన ప్రముఖులు కూడా వాటినే నిజమని నమ్మి సోషల్ మీడియాలో పోస్టులు, వీడియోలు పెట్టడంతో అబద్ధాలకు ఆజ్యం పోసిదనట్లయిందన్నారు. ఏకంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , మాజీ మంత్రి జగదీష్ రెడ్డి , సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ ధ్రువ్ రాఠీ , సినీ ప్రముఖులు జాన్ అబ్రహం, దియా మీర్జా, రవీనా టండన్ లాంటి వారందరూ ఏఐ ద్వారా సృష్టించిన ఫేక్ ఫొటోలు, వీడియోల పోస్టు చేసి సమాజానికి తప్పుడు సందేశం చేరవేశారన్న చర్చ ఈ సమావేశంలో జరిగింది. ఈ కంచ గచ్చి బౌలి భూములపై మొట్టమొదటగా ఫేక్ వీడియో పోస్ట్ చేసిన జర్నలిస్ట్ సుమిత్ ఝా కొద్ది సేపట్లోనే తన పోస్టును తొలిగించి క్షమాపణలు చెప్పారని, కానీ మిగతా ప్రముఖులెవరూ ఈ నిజాన్ని గుర్తించకుండా అదే ఫేక్ వీడియో ప్రచారం చేశారని అధికారులు సీఎం కు వివరించారు.కంచె గచ్చిబౌలిలో ఏఐ సృష్టించిన వివాదం ప్రజాస్వామ్య వ్యవస్థలకే పెను సవాలు విసిరిందన్న అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. ఇదే తరహాలో ఇండో పాక్, ఇండో చైనా సరిహద్దుల్లాంటి వివాదాలు, ఘర్షణలకు దారితీసే సున్నితమైన అంశాల్లో ఏఐతో ఫేక్ కంటెంట్ సృష్టిస్తే భవిష్యత్తుల్లో యుద్ధాలు జరిగే పెను ప్రమాదముంటుందని చర్చ జరిగింది. మరోసారి ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్రంలో సైబర్ క్రైమ్ విభాగాన్ని బలోపేతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఏఐ ఫేక్ కంటెంట్‌ను గుర్తించడానికి అవసరమైన అధునాతన ఫోరెన్సిక్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్ టూల్స్‌ను సమకూర్చుకోవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు ఈ సందర్భంగా సూచించారు.

# సన్న బియ్యం పంపిణీ దేశానికే ఆదర్శం

వినియోగించుకుంటూ అక్రమ దందాకు అడ్డుకట్ట వేసినట్లు అయిందని మంత్రి సురేఖ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల మదిలో చిరస్థాయిగా నిలుస్తుందని తెలిపారు. రాబోయే రోజులలో మరిన్ని సంక్షేమ పథకాలతో అప్పుల రాష్ట్రాన్ని అభివృద్ధి రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు మంత్రులు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నారని తెలిపారు.





# చేతగాని పాలనతో తెలంగాణ అగాథం

వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తో పాటు ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న వివిధ సమస్యలను పార్టీ అధినేతకు బీఆర్ఎస్ నేతలు వివరించారు. గ్రామాల్లో పాలన కుంటుపడిందని, మెయింటెనెన్స్ లేక ట్రాక్టర్లు మూలనపడ్డాయని నేతలు చెప్పారు. సఫాయి కార్మికులకు జీతాలు ఇవ్వలేక పారిశుధ్యం పడకేసిందని తెలిపారు. అధికారంలోకి కోసం అలవిగాని హామీలు ఇచ్చి బూటకపు గ్యారంటీలతో వంచించిన కాంగ్రెస్ పార్టీపై ప్రజలు ఆగ్రహంతో ఉన్నారని నేతలు చెప్పారు. బీఆర్ఎస్ తెచ్చిన పథకాలు అమలు చేయడం లేదని మండిపడుతున్నారని.. అలాగే రాష్ట్రంలోని పరిస్థితులపై కేసీఆర్‌కు నేతలు వివరించారు. అనంతరం కేసీఆర్ ఎంతో సహనంతో, ఓర్పుతో తీసుకున్న నిర్ణయాలు, కార్యాచరణను నేతలకు వివరించారు. వ్యవసాయంతో పాటు– సబ్బండ వర్గాలకు చేసిన సేవ మహోన్నతమైందని.. ప్రజలే కేంద్రకంగా, అభ్యున్నతే ధ్యేయంగా పని చేయడం బీఆర్ఎస్ పార్టీకే సాధ్యమన్నారు. తాము ఏం కోల్పోయామో ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనలో ప్రజలకు అర్థమైందని.. తెలంగాణ అంటే ఇతరులకు పొలిటికల్ గేమ్.. బీఆర్ఎస్‌కు మాత్రం ఒక టాస్క్ అన్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని, బీఆర్ఎస్ హయాంలో మండు వేసవిలోనూ చెరువులు, కుంటలు మత్తళ్లు దుంకాయని.. కాంగ్రెస్ పాలనలో జీవాలకు నీళ్లు దొరకని పరిస్థితులు నెలకొన్నాయన్నారు. నీళ్లందక ఎండిన వరి పంటలను పశువుల మేతకు వదిలేస్తున్న దయనీయ స్థితిపై కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అసమర్థత మూలంగానే రైతులకు ఈ దుస్థితి దాపురించిందని కేసీఆర్ వాపోయారు. పల్లె, పట్టణ ప్రగతితో దేశ రాష్ట్ర, గ్రామీణ ఆర్థిక ప్రగతికి పట్టు–గొమ్మలుగా పరిఢవిల్లిన పల్లెలు.. నేడు కనీస ఆదరణ లేక కునారిల్లుతుండడంపై ఆవేదన చెందారు. ఇవాళ రాష్ట్రం ఎక్కడబోతే మాకేంది.. ప్రజలు ఏమైతే మాకేంది అన్న తీరున స్వార్థ రాజకీయ, అధికారమే పరమావధిగా కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారన్నారు. ఇదే తెలంగాణ ప్రజల పాలిట శాపంగా మారిందని, కొత్త రాష్ట్రంలో ప్రభుత్వాన్ని నడిపినప్పుడు అన్నిరంగాల్లో అంధకార పరిస్థితులు.. ముఖ్యంగా విద్యుత్ రంగం పరిస్థితి అగమ్యగోచరంగా ఉండేదని.. కరెంటు– తక్కువైతే ఇతర రాష్ట్రాల గ్రిడ్ తీసుకునే పరిస్థితి ఉందన్నారు. అలాంటి పరిస్థితుల్లో పట్టు–దలతో తొమ్మిదినెలల్లో నేషనల్ గ్రిడ్ నిర్మించుకొని.. రాష్ట్రాన్ని కరెంటు– కష్టాల నుంచి గ–÷–టటె–క్కించుకున్నామన్నారు. 24గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందుబాటు–లోకి తెచుకున్నామని గుర్తు చేశారు. ఇదంతా తెలంగాణ ప్రజలపట్ల ఉద్యమ పార్టీకి ఉన్న ప్రేమాభిమానంతోనే సాధ్యమన్నారు. 7మెగావాట్ల స్థాపిత విద్యుత్ సామర్థ్యాన్ని 20వేల మెగావాట్లకు పెంచుకున్నామని, దీనికి తోడు బీఆర్ఎస్ ప్రభుత్వ కృషితో అందుబాటు–లోకి 2400 మెగావాట్ల విద్యుత్ వచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు విద్యుత్‌ను ఎందుకు అందించలేకపోతుందో అర్థంకావడం లేదన్నారు. ఇది కేవలం అసమర్థతేనని తెలుస్తుందని.. తీసుకున్న ప్రతి నిర్ణయంతో ప్రజలతో చీత్కారాలకు గురవడమే కాకుండా ప్రజలకు మంచి చేయాలన్న సోయి ప్రభుత్వానికి లేకపోవడం శోచనీయమన్నారు. రైతులపట్ల ప్రేమ, వ్యవసాయంపై అవగాహన ఉంటే పాలనా ప్రాధాన్యతలు అర్థమవుతాయన్నారు. యంత్రాంగంపై పట్టు– సాధించి ప్రజా సంక్షేమంపై రాజీలేని పాలన అందించొచ్చన్నారు. సమావేశంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా పార్టీ ముఖ్య నేతలు, మాజీ మంత్రులు లక్ష్మారెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే విజయ్ భాస్కర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య యాదవ్, చి–÷–టటె–ం రామ్మోహన్ రెడ్డి, పట్నం నరేందర్ రెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి, గువ్వల బాలరాజు, జైపాల్ యాదవ్, మాజీ ఎంపీ రావుల చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ ఆంజనేయ గౌడ్, హనుమంతు నాయుడు, గట్టు– యాదవ్ పాల్గొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మాజీ మంత్రి పువ్వాడ అజయ్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్ రెడ్డి, సండ్ర వెంకట వీరయ్య, బానోత్ మదన్ లాల్, బానోత్ హరిప్రియ నాయక్, రేగ కాంతారావు, మెచ్చా నాగేశ్వర్ రావు, వనం వెంకటేశ్వర రావు, లింగాల కమల్ రాజ్ హాజరయ్యారు. ఉమ్మడి నల్గొండ నుంచి ఎమ్మెల్యే జీ జగదీశ్ రెడ్డి, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు రమావత్ రవీంద్ర కుమార్, నోముల భగత్, కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య, కంచర్ల భూపాల్ రెడ్డి, నల్లమోతు భాస్కర్ రావు, బొల్లం మల్లయ్య యాదవ్, బడుగుల లింగయ్య యాదవ్, పార్టీ సీనియర్ నేత విజయసింహా రెడ్డితో పాటు– మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి ఆశన్నగారి, పార్టీ ప్రధాన కార్యదర్శి గ్యాదరి బాలమల్లు, పార్టీ రాష్ట్ర నాయకుడు కల్వకుంట్ల వంశీధర్ రావు హాజరయ్యారు.

# రాష్ట్రానికి పెట్టుబడులే లక్ష్యం

తున్నారు. సిఎం బృందం ఏయే కంపెనీల ప్రతినిధులతో భేటీ– కావాలన్న దానిపై అధికారులు ప్రణాళికలను రూపొందిస్తున్నారు. దీంతోపాటు– జపాన్‌లో జరిగే పలు ఒప్పందాలపై చర్చించడానికి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. దాదాపు ఎనిమిది రోజుల పాటు– సిఎం రేవంత్‌రెడ్డి జపాన్ పర్యటనలో పాల్గొననున్నారు. కొత్త సాంకేతిక పరిజ్ఞానం, ఏఐ ఆధారిత అభివృద్ధితో పాటు పెట్టు–బడులను రాష్ట్రానికి రప్పించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అలాగే స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటులో సాంకేతిక అభివృద్ధిని అధ్యయనం చేయడంతో పాటు– దాని అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని వారిని కోరే అవకాశం ఉందని అధికారికవర్గాలు తెలిపాయి. మరోవైపు ఒసాకాలో జరిగే 'ఇండస్ట్రియల్ ఎక్స్ పో–2025'లో సిఎం రేవంత్ టీ–మ్ పాల్గొంటుంది. ఈసారి జపాన్ టూర్ వల్ల రాష్ట్రం ఆర్థిక అభివృద్ధి పెరగడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ పెవిలియన్‌ను అన్ని రాష్ట్రాలు సంయుక్తంగా వినియోగించుకుంటూ, ప్రతి రాష్ట్రానికి రోజు వారీగా –టైమ్ స్లాట్ కేటాయించ నున్నారు. తెలంగాణకు ప్రత్యేకంగా రెండు రోజుల పాటు అవకాశం లభించింది. ఈ సందర్భంగా తెలంగాణలోని పెట్టుబడి అవకాశాల గురించి అక్కడి పారిశ్రామి కవేత్తలకు తెలియజేయనున్నారు. ఈ ఎక్స్ పోకి భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కూడా హాజరుకానున్నారు. కేంద్రం కేటాయించిన పెవిలియన్‌లో తెలంగాణ ప్రభుత్వ స్టాల్‌ను ఏర్పాటు– చేయనున్నారు. ఇది రాష్ట్రానికి పెట్టుబడుల రాబాటలో కీలకంగా మారే అవకాశం ఉంది. ఈ ఏడాది దావోస్ పర్యటనలో పలు కంపెనీలను పెట్టుబడుల నిమిత్తం తెలంగాణకు ముఖ్యమంత్రి ఆహ్వానించిన విషయం తెలిసిందే. జపాన్ పర్యటన తర్వాత జూన్ లేదా జూలైలో సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాకు వెళ్లనున్నారు. అక్కడి నుంచి పెట్టుబడులను ఆహ్వానించడానికి అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇక మరోవైపు, ఇటీవల వైరల్ అయిన హెచ్‌సీయూ భూముల అంశం గురించి మీడియా ప్రశ్నించగా, మంత్రి శ్రీధర్ బాబు స్పందిస్తూ ... ఆ విషయం ప్రస్తుతం కోర్టు పరిధిలో ఉంది, కాబట్టి నేను దానిపై మాట్లాడలేనని పేర్కొన్నారు.

## మహిళల స్టాళ్లను పరిశీలించిన సిఎం చంద్రబాబు

హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా వివిధ కేటగిరీలకు చెందిన పదిమంది లబ్ధిదారులకు రూ. 3,40,200 విలువైన ఉపకరణాలు అందించారు. ఒక్కో –ట్రై సైకిల్ రూ. 60 వేలు కాగా.. రూ. 1,80,000 విలువైన మూడు బ్యాటరీ –ట్రైసైకిళ్లను లబ్ధిదారులకు అందజేశారు. డిగ్రీ కోర్సులు చేస్తున్న నలుగురు విభిన్న ప్రతిభావంతులకు ఒక్కొక్కటి రూ. 35 వేలు విలువైన ల్యాప్‌ట్యాప్‌లను అందజేశారు. ఒక్కొక్కటి రూ. 8,500 విలువైన రెండు వీల్‌ఛైర్‌లను లబ్ధిదారులకు అందజేశారు. అదేవిధంగా రూ. 3,200 విలువైన వినికిడి యంత్రాన్ని లబ్ధిదారునికి అందించారు. ఇకపోతే ముప్పాళ్లలోని బాలికల గురుకుల సంక్షేమ వసతి గృహాన్ని, పాఠశాలను



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సందర్శించారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో పాల్గొనడానికి ముప్పాళ్ల వెళ్లిన సీఎం చంద్రబాబు గురుకుల పాఠశాలకు వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. పాఠశాల అంతా కలియదిరిగారు. వంటశాల, భోజనశాలలో పరిశుభ్రతను పరిశీలించారు. కోడిగుడ్లు, బియ్యం, కూరగాయలు, సరుకుల నాణ్యతను పరిశీలించారు. భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి సీఎం తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశిరచిన మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందిస్తున్నారా అని అడిగారు. అనంతరం డార్మెటరీని పరిశీలించారు.

## వక్ఫ్ తరవాత క్రిష్టియన్లు టార్గెట్

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 5( వెలుతురు):**

వక్ఫ బిల్లు తరవాత ఇపుడుప్రభుత్వం దృష్టి క్రిష్టియన్ మైనార్టీలపై పడిందని కాంగ్రెస్ సీనియర్ నేత, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన వ్యాఖ్యలు చేశారు. క్రైస్తవ మతమే ఆర్ఎస్ఎస్ తదుపరి టార్గెట్ అని అన్నారు. కాథలిక్ చర్చిలు దేశంలోనే అత్యధిక భూములు కలిగి ఉన్నాయని ఆర్ఎస్ఎస్ మౌత్‌పీస్ వెల్లడించిందని అన్నారు. వక్ఫ్ బిల్లుతో ముస్లింలపై దాడి జరుగుతుందని చెప్పాను. ఇప్పుడది భవిష్యత్తులో ఇతర మతాలను టార్గెట్ చేయడానికి మార్గం సుగమం చేస్తోంది. క్రిస్టియన్లను ఆర్ఎస్ఎస్ టార్గెట్ చేయడానికి ఎంతో సమయం పట్టకపోవచ్చు. అలాంటి దాడుల నుంచి మన ప్రజలను కాపాడుకోవాలంటే రాజ్యాంగం ఒక్కటే మార్గం. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మనందరి సమష్టి బాధ్యతని అన్నారు. వక్ఫ సవరణ బిల్లు–2025ని పార్లమెంట్ ఆమోదించింది. అయితే, ఆమోదం పొందినప్పటికీ దీనిపై రచ్చ ఆగడం లేదు. కాంగ్రెస్, ఇతర ఇండీ కూటమి పార్టీల నేతలు వక్ఫ బిల్లును ఛాలెంజ్ చేస్తూ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈ వివాదాల నేపథ్యంలో కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. వక్ఫ తర్వాత ఆర్ఎస్ఎస్ కాథలిక్ చర్చిలను, క్రైస్తవ సమాజాన్ని టార్గెట్ చేయబోతోందని హెచ్చరించారు. ఆర్ఎస్ఎస్ వెబ్‌సైట్ వ్యాసంలో భారతదేశంలో కాథలిక్ సంస్థలకు 7 కోట్ల హెక్టార్ల భూమి ఉందని, అవి అతిపెద్ద ప్రభుత్వేతర భూ యజమానులుగా ఉన్నాయని పేర్కొందని రాహుల్ గాంధీ ఎక్స్‌లో పోస్ట్ చేశారు. వక్ఫ బిల్లు ఇప్పుడు ముస్లింలపై దాడి చేస్తుందని నేను చెప్పాను. కానీ భవిష్యత్తులో ఇతర వర్గాలను లక్ష్యంగా చేసుకోవడానికి ఇది ఒక ఉదాహరణ. కాథలిక్ సంస్థల కింద ఉన్న భూమిలో ఎక్కువ భాగాన్ని బ్రిటిష్ పాలనలో 1927 ఇండియన్ చర్చి చట్టం ద్వారా స్వాధీనం చేసుకుందని ఆరోపించింది. వలసవాద కాలంలో లీజుకు తీసుకున్న భూమిని ఇకపై చర్చి ఆస్తిగా గుర్తించబోమని పేర్కొన్న 1965 ప్రభుత్వం ఉత్తర్వులను ఉదహరించింది. అంతకుముందు వక్ఫ బిల్లు ముస్లిం హక్కుల్ని కాలరాస్తుందని కాంగ్రెస్ ఆరోపించింది. ఇదిలా ఉంటే, కేరళ కాథలిక్ బిషప్స్ కౌన్సిల్ వక్ఫ బిల్లుకు మద్దతు తెలియజేయడం గమనార్హం.

# శ్రీరామ నవమి శుభాకాంక్షలు

- రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు మీడియాకి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరపాలని అధికారులను ఆదేశించారు. శ్రీరాముడు సత్యానికి, న్యాయానికి, మంచి నీతి జీవనానికి నిలువెత్తు ప్రతిరూపమని పేర్కొన్నారు. భారతీయ సంస్కృతిలో శ్రీరాముని జీవితం ఒక గొప్ప మార్గదర్శకమని శాంతి, సహనం, విశ్వాసం, కష్టనష్టాలను అధిగమించే స్థైర్యం వంటి విలువలను శ్రీరాముని జీవితం మనకు నేర్పుతుందనీ మంత్రి సురేఖ అభిప్రాయపడ్డారు. ఈ పండుగ పర్వదినం ప్రజలందరికీ సంతోషం, ఆయురారోగ్యం, శాంతి, ఐశ్వర్యాలను అందించాలని ఆకాంక్షిస్తూ, రామ నామ స్మరణతో మనలో ధర్మపథంలో నడిపించే శక్తిని ఇస్తుందన్నారు. ప్రతి ఒక్కరికి న్యాయం, సమానత్వం కలిగే రామ రాజ్యం లాంటి పాలన అందాలని సురేఖ ఆకాంక్షించారు. గోదావరి నదీ తీరాన సీతాసమేతంగా కొలువై ఉన్న శ్రీరాముని ఆలయం భద్రాచలం, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిందని, అలాంటి మహిమాన్వితమైన పుణ్యక్షేత్రం మన రాష్ట్రంలో ఉండటం నిజంగా మన అదృష్టమన్నారు. భక్తి, శ్రద్ధలతో శ్రీరామనవమిని జరుపుకోవాలని, ప్రజలందరికీ ఈ పర్వదినం శుభ ఫలితాలను అందించాలని కోరుకుంటున్నాని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ చెప్పారు.

# టీటీడీ లేఖలకు కొత్త నిబంధనలు

- తెలంగాణ సీఎంఓ

**(రాపర్తి భాస్కర్ గౌడ్)**

**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 5:**

తిరుమల తిరుపతి (టిటిడి) దేవస్థానంలో భక్తులకు ఇచ్చే సిఫార్సు లేఖలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్త గైడ్ లైన్స్ జారీచేసింది, భక్తులకు ప్రజా ప్రతినిధులు ఇక నుండి ఇచ్చే సిఫార్స్ లెటర్స్ అన్ని పోర్టల్ లో ఎంట్రీ తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది, అయితే ప్రత్యేక పోర్టల్ ద్వారా స్కాన్ చేసి పంపిన భక్తుల లెటర్స్ కే వీఐపీ బ్రేక్ దర్శనాలు,3 వందల టికెట్ దర్శనాలు.పోర్టల్ లో స్కాన్ చేసిన సిఫార్సు లెటర్స్ నే టిటిడి పరిగణలోకి తీసుకుంటుందని పేర్కొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సీఎంఓ అధికారులు తెలిపారు,



**పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ , ఏఐసీసీ ఇన్చార్జి సెక్రటరీ విష్ణు నాథ్ లను తీసుకొని స్వయంగా డ్రైవింగ్ చేసుకుంటూ గాంధీభవన్ నుండి సెక్రటేరియట్ కి తీసుకెళ్లిన మంత్రి పొన్నం ప్రభాకర్**

హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:

# ఈఏపీసెట్‌కు భారీగా తగ్గిన దరఖాస్తులు

**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):**




రాష్ట్ర వ్యాప్తంగా 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్, అగ్రికల్చర్-ఫార్మా కోర్సుల్లో ప్రవేశానికి నిర్వహించనున్న ఈఏపీసెట్ 2025కు ఆన్‌లైన్ దరఖాస్తులు కొనసాగుతున్నాయి. ఇంజినీరింగ్‌తోపాటు అగ్రికల్చర్ అండ్ ఫార్మసీ విభాగాలకు ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకునేందుకు తుది గడువు ఏప్రిల్ 4తో ముగిసింది. దీంతో ఏప్రిల్ 4వ తేదీ నాటికి ఇంజినీరింగ్ స్ట్రీమ్‌కు 2,10,567 దరఖాస్తులు, అగ్రికల్చర్- ఫార్మసీ స్ట్రీమ్‌కు 81,172 దరఖాస్తులు అందాయి. రెండింటికీ కలిపి 226 దరఖాస్తులు వచ్చాయి. మొత్తంగా 2,91,965 దరఖాస్తులు ఈఏపీసెట్‌కు అందాయని ఎప్‌సెట్ కన్వీనర్ ప్రొఫెసర్ బి డీన్ కుమార్, కో కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ కుమార్ రెడ్డి తెలిపారు. ఇక రూ.250 ఆలస్య రుసుంతో ఏప్రిల్ 9 వరకు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం ఉంటుంది. ఆ తరువాత రూ.5 వేలతో ఏప్రిల్ 24వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని కన్వినర్ ఈ సందర్భంగా వెల్లడించారు. కాగా గత ఏడాది ఇంజినీరింగ్‌కు 2,54,750 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో 2,40,617 మంది పరీక్ష రాశారు. అయితే గత ఏడాది తెలుగు రాష్ట్రాల రెండింటి విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. కానీ ఈసారి ఏపీ విద్యార్థులకు అవకాశం లేనందున దరఖాస్తులు తగ్గే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఇక గత ఏడాది అగ్రికల్చర్- ఫార్మసీకి 1,00,432 వరకు దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండు విభాగాలకు కలిపి ఆలస్య రుసుంతో వచ్చే దరఖాస్తులు మరో 10 వేలకు మించవని అధికారులు భావిస్తున్నారు. పరీక్షల విషయానికొస్తే.. మే 2 నుంచి 5 వరకు ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. అలాగే ఏప్రిల్ 29, 30 తేదీల్లో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంజినీరింగ్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశాలకు విద్యార్థులకు తప్పనిసరిగా 2025 డిసెంబరు 31 నాటికి 16 సంవత్సరాల వయసు నిండి ఉండాలి. గరిష్ఠ వయో పరిమితి అంటూ ఏమీ లేదు. ఇక బీటెక్ డెయిరీ టెక్నాలజీ, అగ్రికల్చర్ ఇంజినీరింగ్, ఫుడ్ టెక్నాలజీతోపాటు బీఎస్సీ అగ్రికల్చర్, వెటర్నరీ సైన్స్, హార్టికల్చర్ కోర్సులకు 2025 డిసెంబరు 31 నాటికి 17 ఏళ్లు నిండి ఉండాలి. ఈ కోర్సుల్లో చేరేందుకు ఎస్సీ, ఎస్టీలకు 25, ఇతరులకు 22 సంవత్సరాలు గరిష్ఠ వయోపరిమితిగా నిర్ణయించారు.

# హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌ల ఎంపిక

- సిఎం రేవంత్ అధ్యక్షతన కీలక భేటీ
- విపక్ష నేత కెసిఆర్ గైర్హాజరు

**హైదరాబాద్,ఏప్రిల్ 5( వెలుతురు):**



హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్ సెలెక్షన్ కమిటీ శనివారం సమావేశమైంది. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో కమిషన్ల నియామకంపై చర్చించారు. ప్రతిపక్షనేతగా ఉన్న మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం సమావేశానికి డుమ్మాకొట్టారు. చర్చించి ప్రతిపాదించిన పేర్లను రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు తెలంగాణ ప్రభుత్వం పంపనుంది. ఇక ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు తెలుస్తోంది. అందుకోసం సీఎస్‌గా శాంతి కుమారి రాజీనామా చేస్తారని సచివాలయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. తెలంగాణలో హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్త, సమాచార కమిషన్‌లు అత్యంత కీలకమైన కమిషన్‌లు. హెచ్‌ఆర్‌సీలో చైర్మన్, ముగ్గురు కమిషన్ సభ్యుల స్థానాలు ప్రస్తుతం ఖాళీగా ఉన్నాయి. అలాగే సమాచార కమిషన్‌కు సంబంధించి కమిషన్ చైర్మన్, ఐదుగురు కమిషనర్‌ల స్థానాలు కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. దాంతో పాటు లోకాయుక్త, ఉపలోకాయుక్త కూడా ఖాళీగా ఉన్నాయి. వీటన్నింటి భర్తీపై తెలంగాణ రాష్ట్ర సర్కార్ దృష్టి సారించింది. ఆ మూడు కమిషన్‌ల భర్తీ కోసం కసరత్తు మొదలుపెట్టింది. అందులో భాగంగా శనివారం సెలెక్షన్ కమిటీ సమావేశాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వహించారు. ఈ మూడింటికి సెలక్షన్ కమిటీలో ముఖ్యమంత్రి చైర్మన్‌గా ఉండటంతో పాటు- పలువురు సభ్యులు ఉంటారు. ఈ మూడు కమిటీ-లో ముఖ్యమంత్రితో పాటు ప్రధాన ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ సభ్యులుగా ఉంటారు. ఈ సెలక్షన్ కమిటీ- సమావేశానికి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సిందిగా ఆహ్వానం పంపారు. కానీ సెలక్షన్ కమిటీ-లో సభ్యులుగా ఉన్న ప్రధాన ప్రతిపక్ష నేత ఈ సమావేశానికి గైర్హాజరయ్యారు. అయినప్పటికీ ఈ సమావేశం కొనసాగుతోంది. ఇప్పటికే రెండు సెలక్షన్ కమిటీ- సమావేశాలు ముగిశాయి. హెచ్‌ఆర్‌సీ, లోకాయుక్తకు సంబంధించిన సెలక్షన్ కమిటీ- సమావేశం ముగిసింది. ప్రస్తుతం సమాచార కమిషన్‌కు సంబంధించిన సెలెక్షన్ కమిటీ- సమావేశం కొనసాగుతోంది. ఈ సమావేశంలో ఎవరెవరిని కమిషన్ చైర్మన్‌లుగా నియమించాలి, అలాగే సభ్యులుగా ఎవరిని నియమించాలనే దానిపై చర్చ జరుగుతోంది. ఈ సమావేశంలో నిర్ణయాల మేరకు ప్రతిపాదనలను గవర్నర్‌కు పంపనున్నారు. ఆ ప్రతిపాదనల మేరకు గవర్నర్ వారిని నియమిస్తారు. కాగా.. ప్రధాన సమాచార కమిషనర్ రేసులో సీఎస్ శాంతి కుమారి ఉన్నట్లు- విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అందుకోసం సీఎస్ పదవికి రాజీనామా చేస్తారనే ఓ చర్చ కూడా నడుస్తోంది. ఈ సమాశంలో దీనిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

# మైనార్టీలపై గాంధీలది కపట ప్రేమ

- వక్ఫ్ చట్టం సందర్భంగా నోరుమెదపని రాహుల్
- సభకు ఎందుకు రాలేదో ప్రియాంక చెప్పాలి
- బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత విమర్శలు

**హైదరాబాద్,ఏప్రిల్ 5( వెలుతురు):**



దేశంలోని 30 కోట్ల మంది మైనార్టీలపై తమది కపట ప్రేమేనని ఎన్నికల గాంధీలు నిరూపించుకున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. శనివారం తన నివాసంలో ఆమె మీడియాతో మాట్లాడారు. అత్యంత కీలకమైన వక్ఫ్ చట్టసవరణ బిల్లుపై లోక్ సభలో చర్చ సందర్భంగా మాట్లాడకుండా ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఖామోష్ అయ్యారని.. ప్రియాంకా గాంధీ అసలే సభకే హాజరు కాకుండా డుమ్మా కొట్టారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ వక్ఫ్ బిల్లు సందర్భంగా లోక్ సభలో వెన్ను చూపారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలిద్దరికీ మైనార్టీలు, ముస్లింల సంక్షేమం, సమస్యలంటే పట్టవని రూడీ అయ్యిందన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల హక్కులను కాలరాసే కీలకమైన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై చర్చలో రాహుల్ గాంధీ మాట్లాడకపోవడం దారుణమన్నారు. అత్యధిక మంది మైనార్టీ ఓటర్లకు ఎంపీగా ఉన్న ప్రియాంకా గాంధీ సభకే హాజరు కాకపోవడం మరింత దారుణ మన్నారు. చేతిలో రాజ్యాంగాన్ని పట్టుకొని తిరుగుతూ తననుతానే రాజ్యాంగ రక్షకుడిగా ప్రచారం చేసుకుంటున్న రాహుల్ గాంధీ లోక్ సభ సాక్షిగా రాజ్యాంగానికి తూట్లు పొడుస్తుంటే మౌనంగా ఉండటం వెనుక కారణాలమేటో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీకి, ఎన్నికల గాంధీలకు ఓట్ల సమయంలోనే మైనార్టీలు గుర్తుకొస్తారా అని నిలదీశారు. టోపీలు పెట్టుకొని ఓట్లడిగి గద్దెనెక్కిన తర్వాత మైనార్టీలను నిండా ముంచడమే కాంగ్రెస్ నైజమని తేలిపోయిందన్నారు. దేశంలో మైనార్టీల హక్కులను కాపాడాది కాంగ్రెస్ పార్టీయేనని రాహుల్ గాంధీ ప్రగ్భలాలు పలుకుతూ ఉంటారని.. వక్ఫ్ బిల్లుపై చర్చ సందర్భంగా ఆయన ఎటు- వెళ్లారు.. ఎందుకు సభలో మైనార్టీల పక్షాన గొంతు విప్పలేదో చెప్పాలన్నారు. ఇద్దరు గాంధీలు లోక్ సభ సభ్యులుగా ఉండి మైనార్టీల తరపున వక్ఫ్ బిల్లుపై మాట్లాడలేదంటే ఇది ముస్లింలను నట్టేట ముంచడం కాదా అని ప్రశ్నించారు. మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి విషయంలో బీఆర్ఎస్ మొదటి నుంచి ఒకే స్టాండ్ తో ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ, ఎన్నికల గాంధీల మాదిరి తాము ముస్లింలు, మైనార్టీలకు ద్రోహం చేయలేదన్నారు. కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ చట్టసవరణ బిల్లును రాజ్యసభలో బీఆర్ఎస్ వ్యతిరేకించిందన్నారు. మైనార్టీలకు అండగా నిలవాల్సిన సమయంలో రాహుల్ గాంధీ వెన్ను చూపించారని.. కీలకమైన సమయంలో కాడి పడేసిన ప్రధాన ప్రతిపక్షనేత రేపు మైనార్టీలు, ముస్లింలకు ఎలా అండగా నిలుస్తారని నిలదీశారు.



# సంపాదకీయం..

## రామో విగ్రహవాన్ ధర్మః

రామో విగ్రహవాన్ ధర్మః అన్నారు. అంటే మూర్తీభవించిన ధర్మస్వరూపుడు శ్రీరామచంద్రుడు. మానవుడు ఎలా నడుచుకోవాలో..ఎలా ఉండాలో చెప్పిన మార్గమే రామాయణం. వాల్మీకి మహర్షి రామాయణం కావ్యాన్ని అందించి ప్రపంచానికి మార్గం చూపిన మహానుభావుడు. రాముడు ఎంతగొప్పవాడో... రామాయణాన్ని రచించిన వాల్మీకి మహర్షి కూడా అంతే గొప్పవడాని చెప్పాలి. భూమ్మీద రాముడు మానవుడిగా నడయాడి ధర్మాన్ని ఆచరించి చూపిన మహానుభావుడు. అందుకే మహాత్ముడైన రాముడి నడక నేటికీ అనుసరణీయంగా మారిందని చెప్పుకుంటుంటాం. అవతార పురుషుడుగా, మానవాళికి మంచి మార్గాన్ని చూపేందుకు మనిషి రూపంలో భూమి మీద జన్మించిన మహావిష్ణువు ఎందరికో ఇలువేల్పుగా నిత్యం నీరాజనాలందుకుంటున్న వాడు శ్రీరామ చంద్రప్రభువు. సాక్షాత్తు శ్రీమహావిష్ణువు మానవుడిగా అవతరించిన అవతారం రామావతారం. రామాయణ కాలాన్ని త్రేతాయుగంగా చెప్పుకుంటున్నా అది ఎప్పుడు జరిగిందన్నది ఇప్పటికీ లెక్క కట్టలేకున్నా, ఆ సీతారాములు మాత్రం నిత్యం మన ఇళ్లలో కొలువై ఉంటున్నారు. వాల్మీకి మహర్షి విరచిత రామాయణ మహాకావ్యానికి అంతటి ఉత్కృష్టత ఉంది. శ్రీమహావిష్ణువు పరిపూర్ణ మానవుడిగా దాల్చిన అవతారం శ్రీరామావతారం. మానవ రూపంలో భూమిపై అడుగుపెట్టిన ఆ దివ్యమూర్తి పురుషోత్తముడిగా ఎలా ఉండాలో ఆచరణలో చూపించాడు. చైత్ర మాసం నవమినాడు జన్మించిన శ్రీరాముడు ప్రజాశ్రేయస్సే లక్ష్యంగా రామరాజ్యాన్ని నెలకొల్పాడు. రామాయణం సకల ధర్మాలకు నిధి. రామాయణ కథానాయకుడు ధర్మాలన్నీ మూర్తీభవించినట్టున్న శ్రీరామచంద్రుడు. ఇంతటి సకల ధర్మసారం కనుకనే రామాయణం నేటికీ ధర్మాలన్నిటికీ ప్రామాణిక మైంది.వాల్మీకి శోకంతో చెప్పిన శ్లోకం ఛందోబద్ధ మైనదని, దాన్ని అనుసరించి రామాయణ మహాకావ్యాన్ని రచించమని బ్రహ్మ అన్నాడు. లోకంలో పర్వతాలు, నదులు,సముద్రాలు ఉన్నంత కాలం రామాయణం విరాజిల్లుతూ శాశ్వత కీర్తిని సంపాదించుకొని ఉంటుందని చెప్పాడు. మహర్షి వాల్మీకి ఆదికవే కాక వేదాంతి, దార్శనికుడు, తపస్వి, ప్రజలకు మార్గదర్శకుడు కూడా. అలాంటి వాల్మీకి రామాయణ రచన కోసం బ్రహ్మ నుంచి ప్రేరణ పొందాడు. ఓ రోజున ఆయన శిష్యులతో కలిసి తమాసా నదీ తీరానికి స్నానం కోసం వెళ్లినప్పుడు క్రౌంచపక్షుల జంటలోని మగపక్షిని ఓ వేటగాడు బాణంతో కొట్టాడు. ఆ దెబ్బకు ఆ పక్షి కిందపడి ప్రాణాలను విడిచింది. ఆ దృశ్యాన్ని చూసిన మహర్షి హృదయం కరుణ రసంతో ద్రవించింది. కళ్లు చెమ్మగిల్లాయి. కంఠం గద్గదమైంది. వెంటనే 'మానిషాద' అనే శ్లోకం ఆయన నోటివెంట అప్రయత్నంగా వచ్చింది. మనసు ఎంతో కల్లోలమైంది. ఆ పరి÷- థసితులలో మరోసారి బ్రహ్మదేవుడు వాల్మీకికి ధైర్యం చెప్పి ఆశీర్వదించాడు. బ్రహ్మదేవుడి ఆ మాటలు వాల్మీకికి మరింత ప్రేరణనిచ్చాయి. ఆ వెంటనే ఆయన యోగాసీనుడై రామచరితంలోని ఘట్టాలను, దృశ్యాలను తన మనోనేత్రంతో చూడగలిగాడు. ఆ వెంటనే రామాయణ రచనకు అంకురార్పణ జరిగింది. ఆయనకు సంబంధించిన ప్రధానమైన పండుగ శ్రీరామనవమి. చైత్రశుద్ధ నవమినాడు పునర్వసు నక్షత్రంలో కర్కాటక లగ్నంలో మధ్యాహ్నం పన్నెండు గంటలకు అభిజిత్ ముహూర్తంలో శ్రీరామచంద్రుడు జన్మించాడు. అందుకే ఈ పుణ్యదినాన్ని తరతరాలుగా శ్రీరామనవమి పండుగగా అందరూ నిర్వహించు కుంటున్నారు. అలాగే శ్రీరాముడి కళ్యాణం, రాముడు రావణుడిని జయించి అయోధ్యకు తిరిగి వచ్చింది కూడా నవమి నాడేనని పెద్దలు చెబుతారు. అందుకే నవమికి ప్రాధాన్యం ఏర్పడింది. విశ్వామిత్రుడితో అరణ్యానికి వెళ్లిన రాముడు స్వయంవరంలో శివధనస్సును విరిచి సీతను పరిణయమాడాడు. శ్రీరాముడి వివాహం ఆహ్వానాన్ని తెలుసుకున్న దధరథుడు మిథిలకు ప్రయాణమయ్యాడు. చతురంగ బల సమేతుడై వశిష్ఠ వామ దేవ తదితర మహర్షులను వెంటపెట్టుకుని మిథిలానగరానికి చేరాడు. దశరథ మహారాజు ఆగమన వార్తను తెలుసుకుని జనక మహారాజు తన పురోహితుడైన శతానందుడిని వెంటపెట్టుకుని ఎదురు వెళ్లి సాదరంగా స్వాగతం పలికి ఆహ్వానించాడు. తన కుమార్తెను శ్రీరామచంద్రుడికి భార్యగా స్వీకరించమని అభ్యర్థించాడు. దశరథ మహారాజు ఎంతో సంతోషంతో తన సమ్మతిని చెప్పడంతో జనకుడి ఆనందానికి అవధులు లేవు. వెంటనే తన తమ్ముడైన కుశధ్వజుడిని పిలిపించి కల్యాణానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ త్వరితగతిన చేశాడు. దశరథ మహారాజు పురోహితుడైన వశిష్ఠ మహర్షి విశ్వామిత్రుడు అంగీకారాన్ని తీసుకుని దశరథ మహారాజు వంశ వృక్షాన్ని వివరించి చెప్పాడు. దశరథుడి వంశంలో బ్రహ్మ, మరిచీ, కశ్యపుడు, సూర్యుడు, మనువు, ఇక్ష్వాకుడు, దిలీపుడు, రఘువు లాంటి ఉత్తములు జన్మించారని, కనుక దశరథుడి వంశవృక్షం మహోన్నత మైందని వశిష్టుడు వివరించాడు. ఈ సందర్భంలో జనక మహారాజు వధువు పక్షం వారు వివాహ సమయంలో ఎంత వినమ్రంగా ఉంటారనటానికి చక్కని ఉదాహరణగా ప్రవర్తించాడు. తన వంశవృక్షాన్ని తానే స్వయంగా వివరించి చెప్పటంలో ఈ వినమ్రత కనుపిస్తుంది. తన వంశంలో నిమిచక్రవర్తి, మిధిచక్రవర్తి, జనకుడు, ఉదావసుడు, నంది వర్ధనుడు, హ్రస్వరోముడు, జనకుడు ఇలా వివరించారు. ఇలా తనవంశ వృక్షాన్ని స్వయంగా దశరథ మహారాజుకు వివరించాడు జనకుడు. ఈ విధంగా పరస్పరం వంశ వృక్షాల వివరణ అయిన తరువాత కల్యాణానికి అంతా సిద్ధమయ్యారు. శ్రీరామ చంద్రప్రభువుకు సీతమ్మను, లక్ష్మణుడికి ఊర్మిళను భరతుడికి మాండవిని, శత్రుఘ్నుడికి శ్రుతకీర్తినిచ్చి వివాహం ఎంతో వైభవంగా జరిపించారు. ఆ తరవాత సీతాకల్యాణం బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. అంతా సీతారాముల లాగా వైభవంగా వివాహ మహోత్సవం జరుపుకోవాలని, అంత నిరాడంబరంగా జీవించాలని కోరుకుంటారు. అందుకే రాముడు, సీత ఆదర్శ పురుషులయ్యారు. నిత్యం వారు మనకు ఆరాధ్యులు అయ్యారు.

# రాజు ధర్మ స్వరూపుడైన దేశమే కోసల

- **సకల సందలకు నిలయం అయోధ్య**

**అయోధ్య,ఏప్రిల్5( వెలుతురు):**

రాజు ధర్మ స్వరూపుడే కాకుండా ప్రజలు కూడా ధర్మ స్వరూపులైతే ఎలా ఉంటుందో రామాయణంలో తెలుస్తుంది. అందుకే అయోధ్యానగర ప్రజలు అందరు ఎంతోగొప్పగా చెప్పుకొంటుండేవారు. ఆ నగరం లోపల వివిధ ఆకారాలు గల రాజభవనాలు, మందిరాలు ముచ్చటగా ఉండి నగర శోభను ఇనుమడింప చేస్తుండేవి. అక్కడ నిరంతరం అసంఖ్యాక విద్వాంసులు కనిపిస్తుండే వారు. సమస్త సంపదలకు, అంతులేని సుఖసంతోషాలకు నిలయంగా అయోధ్యా నగరం భాసిల్లుతూ ఉండేది. అంతటి గొప్ప రాజధాని నగరం ఉన్న దేశమే కోసల దేశం. ప్రజలకు ఆయువు, ఆరోగ్యం, భాగ్యాలకు కొదవలేదు, ఒక్కమాటలో చెప్పాలంటే అదొక దివ్యభూమి. ఆ దేశంలో ప్రజలలో భక్తిప్రపత్తులను పెంపొందించేందుకు అధిక సంఖ్యలో చక్కటి దేవాలయాలుండేవి. బాటసారులకు దాహం తీరుస్తూ, వారికి హాయినిచ్చే చలివేంద్రాలు ఎన్నెన్నో ఉండేవి. ఆ దేశంలోని చెరువులు ప్రజల స్నానాది అవసరాలను తీర్చుతూ ప్రకృతిసిద్ధమైన సహజసౌందర్యంతో అలరారుతుండేవి. ధర్మనిర్ణయ సభలతోనూ, సమాజానికి సంబంధించిన ఉత్సవాలతోనూ కోసల దేశం ప్రతిరోజు కళకళలాడుతుండేది. రాముడు కోసల దేశపు ప్రభువు. ఆ దేశానికి రాజధాని అయోధ్య. ఆ దేశం, ఆ ముఖ్యపట్టణం ఆనాడు ఎంత గొప్పగా ఉండేవో రాముడు భరతుడితో మాట్లాడిన సందర్భంలో ప్రకటితమవుతుంది. రామాయణం అయోధ్యకాండలో అయోధ్య, కోసల దేశాల విశేషాలు వివరంగా ఉన్నాయి. రఘువంశంలో ఉన్న పూర్వులు అసహాయశూరులు. అలాంటి ఎందరెందరో రాజులకు శత్రుదుర్భేద్యమైన అయోధ్యా నగరం రాజధానిగా ఉండేది. అంత పటిష్ఠంగా ఉండి శత్రువులెవరు ఆ నగరాన్ని సమీపించే పరిస్థితి లేనందువల్లే ఆ నగరానికి అయోధ్య అనే పేరు సార్థకమైంది. నగరం నాలుగు దిక్కులా దృఢమైన ద్వారాలుండేవి. లోపల ఎప్పుడూ రథ, అశ్వ, గజ బలాలు సంసిద్ధంగా ఉండేవి. వేల సంఖ్యలో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు నిరంతరం తమ తమ ధర్మాలను నిర్వర్తిస్తూ ఉండేవారు. పచ్చని పంటచేలు, పశుసంపద వర్థిల్లుతుండేది. హింస కానీ, మద్యమాంసాల వినియోగం కానీ కోసల దేశంలో లేనేలేదు. రఘువంశ రాజులేలిన కోసల దేశంలోని ప్రజలు వర్షాల మీద మాత్రమే ఆధారపడి వ్యవసాయం చేసేవారు కాదు. నదీజల సౌకర్యాలను వినియోగించుకుంటూ వ్యవసాయాన్ని చక్కగా వృద్ధి చేసుకుంటూ దేశాన్ని రమణీయంగా సస్యశ్యామలంగా ఉంచుతుండేవారు. పెద్దపులులులాంటి క్రూరజంతువుల బాధలు, అగ్నిభయం, చోరభయం ఉండేవేకావు. పాడిపంటలతోనే కాక సహజవనరులు, ఖనిజపంపదలతో విలసిల్లుతుండేది కోసల దేశం. వ్యవసాయం, పశుపాలన, వాణిజ్యం తదితర వృత్తుల్లో జీవించేవారు. ఆనాటి ప్రజల నాగరికతా విశేషాలు, నగర నిర్మాణ చాతుర్యాలు, కేవలం వర్షాధారిత పంటలేకాక, నదీజలాలను సద్వినియోగం చేసుకొనే నీటిపారుదల సౌకర్యాలు ఎన్నెన్నో గొప్పగొప్పగా ఉండేవని అవగతమవుతుంది. ధర్మబద్ధమైన పాలనతో ప్రభువులు, అంతే ధర్మబద్ధమైన జీవన విధానాలతో ప్రజలు ఆనాడు నడుచుకున్నారు.



# సత్యమే రామాయణ విశిష్టత

## లక్షల ఏళ్లయినా చెదరని సత్యనిష్ట

**తిరుమల,ఏప్రిల్5( వెలుతురు):**

లోకంలో సత్యమే భగవత్ స్వరూపం. ఆ భగవంతుడే రామచంద్రుడి రూపంలో భూమ్మీద అవతరించాడు. ఆయన ఆచరణంతా సత్యమే. ఆయన ఆయుధమూ సత్యమే. అందుకే లక్షల ఏళ్లయినా రామాయణం చెక్కు చెదరలేదు.రామాయణ కథకు ఇంతటి ప్రాచుర్యం ఎందు కొచ్చిందంటే అది సత్యానికి ఉన్న ప్రాధాన్యం వల్లనే అని గుర్తించాలి. అది ఎలా సత్యమైంది అనంటే దానికి సాక్షి పురుషోత్తముడైన శ్రీరామచంద్రుడే. రామాయణ అవతరణ విశేషాలను పరిశీలిస్తే ఈ విషయాలన్నీ అవగతమవుతాయి. సంపదలన్నీ సత్యం మీదనే ఆధారపడి ఉంటాయి. అన్నింటికీ సత్యమే ఆధారం. సత్యంకంటే శ్రేష్ఠమైనది సృష్టిలో ఇంకొకటి ఏదీ లేదు. వేదవేదాంగాలు, సకల శాస్త్రాలు సత్యం మీదనే ఆధారపడి ఉన్నాయి. లోకమంతా సత్యాన్ని ఆశ్రయించి ఉంటుంది. రుషులు, దేవతలు శ్రేష్ఠమైనది సత్యమేనని భావిస్తూ సత్యాన్ని అనుసరిస్తుంటారు. అందుకే లోకంలోని సత్యవాదులు మాత్రమే భగవంతుడి నిలయమైన పరంధామానికి చేరుతుంటారు. శ్రీరామచంద్రుడు రూపుదాల్చిన సత్యస్వ రూపుడు అని రామాయణం ప్రతిపాదిస్తుంది. ఆ స్వామి తన తండ్రిని సత్యసంధుడిగా చేయటమే తన ముఖ్యకర్తవ్యమని రామాయణంలో వివరించి చెప్పాడు. సత్యలోకప్రభువు, స్వయంభువు అయిన బ్రహ్మదేవుడు స్వయంగా వాల్మీకి మహర్షికి సాక్షాత్కరించి రామాయణాన్ని రచించమని ప్రేరేపించాడు. అంతేకాదు శ్రీరామ చరిత విశేషాలన్నీ వాల్మీకి మహర్షికి సహజంగానే స్ఫురిస్తూ ఉంటాయని ఆ మహర్షికి వరాన్ని కూడా ఇచ్చాడు. ఆ వర ప్రభావంతో రామచరితమంతా స్పష్టంగా వాల్మీకి కళ్లముందు కనిపించింది. ఆ విశేషాలన్నిటినీ రామచంద్రప్రభువు రాజ్యమేలే రోజుల్లోనే ఆ మహర్షి చక్కగా శ్లోకబద్ధం చేశాడు. అంతేకాదు ఆ శ్రీరామచంద్రుడి కుమారులైన కుశలవులిద్దరికీ ఆ శ్లోకాలన్నీ కంఠస్థం అయ్యేలా చెప్పాడు. దానితోపాటుగా ఆ సోదరుల చేతనే రాబోయే సంఘటనలతో సహా ఆ వృత్తాంతాన్నంతా పాడించాడు కూడా. కుశలవులు రామాయణాన్ని గానం చేసింది ఏ మారుమూల ప్రదేశంలోనో, రాముడి విషయాలు తెలియని ఏ ఒకరిద్దరి దగ్గరో కాదు సాక్షాత్తూ శ్రీరామచంద్రప్రభువు నిండు కొలువు తీరి ఉన్నప్పుడే. దానంతటినీ రాముడు చక్కగా విన్నాడు. ఎవరైనా ఓ వ్యక్తి తనకు సంబంధించిన విషయాలను తన ఎదుట ఇతరులు వివరించి చెబుతున్నప్పుడు ఆ విషయాలు తనకు సంబంధించినవి కాకపోతే వాటిని ఖండిస్తాడు. కుశలవులు గానం చేసిన తన చరితం ఆసాంతం రాముడు విన్నాడు. వాటిలో ఏవైనా అసత్యాలు, కల్పనలు ఉంటే సత్యవాక్యపాలకుడైన రాముడు కచ్చితంగా ఆనాడు వాటిని ఖండించి ఉండేవాడు. రాముడే కాదు రాముడితోపాటు ఆ నిండుసభలో ఇంకా ఎందరెందరో ప్రముఖులు, రాముడి విషయాలన్నీ తెలిసినవారు కూడా ఉన్నారు. వారు కూడా కుశలవులు గానం చేసిన విషయాలలో దోషాలున్నాయని, అసత్యాలు ఉన్నాయని, కల్పనలు ఉన్నాయని అనలేదు. ఇదే రామాయణం సత్యమైనదని, అసలు సత్యమే రామాయణమని నమ్మేందుకు గీటురాయి. అలా సత్యవాక్య పాలకుడైన రామచంద్రుడి ఆమోదముద్ర ఆ మహాకావ్యానికి లభించింది. రామాయణంలో కథానాయకుడు, సత్యస్వరూపుడు అయిన రామచంద్రుడి లీలావిశేషాలు తెలుసుకొన్నవారికి తమ జీవితాలలో సత్యాన్నే అనుసరించాలన్న సంకల్పం కనిపిస్తుంది. అందుకే రామాయణం నిత్యపారాయణ గ్రంథమైంది. రాముడు భగవంతుడి అవతారమే అయినా లోకానికంతటికీ ఆదర్శప్రాయుడైన ఒక మహాపురుషుడయ్యాడు.

# సకల ధర్మసారం రామాయణం

- **వేల ఏండ్లుగా చెక్కుచెదరని విశ్వాసం**

**అయోధ్య,ఏప్రిల్5( వెలుతురు):**

రామాయణ ప్రారంభంలో వాల్మీకి మహర్షి దగ్గరకు నారద మహర్షి వచ్చినప్పుడు వాల్మీకి నారదుడి ముందు తన మనస్సులోని సందేహాలను ఉంచాడు. సకల సద్గుణ సంపన్నుడు అయిన వారు ఎవరున్నారని ప్రశ్నించారట. అందుకు రాముడి గురించి చెప్పడంతో వాల్మీకి దానిని కావ్యంగా మలిచారు. ఎటువంటి విపత్కర పరిస్థితులలోనూ తొణకనివాడు, లౌకిక అలౌకిక ధర్మాలను బాగా తెలిసినవాడు, శరణాగతవత్సలుడు, ఎలాంటి క్లిష్టపరిస్థితులలోనూ ఆడితప్పనివాడు, నిశ్చలమైన సంకల్పం కలవాడు, సదాచారసంపన్నుడు, సకల ప్రాణులకు హితాన్ని కలిగించేవాడు, సకల శాస్త్ర కుశలుడు, సర్వ కార్యదురంధరుడు, తన దర్శనంతో అందరినీ సంతోషింపచేసేవాడు, ధ్యైర్యశాలి, అరిషడ్వర్గాలను జయించినవాడు, చక్కని రూపలావణ్యాలతో శోభిల్లేవాడు, ఎవరిపైనా అసూయ లేనివాడు, రణరంగంలో కోపిస్తే దేవాసురులను సైతం భయకంపితులను చేసేవాడు అయిన మహాపురుషణడు ఎవరైనా ఉన్నారా? అని వాల్మీకి తన మనసులోని సందేహాన్ని నారదుడి ముందుంచాడు. అప్పుడు ఆ నారదుడు అలాంటి ఉత్తమ గుణాలన్నీ ఒక్కరిలోనే ఉండటం చాలా కష్టం. అయినా అలాంటి విశిష్ట గుణాలన్నీ ఉన్న ఉత్తమ పురుషుడొకడు



ఉన్నాడు. ఆయనే శ్రీరామచంద్రుడు అని నారదుడు వివరించాడు. ఈ నారద వాల్మీకి సంభాషణలో శ్రీరామచంద్రుడు ఎంతటి ధర్మాత్ముడో, సద్గుణ సంపన్నుడో అవగతమవుతుంది. అలాంటి సద్గుణాలనిధిలాంటి రామచరితాన్ని చదివినవారికి, తెలుసుకొన్నవారికి ఆ గుణాలు అబ్బుతాయన్న ఆలోచనతోనే సకల ధర్మశాస్త్రనిధి అయిన రామాయణాన్ని, ధర్మాలన్నీ మూర్తీభవించిన శ్రీరామచంద్రుడిని గురించి తెలుసుకోమంటున్నారు మన పెద్దలు. రామాయణ మహాకావ్యంలో రామకథ, సీతాచరిత్రం, రావణ వధ వర్ణితమైనట్లు పైపైకి కనిపిస్తుంది కానీ లోతుగా పరిశీలిస్తే మానవాళికి పనికివచ్చే ఎన్నెన్నో జీవన మార్గదర్శక సూత్రాలు కనిపిస్తాయి. రామాయణంలోని రాముడు,సీతాదేవి లోకాలకు ఆదర్శులే కాదూ ఆరాధ్య దేవతలు కూడా. రామాయణంలో రాముడి ప్రతి కదలికలోనూ ధర్మం, మిత్రధర్మం, భాతృధర్మం, భర్తృధర్మం, శిష్యధర్మం, శత్రుధర్మం ఇలాంటి ధర్మాలన్నీ కనిపిస్తాయి. అందుకే రామాయణాన్ని ధర్మశాస్త్రనిధి అని అంటారు. మానవ జీవితంలో ధర్మార్థకామాలనే మూడు పురుషార్థాలను సాధించటం అవసరం. అయితే ఈ మూడిటికీ ధర్మమే మూలం. ధర్మబద్ధం కాని అర్థం, కామం అనే పురుషార్థాలు రెండూ అనర్థహేతువులవుతాయి. ధర్మానికి విరుద్ధంగా స్వార్థంతో రాజ్యరూపంలో అర్థాన్ని కట్టబెట్టాలని చూసిన కైక లోకనిందుకు గురైంది. అలాగే ధర్మాన్ని విడిచిపెట్టి కామంతో కళ్లు మూసుకుపోయిన రావణుడు అపకీర్తి పాలయ్యాడు. ధర్మబద్ధుడై రాజ్యాన్నే తృణప్రాయంగా విడిచిపెట్టిన శ్రీరాముడు లోకానికంతటికీ ఆరాధ్యుడయ్యాడు. అంతేకాక ధర్మాన్ని రక్షించినవాడిని ధర్మమే రక్షిస్తుందన్న సూక్తిని రుజువుచేశాడు. శ్రీరామచంద్రుడిలో ఇంకా ఎన్నెన్నో ధర్మాలు ఇమిడి ఉన్నాయి.

# అణగారిన వర్గాల పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్..

- మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**

అణగారిన వర్గాల పోరాట యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. స్వతంత్ర సమర యోధుడు బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లిలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని రిక్షాపుల్లర్స్ కాలనీలో గల జగ్జీవన్ రావు విగ్రహానికి ఆయన పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం పేరొందిన సంఘ సంస్కర్త, రాజకీయవేత్త అని బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని భారత పార్లమెంటులో నలభై ఏళ్ళ పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించారనీ పేర్కొన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడనీ ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు, మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రామకృష్ణ వీధి అధ్యక్షుడు పురేందర్ రెడ్డీ జన్మదిన వేడుకలు..



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**

వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధి అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు జనంపల్లి పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే, పిఎసి చైర్మన్ అరేకపూడి గాంధీ, కార్పొరేటర్ రోజా దేవి రంగారావు లు హాజరై శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించారు. ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాజకీయంగా ఎంతో అవగాహన కలిగిన వ్యక్తి అని, ఎటువంటి సమస్యలు ఉన్న తన బుజాలపై వేసుకుని పోరాడే వ్యక్తి అని కొనియాడారు. పురేందర్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు మాధవరం రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, గొట్టిముక్కల పాండురంగారావు గొట్టిముక్కల దేశాలు, ఎన్. చంద్రకాంత్, , రామచంద్ర రావు, సంజీవరెడ్డి, కార్తిక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు, జి. నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి. ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, కాలనీవాసులు మహిళలు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగాఎల్ బి నగర్‌లో బాబు జగీవన్ రాం జయంతి



**వెలుతురు, ఎల్ బి నగర్,ఏప్రిల్ 5:**

స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త, భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగజ్జీవన్ రాం 118 వ జయంతి సందర్భంగా శనివారం ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీజీ పీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్కి గౌడ్ ,పీసీసీ మాజీ కార్యదర్శి మరియు ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ,రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొని డా. బాబు జగజ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రాం కు నివాళులు అర్పించిన వారిలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్స శ్రీధర్ గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు తులసి శ్రీనివాస్, వెంకట్రామి రెడ్డి, ఆడాల రమేష్, జహంగీర్ బాబు గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, శ్రీధర్, స్వామి, అరుణ్, యాదయ్య, యాదగిరి తదితరులున్నారు.

## పి-4కు అనూహ్యస్పందన

- పదికోట్లు ప్రకటించిన ప్రసాద్ సీడ్స్ అధినేత

**అమరావతి,ఏప్రిల్5( వెలుతురు):**

ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపుతో పీ-4కు అనూహ్య స్పందన లభిస్తోంది. సొంత నిధులతో కొమ్మమూరు లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణానికి ప్రసాద్ సీడ్స్ అధినేత సంసిద్ధత వ్యక్తం చేశారు. లిఫ్ట్ స్కీమ్ నిర్మాణానికి రూ.10 కోట్ల వితరణ చేస్తామని ప్రసాద్ సీడ్స్ ఛైర్మన్ ప్రసాద్ స్పష్టం చేశారు. కొమ్మమూరు లిఫ్ట్‌తో గుంటూరు జిల్లా కాకుమాను మండలంలో 5,315 ఎకరాలకు తాగునీటి స్థిరీకరణ కానుంది. రైతుల కోసం లిఫ్ట్ నిర్మాణానికి ముందుకు వచ్చిన ప్రసాద్ ఔదార్యాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించారు. సమన్వయం చేసుకోవాలని ఇరిగేషన్ శాఖ అధికారులను సీఎం ఆదేశించారు.

# మాదిగల ఆశాజ్యోతి డా.బాబు జగ్జీవన్ రామ్..

కాంగ్రెస్ నాయకుడు ఎం. యుగంధర్ రెడ్డి..



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**

మాదిగ జాతి ముద్దు బిడ్డ, మాదిగల ఆశాజ్యోతి డా. బాబు జగ్జీవన్ రామ్ అని, ఆయన అడుగుజాడల్లో మాదిగలు నడవాల్సిన అవసరం ఉందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ. బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ నర్సాపూర్ చౌరస్తా లో మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్, ఎస్సి అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన డా.బాబు జగ్జీవన్ రామ్ జయంతి అధికారిక వేడుకలకు ఆయన హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ మాదిగల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఈనేపథ్యంలోనే ఎస్సి వర్గీకరణను చేపట్టిందని అన్నారు. దళిత వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాజీవ్ యువకిరణం పథకంలో ఎస్సి, ఎస్టి ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మల్లిగారి లక్ష్మయ్య, బందీగా బాల నర్సింహా, నల్లాల రమేష్, కుక్కల రమేష్, ప్రసన్న కుమార్, జిల్లా ఫిషర్ మెన్ కమిటీ వైస్ చైర్మన్, బాలానగర్ ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, గజానంద్ శేఖర్, జల్లా శివ, మాదరి శ్రీనివాస్, రిషి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల పోరాట యోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్..

- పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ..



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**

అణగారిన వర్గాల పోరాట యోధుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని పీఏసీ చైర్మన్, అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్ లోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలసి ఆరెకపూడి గాంధీ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్బంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా ,సంఘ సంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన బాబూ జగ్జీవన్ రామ్ గొప్ప దార్శనికుడు అని, ఆయన సేవలు దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్పూర్తి దాయకం అన్నారు. ఆత్మ విశ్వాసమే ఆయుధంగా దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు , అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమర యోధులు, ఆయన జయంతిని భారతదేశంలో సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామని. ఈ తరం ప్రజలకు ఆదర్శప్రాయం ఆయన జీవితం అన్నారు. చిన్న రాష్ట్రాల ద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అంబేద్కర్ రాజ్యాంగంలో చేర్చిన విషయాన్ని గుర్తుచేశారు. మహనీయుల ఆశయాలు నెరవేర్చే విధంగా ప్రతి ఒక్కరూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

# కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్..

- శేరి సతీష్ రెడ్డి



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**

కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు డా. బాబు జగ్జీవన్ రామ్ అని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా తన క్యాంపు కార్యాలయంలో ఆయన బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని ఇండో పాక్ యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మేకల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, రేష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ గారి జయంతి కి ఘన నివాళులు

**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 5 :**

జగ్జీవన్ రామ్ 118 వ జయంతి ఉత్సవాలు ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు, ముత్యాల గణేష్ కుమార్ ఐ ఎన్ టి యుసి చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి మహమ్మద్ చాంద్ పాషా ఆధ్వర్యంలో , చౌటుప్పల్ రాజీవ్ స్మారక భవనంలో జగ్జీవన్ రావు గారి చిత్రపటానికి తెలంగాణ రాష్ట్ర ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి బోయ రామ చందర్, యాదాద్రి భువనగిరి ఐ ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి సామకూర రాజయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో చిరు వ్యాపారుల సంఘం సలహాదారులు అలిసేరి బాలరాజు తదితరులు పాల్గొనడం జరిగినది.






## అనారోగ్యంతో మరణించిన ఇసుక లారీ యాజమాని కుటుంబానికి ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం తరపున ఆర్థిక సహాయం అందజేత



**వలిగొండ మండలం వెలుతురు ఏప్రిల్ 05:**
వలిగొండ మండలం గోకారం గ్రామానికి చెందిన ఇసుక లారీ యజమాని వీరమల్ల గణేష్ గత మార్చ్ 26వ తేదీ నాడు అనారోగ్యంతో మరణించడం జరిగింది. అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాబట్టి వారికి కుటుంబ అవసరాల నిమిత్తం ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం తరఫున వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించాలి ఉద్దేశంతో విరాళలు సేకరించడం జరిగింది. మొదటగా తెలంగాణ రాష్ట్ర లారీ యజమానుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బూడిద నందా రెడ్డి స్పందించి 10,000 రూపాయలు ఆర్థిక సహాయంగా అందజేశారు. వాటితో పాటు ఆటోనగర్ ఇసుక లారీల యజమానుల సంఘం సభ్యులందరూ కలిసి మొత్తంగా ?82,500/- జమచేసి ఈరోజు ఆటోనగర్ ఇసుక లారీ యజమానుల సంఘం అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ చేతుల మీదుగా వీరమల్ల గణేష్ కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శులు లగ్గోని అంజయ్య గౌడ్,కొండె శ్రీశైలం కురుమ,ఉపాధ్యక్షులు దేవనబోయిన మహేష్ యాదవ్,నాయకులు కొత్త లింగస్వామి యాదవ్,సుర్వి మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన ఖయ్యూం పాషా కు ఘనంగా సన్మానం



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 5 :**
చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికలలో కార్యవర్గ సభ్యునిగా అత్యధిక మెజార్టీతో గెలుపొందిన న్యాయవాది ఎండి ఖయ్యూం పాషా నీ ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గోపగోని లక్ష్మణ్ గౌడ్, దండ అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ అభినందలు తెలియజేశారు ఖయ్యూం మాట్లాడుతూ న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని చౌటుప్పల్ లో మరిన్ని అదనపు కోర్టులు ఏర్పాటు చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి మహబూబ్, వెల్తురు జంగయ్య, చింతల ప్రభాకర్, కాసుల లక్ష్మయ్య, నలబెలి కిషన్,నోముల బుచ్చిరెడ్డి, గంట శంకర్ రెడ్డి, జగన్, గొపగొని వెంకటేశ్,ఎండి ఖాసీం, నాగరాజు,వినీల్, రాజు హర్షాద్ రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

## 8న జరిగే రజక వృత్తిదారుల మండల సదస్సును జయప్రదం చేయండి.



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5**
రజక వృత్తిదారుల సమస్యలపై 8వ తేదీన రామన్నపేటలో జరిగిగే మండల సదస్సును జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆవనగంటి స్వామి, జిల్లా నాయకులు బొడ్డుపల్లి లింగయ్య తెలిపారు. రామన్నపేట మండల కేంద్రం ఇతర గ్రామాల్లో, తిరిగి కరపత్రం విడుదల చేసి వారితో, మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతో, రజక వృత్తిదారులు ఎదుర్కొంటున్న సమయస్యలు -ఉపాధి కల్పన మార్గాలు అంశంపై సదస్సు జరుగుతుందని, మండల వ్యాప్తంగా రజక వృతిదారులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షులు కొండూరి శంకర్, జిల్లా కమిటి సభ్యులు పొన్న ఉప్పలయ్య, వడ్లకొండ రమేష్, బోనగిరి శ్రీను, నడిగోటి రమేష్, అక్కెనపల్లి లింగయ్య, పొట్లచెర్వు శంకరయ్య, బొడ్డుపల్లి లింగస్వామి,మంద్ర మల్లేశం, అవనగంటి రవీందర్, పొట్లచెర్వు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5**
మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా, మండల ప్రజా పరిషత్తు కార్యాలయము రామన్నపేట నందు జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో , కార్యాలయ సిబ్బంది మరియు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రాం

- బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్..



**కూకట్ పల్లి ఏప్రిల్ 5 వెలుతురు:**
డా .బాబు జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతవాది అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ .సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమనికి కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి ఆశయాలను కొనసాగిద్దాం నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్యయనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా, వివిధ మంత్రిత్వ శాఖలలో సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారని అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకటస్వామి రెడ్డి, చాంద్ పాషా, రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీం పట్నంలో ఘనంగా జగ్జీవన్ రాం జయంతి

- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే రంగారెడ్డి

**వెలుతురు, రంగారెడ్డి జిల్లా,ఏప్రిల్ 5:**



బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఇబ్రహీంపట్నం లో బాబు జగ్జీవన్ రాం విగ్రహం వద్ద ఘన నివాళి అర్పించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత మాజీ ఉప ప్రధాన మంత్రిగా బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకొని వేడుకలను ఘనంగా నిర్వహించడం అభినందనీయమని మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు,ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కేంద్రంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.... బాబు జగ్జీవన్ రామ్ మహోన్నత వ్యక్తిత్వం కలిగినవారన్నారు,బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం తన జీవితాన్ని అర్పించిన మహాను భావులు. గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు, పరిపాలన నిపుణుడు అయిన బాబు జగ్జీవన్ రాం జాతీయ నాయకుడిగా, పార్లమెంట్ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా పనిచేస్తూ అణగారిన తరగతుల అభివృద్ధికి ఎనలేని సేవలు అందించారు. ఆధునిక ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాదులు వేశారని మల్ రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్లు సింగల్ విండో చైర్మన్లు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# స్థానిక బస్టాండ్ ఆవరణలో సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 5 :**
పట్టణ కేంద్రంలో సీతారామచంద్రస్వామి దేవాలయంలో శ్రీ కళ్యాణం ఉత్సవంలో భాగంగా శనివారం రోజు దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం నవగ్రహమంటపారాధన మరియు ధ్వజ రోహణ కార్యక్రమం వేద పండితులచే ఈ కార్యక్రమం శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళమురళి మాట్లాడుతూ రేపు ఉదయం చౌటుప్పల ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జరిగే శ్రీ సీతారాముల కళ్యాణానికి పెద్ద ఎత్తున భక్తులు రావాలని సుమారు పదివేల మందికి భోజనం మరియు సదుపాయాలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తులకు దాతల సహకారంతో మంచినీరు మజ్జిగ ఇవ్వడానికి ఏర్పాట్లు చేశామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళమురళి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సంధ్యా దంపతులు, సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, ధర్మకర్తలు కామిశెట్టి చంద్రశేఖర్ గుప్తా, గుర్రం వెంకటేశం, వరకాల వెన్నెల రవి గౌడ్, తూర్పాటి నరసింహ, సుర్వి నర్సింహా గౌడ్, మోగుదాల రమేష్ గౌడ్, గుజ్జుల సురేందర్ రెడ్డి, మంచి కంటి భాస్కర్ గుప్తా, దాచేపల్లి ప్రకాష్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్, బోడిగ బాలకృష్ణ గౌడ్, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, సీనియర్ పాత్రికేయులు సామిడి రాఘవ రెడ్డి , ఉడుగు మల్లేష్ గౌడ్, కామిశెట్టి శైలజ భాస్కర్, సంద గళ్ళ విజయ సతీష్ గౌడ్, బాల్యం వెంకటాచలపతి, తాడూరి పరమేశ, మునుకుంట్ల జంగయ్య గౌడ్, పాశం రామాంజనేయులు, బొబ్బిళ్ళ రాజేందర్, కాళేశ్వర్, దాడి సురేందర్ రెడ్డి, నల్ల పర్వతాలు యాదవ్, వనం ధనుంజయ, బడుగు శ్రీరాములు, బాలరాజు, గోశిక బాల నరసింహ, రవి, నరసింహ, వేద పండితులు పెద్ది సుధాకర్ శర్మ, పెద్ది కిషోర్ శర్మ, రోహిత్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు .

# నిరుద్యోగ్య యువతకు ఉపాధి అవకాశాలు

- నల్గొండ లో "యువ తేజం " కార్యక్రమం తో పోలీస్ శాఖ జాబ్ మేళా
- జిల్లా పోలీసులను అభినందించిన మంత్రి కోమటి రెడ్డి

**వెలుతురు , నల్గొండ జిల్లా,ఏప్రిల్ 5:**



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నల్గొండ జిల్లా పోలీస్ శాఖ "యువ తేజం" మెగా జాబ్ మేళా నిర్వహించడం శుభ పరిణామని రాష్ట్ర మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు,ఈ సందర్భంగా మంత్రి పోలీస్ శాఖ వారికి అభినందనలు తెలియ జేశారు,శనివారం నల్గొండ లో జరిగిన కార్యక్రమంలో మంత్రి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు, జాబ్ మేళాలో పాల్గొన్న 100కి పైగా కంపెనీలు.దాదాపు 2500 మంది అభ్యర్థులకి పైగా ఈ జాబ్ మేళా ద్వారా ఉద్యోగాలు పొందడం ఎంతో సంతోషం గా ఉందని వారందరికీ నా అభినందనలు అంటూ మంత్రి వెంకట్ రెడ్డి తెలిపారు,యువత అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు ,శ్రద్ధాసక్తులతో విద్యాభ్యాసం పూర్తి చేసి భవిష్యత్‌పై ఆలోచనతో ముందుకు సాగాలన్నారు మారుతున్న కాలానికి అనుగుణంగా యువత పోటీ పడాలనీ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు , ఈ కార్య క్రమం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జరుగగా పోలీసులు శాఖ జిల్లా ఉన్నత అధికారులు , ప్రజాప్రతినిధులు, నిరుద్యోగ్య ఉద్యోగులు , వివిధ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు



## ఇరువురు రౌడీ షీటర్లకు నగర బహిష్కరణ

- సీపీ సుధీర్ బాబు





**(రాపర్తి భాస్కర్ గౌడ్)**
**వెలుతురు, హైదరాబాద్ బ్యూరో, ఏప్రిల్ 5:**
ఇద్దరు రౌడీషీటర్ల కు నగర బహిష్కరణ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, దీంతో సీపీ కి ప్రజల నుంచి అభినందనాలు వెల్లువెత్తాయి, అయితే పోలీసులు నగర బహిష్కరణ చేసిన ఇద్దరు వ్యక్తులు నలపరాజు రాజేష్ (33) అలియాస్ మెంటల్ రాజేష్ అనే వ్యక్తి కేసులు మరియు 4 మర్డర్ కేసులు ఉన్నాయి.దీంతో సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ విధించారు,అలాగే సురేందర్ అలియాస్ సూరి అలియాస్ మోహిన్ అనే రౌడీ షీటర్ 21 కేసులు మర్డర్ తో పాటు పలు కేసులలో మీర్పేట సంబంధించిన వ్యక్తిని కూడా సెక్షన్ 261 సిటీ యాక్ట్ ప్రకారం నగర బహిష్కరణ చేస్తున్నామని పేర్కొంటూ శని వారం నాడు ఉత్తర్వులు జారీ చేసిన రాచకొండ సిపి సుదీర్ బాబు కాగా ఈ రౌడీ షీటర్లు మరల నగరానికి వచ్చిన, పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నామన్నామని సీపీ తెలిపారు, అయితే నగరంలో నేరస్తులకు స్థానం లేదని తెలిపిన రాచకొండ పోలీసులను,సీపీ సుధీర్ బాబు ను ప్రజలు అభినందించారు.

## పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి



**వెలుతురు,అబ్దుల్లా పూర్ మెట్,ఏప్రిల్ 5:**
రాష్ట్రంలో పేదల సంక్షేమం వారి ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తోందనీ ఇబ్రహీం పట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగా రెడ్డి తెలిపారు, రంగా రెడ్డి జిల్లా అబ్దుల్లా పూర్ మెట్ లో శని వారం నాడు ఆయన ఉచిత బియ్యం పథకాన్ని ప్రారంభించారు, ఈ సందర్భంగా మల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయంతో సన్న బియ్యం ను రేషన్ షాపుల ద్వారా పేదలకు ఉచితంగా అందిస్తున్నామనీ తెలిపారు ,ప్రభుత్వం చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రజలంతా సంతోషంగా తీసుకుంటున్నారని ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు అబ్దుల్లాపూర్ మెట్టు మండల కేంద్రంలో అర్హులైన లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలక మధుసుధన్ రెడ్డి ,మాజీ ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ ,మాజీ జడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్ , మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ కావ్య శివశంకర్ గౌడ్,నాతి ప్రదీప్ గౌడ్ మరియు ఇతర మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రణీత్ యాదవ్,ఉపాధ్యక్షుడు సాయిగౌడ్ మరియు ఇతర నాయకులుపాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రావ్ సేవలు మరవనివి

- ఉడుగు శ్రీనివాస్ గౌడ్




**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 5 :**
స్వాతంత్ర సమరయోధుడు భారతదేశ మొదటి ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ 117వ జయంతి కార్యక్రమాన్ని చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్ర ఉద్యమంలో దేశానికి ఎనలేని సేవలు చేశారని మన పరిపాలనదక్షతో భారతదేశానికి ఉత్తమమైన పరిపాలన అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బారసోసియేషన్ ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయ కార్యదర్శి జల్లా రమేష్, నూతన అధ్యక్షులు బాల్యం వెంకట చలపతి, లైబ్రరీ సెక్రెటరీ జక్కర్తి శేఖర్, కార్యవర్గ సభ్యులు ఎండి ఖయ్యూం పాషా, న్యాయవాదులు ఇ.నాగరాజు, పి. పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ స్వతంత్ర సమరయోధుడు



**వెలుతురు న్యూస్, చౌటుప్పల్ ఏప్రిల్ 5 :**
మున్సిపాలిటీ 26 వ, 27 వ బూతులలో బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణు, ఇటికాల దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు రామనగొని శంకర్ పాల్గొని మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర సమరయోధుడు మరియు రాజకీయ నాయకుడు, భారత ఉప ప్రధానిగా దేశానికి ఎన్నో సేవలు చేసినారు అని కొనియాడారు. ఈ యొక్క కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా కార్యదర్శి దాసోజు భిక్షమాచారి, లింగోజిగూడెం మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య, పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కడారి ఐలయ్య, కిసాన్ మోర్చా మాజీ పట్టణ అధ్యక్షులు బండారు మహేందర్ రెడ్డి, మాన్ కి బాత్ కన్వీనర్ గుండపల్లి వెంకట్ రెడ్డి, ఎర్ర నరసింహ , పర్నే శేఖర్ రెడ్డి,తండు కుమార్ గౌడ్, బాతరాజు శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**రామన్నపేట సుభాష్ సెంటర్లులో, వెల్లంకి గ్రామంలో జయంతి వేడుకలు**





**రామన్నపేట వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5**

మండల కేంద్రంలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని, సుభాష్ సెంటర్లో, చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్, కాంగ్రెస్ నాయకులు జింకల ప్రభాకర్, వనం చంద్రశేఖర్, మహమ్మద్ నాసర్, కేశవ దాస్, వెంకటేష్, జిల్లా వెంకటేష్, కొత్తపల్లి అబ్రహం, కుమార్, రాయిని రమేష్, సాల్వేర్ లింగం, మహమ్మద్ అక్రం ,గరిక సత్యనారాయణ, కోట సుధాకర్, గురుకుల శివ, పున్న అమర్, కొమ్ము శేఖర్, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, మహమ్మద్ మహబూబాబాద్, అలీ, మీర్జా ఖదీర్, బేగ్ మొహమ్మద్, అజార్, చింతల కృష్ణ, మహమ్మద్ కరీం, గంగాపురం శంకర్, లవణం సాయి, మహమ్మద్ రిజ్వాన్, సైదాచారి, దుర్యోధన్, బలరాం, కొమ్ము నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## నేడు జహీరాబాద్ కు రానున్న హీరో మంచు మనోజ్

- బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్...



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో ఎక్కెళ్ళి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నేడు జరిగే శ్రీ రామ నవమి శోభాయాత్ర సందర్భంగా ముఖ్య అతిథిగా హీరో మంచు మనోజ్ రానున్నారని బీజేపీ పట్టణ అధ్యక్షులు పూల సంతోష్ తెలిపారు. అదేవిదంగా ముఖ్య వక్తగా అమోఘ్ దేశపతి, స్వామీజీలు బర్దీపూర్ డాక్టర్ సిద్దేశ్వర్ స్వామి, బిచ్కుంద సద్గురు సోమలింగ శివాచార్యులు, స్థానిక ఎంపీ, ఎమ్మెల్యేలు ఎంఎల్సీ, మాజీ పార్లమెంట్ సభ్యులు, కార్పొరేషన్ చైర్మన్ లు తదితరులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో అత్యధికంగా జహీరాబాద్ పరిసర ప్రాంతావాసులు పాల్గొని విజయవంతం చేయగలరని వారు కోరారు.

## నేడు జరిగే బిజెపి ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగనాథ్..



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:** రేపు బిజెపి ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని జహీరాబాద్ అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్ జగనాథ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ బిజెపి 1980 ఏప్రిల్ 06 స్థాపించబడి అంచలంచెలుగా ఎదిగి ప్రపంచంలోనే అత్యధికంగా సభ్యత్వం గల పార్టీగా నిలిచిందని అన్నారు. సుమారు 18 కోట్లకు పైచిలుకు సభ్యత్వంతో దేశంలో అత్యధిగా రాష్ట్రలలో అధికారంలో ఉంటూ 3వ సారి దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ పరిపాలన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు.

## కుస్తీ పోటీల్లో గెలుపు ఓటములు సహజం

- సామాజిక సేవకులు, బీఆర్ఎస్ నాయకుడు ఖిజర్ యాఫై



**జహీరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**

పోటీల్లో ఒకరు గెలవడం ఇంకొకరు ఓడటం సహజమని, పోటీల్లో ఇద్దరు గెలిస్తే అది పోటీ కాదు స్నేహపూర్వక ఆట అని, కుస్తీల్లో గెలిచిన వారు రాబోయే పోటీలకు సన్నద్ధమై మరిన్ని కుస్తీల్లో గెలవడానికి ప్రయత్నించాలని సామాజిక సేవకులు, బీఆర్ఎస్ నాయకుడు ఖిజర్ యాఫై అన్నారు. చివరి పోటీల్లో విజేతలుగా నిలిచిన మొహమ్మద్ పహిల్వాన్, కోచ్ మొహమ్మద్ ఖాదీర్ అహ్మద్ కు ఖిజర్ యాఫై చరవాని ద్వారా అభినందించారు. విజేతలుగా నిలిచిన పహిల్వాన్లకు ఖిజర్ యాఫై ప్రతినిధి మల్చేల్మా మాజీ ఎంపిటిసి మొహమ్మద్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ మండల మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ వాహీద్ ద్వారా నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మల్చేల్మా గ్రామ ఎంపిటిసి మొహమ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ మంచి శిక్షణ కలిగిన మల్లయోధులు ఇక్కడికి విచ్చేసి తమ ప్రదర్శనలు చూయించడం స్వాగతించదగ్గ పరిణామం అని, కొన్ని పోటీలు మన ప్రియతమ నాయకులు ఖిజర్ యాఫై తరపున నిర్వహించడంపై వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, భవిషత్తులో కూడా వారి సహకారం ఇలాగే కొనసాగాలని కోరారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ మైనారిటీ అధ్యక్షుడు మొహమ్మద్ వాహీద్ మియా, మల్చేల్మా గ్రామ తాజా మాజీ సర్పంచ్ మోగిలిగుండ్ల పాండురంగ రెడ్డి, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షుడు మొహమ్మద్ ఖాదీర్ అహేమద్, మాజీ ఉప సర్పంచ్ మొహమ్మద్ చంద్ పాష, మొహమ్మద్ జాఫర్, అశోక్ శెట్టి, మాజీ ఎంపిటిసి మొహమ్మద్ అబ్దుల్ హాఫిజ్, మొహమ్మద్ సోహైల్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి నిర్వహిస్తున్న దరఖాస్తుల సేకరణకు ప్రజల నుండి అనూహ్య స్పందన

- హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ నేతలు అసత్య ప్రచారాలు
- బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్



**సంస్థాన్ నారాయణపురం వెలుతురు ఏప్రిల్ 05:**



తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అభయహస్తం పేరుతో ఇచ్చిన ఆరు గ్యారంటీలలో ఏ ఒక్కటి నెరవేర్చకపోవడంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని లచ్చమ్మ గూడెం, వాచ్య తండ,పల్లగట్టు తండాలలో గ్రామాల బూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలో దరఖాస్తుల సేకరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్,బిజెపి రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ బిజెపి తీసుకున్నటువంటి దరఖాస్తుల సేకరణ కార్యక్రమానికి ప్రజల వైపు నుండి అనూహ్య స్పందన వచ్చి కాంగ్రెస్ పార్టీ మీద ప్రజలు అసమతిని వ్యక్తం చేస్తున్నారు. దాన్ని జీర్ణించుకోలేని కాంగ్రెస్ పార్టీ నేతలు కొందరు భారతీయ జనతా పార్టీ మీద నిరాధారమైన అసత్య ఆరోపణలు చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులకు దమ్ముంటే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ అసత్య ఆరోపణలకు భారతీయ జనతా పార్టీ వెనుకడుగు వేయబోదని దరఖాస్తుల సేకరణ కార్యక్రమం కొనసాగుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో భూత్ అధ్యక్షులు జక్కలి ఈశ్వర్ యాదవ్,వాంకుడోత్ హాథిరాం నాయక్,కేలోత్ సంపత్ నాయక్,సాగర్ల లింగయ్య,జక్కర్తి బిక్షం,ఆత్కూరి రాములు,భాస్కర్ నాయక్,సురపల్లి శివాజీ,సంతోష్ నాయక్,చిన్న నాయక్,రాజ్ కుమార్ నాయక్, తరునోజు నవీన్ చారి ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు

**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5:**



మండల కేంద్రమైన కొల్చారం లోని తాసిల్దార్ కార్యాలయ ఆవరణలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్త ఆధ్వర్యంలో నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు కేక్ కట్ చేసి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం స్థానిక కస్తూర్బా గాంధీ పాఠశాల బాలికలకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోని రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సునీత లక్ష్మారెడ్డి 20 ఏళ్లుగా రాజకీయాల్లో కొనసాగుతున్నారని, నియోజకవర్గ



అభివృద్ధికి ఆమె చేసిన కృషి ఎనలేని దాని కొనియాడారు. ఆమె చిరకాలం ప్రజా సేవలో కొనసాగేలా దేవుడు ఆమెకు మంచి ఆరోగ్యాన్ని ఇవ్వాలని కోరారు. కాగా ముందుగా పలువురు నాయకులు ఏడుపాయల వన దుర్గ భవాని మాత ఆలయంలో ఎమ్మెల్యే పేరు మీద అర్చన చేయించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గౌరీ శంకర్ గుప్తా, యువత అధ్యక్షుడు కోనాపురం సంతోష్ రావు, మాజీ ఎంపీపీ మంజుల, మాజీ సర్పంచులు గోదావరి, నెల్లి కిష్టయ్య, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, ముత్యం గారి సంతోష్ కుమార్, బాగా రెడ్డి, కొమ్ముల యాద గౌడ్, ఇంద్రసేనారెడ్డి, ఉదయ వేమారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రవితేజ రెడ్డి, కరెంటు రాజా గౌడ్, ముత్యం ప్రవీణ్, అరిగే రమేష్, చిన్నారం ప్రభాకర్, దొడ్ల ఆంజనేయులు, ఆరె రవీందర్, సోమ నర్సింలు, చిన్న రాములు, వినోద్ నాయక్, భూతిపురం శేఖర్, చిట్యాల యాదయ్య, ఆదాం, దుర్గాప్రసాద్, వై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల కార్యక్రమంలో పార్టీల పెత్తనం

- నాయకుల తీరుతో విద్యార్థులకు ఇక్కట్లు
- కేంద్ర ప్రభుత్వ పథకానికి కాంగ్రెస్ హడావిడి
- బిజెపి మండల అధ్యక్షుడు హరీష్




**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5:** మండల పరిధిలోని చిన్న ఘనపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో రాజకీయ పార్టీల పెత్తనాన్ని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు హరీష్ తప్పుబట్టారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 6:30 కు ప్రారంభం కావలసిన కార్యక్రమాన్ని బి ఆర్ ఎస్ నాయకులు కలగజేసుకుని ఎమ్మెల్యే రాక కోసం ఎనిమిది 30 నిమిషాలకు ప్రారంభించారన్నారు. దీంతో రెండు గంటలపాటు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యక్రమానికి మంచి వక్తను, గొప్ప ప్రోత్సాహకులను పిలిపించి ఉంటే విద్యార్థులకు మేలు జరిగేదన్నారు. అటు పి ఎం శ్రీ పథకానికి ఎన్నికైన ఘనపూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు కేంద్ర ప్రభుత్వ నిధులు రావడంతోనే అభివృద్ధి జరిగిందని, కాంగ్రెస్ పార్టీ కానీ, టిఆర్ఎస్ ఎమ్మెల్యే గాని ఎటువంటి నిధులు సమకూర్చలేదన్నారు. కాగా ప్రధానమంత్రి గరీబ్ అన్న యోజన పథకం ద్వారా ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ చేస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు ప్రచారంతో సన్న బియ్యం ఇస్తున్నామంటూ హడావిడి చేస్తున్నారన్నారు. నిజం నిప్పులాంటిదని ప్రజలు త్వరలోనే వాస్తవాలను గ్రహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు హరీష్, మాజీ మండల అధ్యక్షులు దయాకర్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి గుండు నాని, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు కేతావత్ ఫుల్ సింగ్, మండల ఉపాధ్యక్షులు రాజుగారి కృష్ణ, మండల సీనియర్ నాయకులు మహేష్ యాదవ్, రవి గౌడ్, వెంకట్, శివ, కృష్ణ, శేఖర్, బైకరి మల్లేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి



**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5:**

కొత్త ఇంటికి చూర్రిన్ కొరకు నీళ్లు పడుతూ ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై వ్యక్తి మృతి చెందిన ఘటన కొల్చారం పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వరిగుంతం గ్రామానికి చెందిన బాలయ్య వాళ్ళ పోచయ్య(39) తండ్రి కీ.శే. నారాయణ ఇదే గ్రామంలో తాము నూతనంగా నిర్మిస్తున్న ఇంటికి నీళ్లు పడతానని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. కాగా సుమారు అరగంట తర్వాత బాధితుని కుమారుడు నరేందర్ కొత్త ఇంటికి వెళ్లి చూడగా ఇంటి పక్కన రోడ్డుపై ఉన్న కరెంటు వైర్ పోచయ్య ఎడమ చేయి అరచేతికి తాకి విద్యుత్ ఘాతానికి గురై అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. వెంటనే నరేందర్ కుటుంబ సభ్యులకు తెలిపి, చికిత్స నిమిత్తం మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. డాక్టర్ పరిశీలించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపాడు. మృతుని భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## దేశ రక్షణలో యువత ముందుండాలి

- ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్




**ఆదిలాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**

దేశ రక్షణలో యువత ముందుండాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు. విజిఎస్ డిఫెన్స్ అకాడమీలో శిక్షణ పొంది ఇటీవల అగ్నివీర్ (ఆర్మీ) కు ఎంపికైన ఎనిమిది మంది అభ్యర్థులను శనివారం ఆదిలాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అగ్నివీర్ లో ఉద్యోగాలు చేసిన వారికి కేంద్ర ప్రభుత్వం గొప్ప అవకాశాలు కల్పిస్తున్నదని తెలిపారు. అథ్లెటిక్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేష్, విజిఎస్ రాకేష్ లక్ష్మణ్ తదితరులున్నారు.

## జగ్జీవన్ రామ్ జీవితం యువతకు ఆదర్శం కావాలి

- తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ.



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**

శనివారం రోజున బషీర్ బాగ్ చౌరస్తాలోని బాబూజగ్జీవన్ రామ్ 116వ జయంతి సందర్భంగా వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్, రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ సంఘాల సమన్వయ కర్త ముద్దగౌని రాంమోహన్ గౌడ్ తదితరులున్నారు. ఈ సందర్భంగా బాలగౌని బాల్ రాజ్ గౌడ్, అయిలి వెంకన్న గౌడ్ లు మీడియాతో మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, సామాజిక న్యాయకై పరితపించిన నేత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి, విశిష్టమైన పార్లమెంటేరియన్, ప్రజాస్వామ్యవాది, కేంద్ర మంత్రిగా, ఉప ప్రధానమంత్రిగా పనిచేసిన సమర్ధ పరిపాలనాదక్షుడు, అసాధారణ ప్రతిభావంతుడు, మంచి వక్త.. భారతీయ రాజకీయాల్లో అర్ధ శతాబ్దానికి పైగా నిబద్ధత, అంకితభావంతో సేవలందించిన మహోన్నత నేతగా వారు అభివర్ణించారు. ఆయన జీవితాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉందని వారి జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాం..

## పేదవానికి సన్న బియ్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మల్లేశం గౌడ్







**కొల్చారం, వెలుతురు న్యూస్ ఏప్రిల్ 5:**

ప్రతి పేదవానికి సన్న బియ్యం అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ అన్నారు. మండల పరిధిలోని కిష్టాపూర్ గ్రామంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మల్లేశం గౌడ్ ఆధ్వర్యంలో శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదవాని ఆకలి తీర్చాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, అందుకే ప్రియతమ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. అనంతరం మండలంలోని కొంగోడు, ఎనగండ్ల, సంగాయిపేట్, రాంపూర్, ఏటిగడ్డ మాందాపూర్, కొల్చారం, వరిగుంతం గ్రామాలకు చెందిన 11 మంది లబ్ధిదారులకు రూ.6 లక్షల 75 వేల విలువగల చెక్కులను ఆవుల రాజిరెడ్డి తో కలిసి అందించినట్లు తెలిపారు. రాజి రెడ్డి ఎన్నికలలో గెలుపోటములతో సంబంధం లేకుండా నిరంతరం ప్రజాసేవలో ఉంటూ ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా ముందుండి సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముత్యం గారి గోవర్ధన్, మండల కాంగ్రెస్ పార్టీ ట్రెజరర్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గంగసాని మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు దేవన గారి శేఖర్, బాలరాజ్, ప్రవీణ్ రెడ్డి, గొండా కృష్ణ, దుర్గేష్ గౌడ్, వెంకట్ గౌడ్, రాజు, కిష్టయ్య, గంప లక్ష్మణ్, మన్నె కిష్టయ్య, గడ్డమీది నరసింహులు, ఆగం గౌడ్, బధ్యానాయక్, రవితేజ, సందీప్ కుమార్, హరీష్, వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## జేపల్లిలో శ్రీరామనవమికి సర్వం సిద్ధం..

- ముస్తాబైన ఆలయం
- పూర్తయిన ఏర్పాట్లు...





**వెలుతురు,చారకొండ 05ఏప్రిల్:**
శ్రీరామనవమి ఉత్సవాలకు కల్వకు ర్తి నియోజకవర్గంలోని పలు ఆల యాలు ముస్తాబయ్యాయి. రకరకా ల పూలమాలలతో ప్రాంగణాలను తీర్చిదిద్దారు. నాగర్ కర్నూలు జి ల్లా, చారకొండ మండలంలోని జేప ల్లి గ్రామంలో శ్రీఆంజనేయస్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ నెల 6వ తేది (నేడు) ఆదివారం ఉదయం 11:50 గంటలకు శ్రీసీతారాముల కల్యాణ మహోత్సవాలను అంగరం గ వైభవంగా నిర్వహించేందుకు అ న్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆల య కమిటీ చైర్మన్ గునుగంటి మధు సూదన్ రావు తెలిపారు. విద్యుత్ దీపాలతో, పూలతో, కొబ్బరి ఆకు లతో కల్యాణ మండపాలు ఏర్పాటు చేశారు. భక్తులు హాజరై కల్యాణం వీక్షించేలా టెంట్లు ఏర్పాటు చేశారు. దీంతో ఆలయ పరిసరాలన్నీ సరి కొత్తశోభ సంతరించుకున్నాయి. సీతారాముల వారి కళ్యాణం అనం తరం అన్న ప్రసాద వితరణ ఉం టుందని తెలిపారు. ఈ మేరకు ఆలయం వద్ద భక్తుల కోసం మంచి నీటి సౌకర్యం, ఇతర ఏర్పాట్లు సి ద్ధం చేశామని, భక్తులు అధిక సం ఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీ స్సులు పొందాలని సూచించారు. ఇతర వివరాలు, కట్న కానుకలు అందించాలనే భక్తులు ఫోన్ నెం: 9347233733లో సంప్రదించాలని ఆయన కోరారు.

## బాబూ జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం

- తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె. దశరథ్



**వెలుతురు,హైదరాబాద్ 05ఏప్రిల్ :**
భారత మాజీ ఉప ప్రధాని, బడుగు బలహీల వర్గాల ఆశాజ్యోతి బాబూ జగ్జీవన్ రాం జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని తెలంగాణ తెలుగుదేశం పా ర్టీ జాతీయ ప్రచార కార్యదర్శి జె దశరథ్ అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా అంబర్ పేట భరత్ నగర్ లో ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కులు కోసం అలు పెరుగని పోరాట చేశారన్నా రు. నేటి యువత ఆయనను స్ఫూర్తిగా తీసుకోని ముందుకెళ్లా లని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో భరత్ నగర్ కమిటీ అధ్య క్షులు శ్యామ్ రావు, చైర్మన్ శ్రీహరి, నాయకులు నరహరి, ధనుంజయ్, శ్రీరాములు, ఎస్ కృష్ణ, భాను ప్రకా ష్, సత్యనారాయణ, భవాని శ్రీని వాస్, వివిధ పార్టీల నాయకులు పలువురు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన బేడబుడగజంగం సంగారెడ్డి జిల్లా సలహదారులు మాదినం అంజయ్య



**పస్తాపూర్ వెలుతురు ఏప్రిల్ 05:**
శనివారం రోజున బేడ బుడగ జంగాలు మాదినం అంజయ్య ఆధ్వర్యంలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతినీ పురస్కరించు కొని పస్తాపూర్ లోని బాబు జగ్ జీవన్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జగదీశ్వర్, పస్తం తుల్జారాం , కదమంచి హన్మంతు, మాదినం దశరథ్, కదమంచి ఎల్లయ్య,హానరాశి బేతాలు,బల్పాటి రమేష్, ప్యార్ల నాగేష్,దశరథ్, దుర్గా ప్రసాద్, కదమంచి అంజయ్య, మాదినం శివప్రసాద్, తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వావసు నామ ఉగాది విశిష్ట పురస్కారాల ప్రధానోత్సవం..





**వెలుతురు,సిటీ కల్చరల్ 05ఏప్రిల్:**
ఆర్ కె కళ సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది ఉగాది విశ్వావసు నామ సంవత్సర సందర్భంగా పంచాంగ శ్రవణం, ఉగాది పురస్కారాల ప్రధానోత్సవ కార్యక్రమం శనివారం ఉదయం త్యాగరాయగా నసభలో జరిగింది. ఈ కార్యక్రమానికి కేంద్ర మాజీ మంత్రి సముద్రాల వేణు గోపాలచారి ముఖ్య అతిథిగా హాజ రై ప్రముఖ కవి డాక్టర్ వేమూరి అ నంత రామకృష్ణశర్మ, ప్రముఖ గాయని డాక్టర్ వేమూరి మంజుల, వనమాల సంతోష్, రమేష్ తేజ, శ్రీనివాచారీ, చంద్రశేఖర్, శివ కు మార్, పరువేలి అంక విజయం దుర్గ భవాని వివిధ రంగాలకు చెందిన పలువురు ప్రముఖులను ఉగాది పురస్కారాలతో సత్కరించి అభినందించారు. అనంతరం వేణుగోపాలచారి మాట్లాడు తూ...ఉగాది సందర్భంగా వివిధ రంగాలలోని ప్రముఖులను గుర్తించి సత్కరించడం మంచి సాంప్రదాయం అన్నారు. సంస్థ ఫౌండర్, అధ్యక్షులు లయన్ డా.రంజిత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మన ఫిల్మ్ ఛాంబర్ అఫ్ కామర్స్ చైర్మన్ డా. జె.ఎ న్.రా జేంద్ర, సోమిశెట్టి నాగరాజ స్వామి, ఓరుగంటి కృష్ణవేణి, బిక్కునాథ్, వరల్డ్ రికార్డ్ గ్రహీత డాక్టర్ కటకం భాస్కర్ గు ప్తా, చందు ఆంజనేయులు తదిత రులు పాల్గొన్నారు. సభకు ముందు ప్రముఖ గాయని డా. వేమూరి మం జుల, డా.వేమూరి అనంత రామ కృష్ణశర్మ పలువురు గాయని గాయకులు ఆలపించిన పలు గీతాలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

## బాబు జగ్జీవన్ రావ్ ఘనంగా నివాళులర్పించిన డి హెచ్ పి ఎస్ నాయకులు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
అంటరానివారి శ్రేయస్సు కోసం తన జీవితాన్ని అంకితం చేసిన దళిత చిహ్నం బాబు జగ్జీవన్ రావ్ అని అన్నారు. బాబు జగ్జీవన్ రావ్ 118 వ జయంతి సందర్భంగా దళిత హక్కుల పోరాట సమితి (డి హెచ్ పి ఎస్ ) ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ , హైదరబాద్ జిల్లా అధ్యక్షులు ఆరుట్ల రాజు కుమార్, హైదరబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి జేరుపోతుల కుమారస్వామి లతో కలిసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ మాట్లాడుతూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాల్లో బాబు జగ్జీవన్ రావ్ ఉత్సాహంగా పాల్గొనేవారు. సామాజిక సమానత్వంపై అందరినీ చైతన్య పరిచేందుకు 1934లో ఆలిండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్, అఖిల్ భారతీయ రవి దాస్ మహాసభలకు పునాది వేశారు. అలాగే 1935 అక్టో బర్ 19న దళితులకు ఓటు హక్కు కోసం హమ్మండ్ కమిషన్ ముందు వాద నలు వినిపించారు. రాజ్యాంగ సభలో సభ్యుడిగా ఆయన పాత్ర ఎనలేనిది. దళితుల సామాజిక, రాజకీయ హక్కుల కోసం ఆయన వాదించారు. 1946లో జవహర్లాల్ నెహ్రూ ఏర్పాటు చేసిన తాత్కాలిక ప్రభుత్వ కేబినెట్లో అతి చిన్న వయసులో మంత్రి బాబు జగ్జీవన్ రావ్ అయ్యారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశానికి తొలి కార్మికమంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు. తరువాత కమ్యూనికేషన్స్, రైల్వే, రవాణా, ఆహార, వ్యవసాయం, రక్షణ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు. దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. అలాగే జనతా పార్టీ ప్రభుత్వంలో 1977 నుంచి 1979 వరకు ఉప ప్రధానమంత్రిగా పనిచేశారు.1936 నుంచి 1986 వరకు ఐదు దశాబ్దాలకు పైగా చట్టసభ సభ్యుడిగా కొనసాగారు. దేశంలో ఎక్కువ కాలం పని చేసిన కేబినెట్ మంత్రిగానూ ఆయన రికార్డు సృష్టించారు. దళిత హక్కుల కోసమే కాదు.. మానవతా కార్యక్రమాల్లోనూ ఆయన చురుకుగా పాల్గొనేవారు. అంటరానితనాన్ని నిర్మూలించడానికి ఆయన చురుగ్గా పాల్గొన్నారు. సత్యాగ్రహం, శాసనోల్లంఘన ఉద్యమం, క్విట్ ఇండియా వంటి ఉద్యమాల్లో గాంధీజీ వెంట నడిచారు. అజాతశత్రువుగా భారత రాజకీయ, సామాజిక రంగాల్లో వెలుగొందిన్నారు. ఆయన నడిచిన బాట.. అనుసరించిన ఆదర్శాలు.. ఆయన జీవితం నేటి యువత ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం ఉంది అని అన్నారు.

## తెలుగు భాషకు పట్టాభిషేకం

### తెలుగు భాషా చైతన్య సమితి 12వ వార్షికోత్సవ వేడుకలు



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
తెలుగు నాట తెలుగు భాషా సాహిత్యాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న తెలుగు భాష చైతన్య సమితి 12వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ బడేసాబ్ తెలియజేశారు. తెలుగు భాషకు పట్టాభిషేకం పేరుతో నిర్వహించే వార్షికోత్సవాల్లో భాగంగా అంతర్జాతీయ కవి సమ్మేళనం అంతర్జాతీయ తెలుగు భాష సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మే 8 2025 న త్యాగరాయ గానసభ హైదరాబాద్ లో జరిగే 12 వ వార్షికోత్సవంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు, ఇతర రాష్ట్రాలు నుండి, విదేశాలనుంచి కూడా కవులు పాల్గొని వివిధ అంశాలపై కవిత గానం చేయనున్నారు. దీంతో సమాంతరంగా భాషావేత్తలు, భాషాభిమానులు, తెలుగు ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆచార్యులు, భాష కోసం కృషి చేస్తున్న సంస్థల ప్రతినిధులతో అంతర్జాతీయ తెలుగు భాషా సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సులో కళాశాల స్థాయి వరకు తెలుగును తప్పనిసరి చేయడం, పాఠశాల స్థాయిలో తప్పనిసరి తెలుగును సక్రమంగా అమలు జరిగేలా చూసేందుకు, సమాజంలో తెలుగు భాష పై అభిమానాన్ని పెంచేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చిస్తారు. అలాగే తెలుగు భాషా చైతన్య సమితి సాహితీ ప్రయాణ విశేషాలతో వార్షికోత్సవ ప్రత్యేక సంచిక, 66 మంది తెలుగు కవుల కవితలతో "కావ్య గానం కవిత సంకలనం" వంటి పలు గ్రంథాలు ఆవిష్కరించనున్నారు. ఘనంగా నిర్వహిస్తున్న ఈ వార్షికోత్సవ వేడుకల్లో భాషాభిమానులు సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కవి సమ్మేళనం మరియు భాష సదస్సులో పాల్గొనాలి అని అనుకునేవారు 9160607662 వాట్సాప్ నెంబర్ ద్వారా తమ పేరుని ముందుగానే రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఈ సమావేశంలో రామకృష్ణ చంద్రమౌళి, జయప్రకాష్, మహమ్మద్ అబ్దుల్ సాహిద్, సురేష్, ఎడ్ల కల్లేష్, జగన్, సత్యనారాయణ, మండల గురునాథం, పెబ్బేటి మల్లికార్జున్, ఆవ మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## డీకే అరుణ ఎంపీ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి





**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
డీకే అరుణమ్మని కలిసి కృతజ్ఞతలు తెలిపిన తెలంగాణ బీజేపీ నాయకుడు బొక్క బాల్ రెడ్డి వక్ఫ్ అమెండ్మెంట్ బిల్లు లోక్ సభ మరియు రాజ్యసభ లో విజయవంతంగా పాస్ అయిన సందర్భంగా జాయింట్ పార్లమెంటరీ కమిటీ లో సభ్యురాలిగా ఉన్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అరుణమ్మ ని బీజేపీ నాయకుడు బాల్ రెడ్డి ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు ఒక పక్క పార్లమెంట్ లో మహబూబ్ నగర్ సెగ్మెంట్ అభివృద్ధి కి కృషి చేస్తూ,మరోపక్క దేశం అంతా పర్యటించి వక్ఫ్ బిల్లు కమిటీ లో కీలకపాత్ర వహించి,గౌరవ ప్రధానమంత్రి మోడీ గారు,గౌరవ హోమ్ మంత్రి అమిత్ షా గారి నమ్మకాన్ని నిలబెట్టిన నాయకురాలు అరుణమ్మ అని బాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తల గౌరవాన్ని ఎల్లప్పుడూ నిలబెడతా అని,గౌరవ ప్రధానమంత్రి, హోమ్ మంత్రి,బీజేపీ జాతీయ అధ్యక్షులు నడ్డా తనపై ఉంచిన నమ్మకం ఎప్పుడూ నిలబెట్టే విధంగా తన పనితీరు ఉంటుంది అని అరుణమ్మ తెలపడం తమకి ఎంతో ఆనందం ఇచ్చింది అని బాల్ రెడ్డి తెలిపారు. నాతోపాటు లక్ష్మీకాంత్ రెడ్డి రవి కుమార్ జయదీప్ సురేష్ తదితరులు పాల్గొన్నారు



డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారి జయంతి సందర్భంగా గొప్ప యోధునికి ఇవే మా నమస్సుమాంజలి బుద్వేల్ రాజేందర్ నగర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సదానందం, బొక్క బాల్ రెడ్డి, బాబురావు, క్రాంతికుమార్, మల్లేష్, మరియు అనేకమంది పాల్గొన్నారు

రాజేందర్ నగర్ వెలుతురు ఏప్రిల్ 05:

## బాబు జగ్జీవన్ రామ్ జయంతి ని ఘనంగా నిర్వహించిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఏప్రిల్ 05:**
శనివారం రోజున బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ గారి ఆధ్వర్యంలో వారి చిత్రపటానికి పూలమాల వేసింది వాళ్లు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి.రామన్ గౌడ్, రాజేంద్రప్రసాద్, ప్రియ రాజ్, సంజీవరెడ్డి, రమేష్, ప్రదీప్ రెడ్డి, మహేష్, జాకి, పూర్ణచందర్, జోసఫ్, జైస్వాల్, కొండయ్య, సాయి, శ్రీనివాస్, అఖిల్, జగదీష్, ఆలీ, ఆదర్శ్,జహీద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామనవమిని శాంతియుతంగా జరుపుకోవాలి


- పహాడిషరీఫ్ ఇన్స్ స్పెక్టర్ గురువారెడ్డి



**వెలుతురు,తుక్కుగూడ 05ఏప్రిల్ :**
శ్రీరామనవమిని శాంతియుతంగా జరుపుకోవాలని పహాడిషరీఫ్ ఇన్స్ స్పెక్టర్ పి.గురువారెడ్డి అన్నారు. శని వారం వెలుతురు న్యూస్ ప్రతిని ధితో ఆయన మాట్లాడారు. నేడు జరగబోయే రాముని కల్యాణన్ని భక్తులు భక్తిశ్రద్ధలతో జరుపుకోవ లని ఏలాంటి అవాంఛనీయ సం ఘటనలు చోటుచేసుకోకుండా ఆ నందంగా జరుపుకోవాలని కోరారు. సన్నాయి చప్పుడ్లు తప్ప, డిజెలు పెట్టారదని సూచించారు. ఆకతా యిలు ఎవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పోలీస్ దృష్టితీసుకురాలని సిఐ కోరారు. శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా, భక్తి శ్రద్దలతో, సోదర భావంతో పండగను జరుపుకోవాల ని అన్నారు. శాంతి భద్ర తలకు విఘాతం కలిగించిన వారిపై చట్ట పరంగా తగిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు.

## మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతల వారీగా అభివృద్ధి చేయాలి

- చెరువులకు నీరు వచ్చే సహజమార్గాలను( ఫీడర్ చానల్స్) పటిష్టం చేయాలి
- వాగులపై చెక్ డ్యామ్స్, అనికట్స్, భూ అంతర్గత చెక్ డ్యామ్స్ లను నిర్మించుకోవాలి
- సహజ ప్రవాహాలను(%చీ్‌బత్ుశ్రీ హ్‌తీము్‌ఎం%) మెరుగుపరచాలి
- వర్షాకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టు ప్రవాహాన్ని చెరువులకు మళ్లించేలా పనులు అభివృద్ధి చేసుకోవాలి
- మొదటి విడతగా ఇప్పటికే 193 పనుల అభివృద్ధికి ఎస్టిమేషన్స్ రెడీ చేసి ప్రపోజల్స్ పంపించిన అధికారులు
- నీటి పారుదల అధికారుల సమీక్ష లో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు వెలుతురు ఏప్రిల్ 05:**
వర్షకాలంలో కురిసిన ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టి చెరువు లకు మల్లించుకునేలా సహజ మార్గాలను (ఫీడర్ చానెల్స్) పటిష్టం చేసుకోవాలన్నారు గౌరవ మనుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు. మునుగోడు లోని తన వ్యక్తిగత క్యాంపు కార్యాలయంలో నీటిపారుదల రంగంలో నిష్ణాతులైన రిటైర్డ్ అధికారులు, రెవిన్యూ అధికారులు, మునుగోడు నియోజకవర్గ పరిధిలో పనిచేసే నీటిపారుదల అధికారులు, పలు మండలాల ముఖ్య నాయకులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు... మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న 501 చెరువులను విడతల వారిగా అభివృద్ధి చేసుకోవాలని.. మొదటి విడతగా 124 చెరువులు, 17 చెక్ డ్యాములు, ఒక అని కట్స్, 41 భూ అంతర్గత చెక్ డ్యాం లు, ఫీడర్ చానల్స్ అన్ని కలుపుకొని 193 పనులు అభివృద్ధి చేయడానికి ఎస్టిమేషన్స్ వేసి ఉన్నతాధికారులకు ప్రపోజల్స్ పంపించారు.. ఈ వేసవిలో యుద్ధ ప్రాతిపదికన చేసే పనులపై సుదీర్ఘ చర్చ జరిగింది. ముఖ్యంగా వర్షపు నీరు చెరువులలో కి చేరడానికి సహజమార్గాలైన ఫీడర్ చానల్స్ ని పటిష్టం చేయడం, చెరువు కట్టలను పటిష్ట పరచడం, చెరువుల్లో పూడిక తీసి నీటి నిలువ సామర్థ్యాన్ని పెంచే విధంగా పనులు వేగవంతం చేయాలన్నారు. మునుగోడు మండలం లో 5 ఫీడర్ ఛానల్స్, నాంపల్లి మండలంలో 4 ఫీడర్ చానల్స్, చండూరు మండలంలో 7 ఫీడర్ చానల్స్, గట్టుప్పల్ మండలంలో 1 ఫీడర్ ఛానల్, నారాయణపూర్ మండలంలో 2 ఫీడర్ చానల్స్, మర్రిగూడ మండలంలో 3 ఫీడర్ చానల్స్, చౌటుప్పల్ మండలంలో 2 ఫీడర్ చానల్స్ పనులు పూర్తిచేసి వీటి పరిధిలో ఉన్న చెరువులను వర్షపు నీటితో నింపాలన్నారు. ఫీడర్ చానల్స్ అభివృద్ధి చేసే సందర్భంలో భూసేకరణ లాంటి అంశాలను ఎప్పటికప్పుడు క్లియర్ చేయడానికి రెవిన్యూ అధికారులతో సమన్వయం చేసుకొని పనులు పూర్తి చేయాలన్నారు నియోజకవర్గ వ్యాప్తంగా కురిసే ప్రతి వర్షపు నీటి బొట్టును ఒడిసి పట్టి ఉపయోగించుకునేలా సమగ్ర ప్రణాళిక రూపొందించుకుని ముందుకు వెళ్లాలని సూచించారు.. రాబోయే మూడున్నర సంవత్సరాలలో విడతల వారీగా చిన్న నీటి వనరులను పటిష్టపరుచుకుని నియోజకవర్గంలో నీటి కొరత లేకుండా చూడాలన్నారు ఈ సమీక్ష సమావేశంలో చండూరు ఆర్డీవో శ్రీదేవి, ఎమ్మార్వోలు, తెలంగాణ రిటర్న్ ఇంజనీర్స్ ఫోరం నాయకులు శ్యాం ప్రసాద్ రెడ్డి తో పాటు రిటైర్డ్ అధికారులు, మాల్ డివిజన్ డిప్యూటీ ఎస్ ఈ భద్రు, ఈ ఈ ఎలమంద, మర్రిగూడ డివిజన్ ఈ ఈ రాములు, చౌటుప్పల్ డివిజన్ ఈ ఈ మనోహర్, డి ఈ లు, ఏ ఈ లు పాల్గొన్నారు.



# టీటీడీ చైర్మన్ బీఆర్‌నాయుడుకు బండిసంజయ్ లేఖ



**కరీంనగర్, ఏప్రిల్5( వెలుతురు):**
కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణం కోసం ప్రజలు ఎంతగానో ఎదురుచూస్తున్నారని, యుద్ధప్రాతిపదికను పనులు చేయించాలంటూ టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుకు కేంద్రమంత్రి బండిసంజయ్ లేఖ రాశారు. దేశవ్యాప్తంగా ధర్మ ప్రచారంతో పాటు హిందూ దేవాలయాల నిర్మాణ అభివృద్ధి టీటీడీ చేస్తున్న కృషి భేష్ అని మెచ్చుకున్నారు. ధూప-దీప నైవేద్యాలకు నోచుకోని అనేక దేవాలయాలను ఆదుకోవడం చాలా గొప్ప విషయమని కొనియాడారు. ప్రధాని మోదీ మద్దతుతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాబోయే రోజుల్లో ఏపీ అభివృద్ధిని చూడబోతున్నామన్నారు. టీటీడీ చైర్మన్ నాయకత్వంలో భక్తులంతా భక్తిభావంతో కలియుగ ప్రత్యక్ష దైవం వేంకటేశ్వరస్వామి ఆశీస్సులను పొందుతున్నారని తెలిపారు. తిరుమలలో చేపట్టిన చర్యలు భక్తుల నుంచి విశేషమైన ప్రశంసలు పొందుతున్నాయని చెప్పారు. కరీంనగర్‌లో చేపట్టిన టీటీడీ ఆలయ నిర్మాణానికి సహకరించాలన్నారు. 2023లోనే కరీంనగర్‌లో టీటీడీ ఆలయ నిర్మాణానికి అనుమతి లభించిందని తెలిపారు. ఇందులో కరీంనగర్ పద్మానగర్‌లో 10 ఎకరాల భూమిని కేటాయించారన్నారు. అదే ఏడాది మే 31న కరీంనగర్‌లోని 10 ఎకరాల స్థలంలో రాజకీయాలకు అతీతంగా ప్రజాప్రతినిధుల సమక్షంలో భూమి పూజ కూడా జరిగిందని చెప్పారు. నాటి నుంచి నేటి వరకు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. టీటీడీ ఆలయ నిర్మాణం కోసం కరీంనగర్ సహా పొరుగు జిల్లాల ప్రజలు ఎదురు చూస్తున్నారని తెలిపారు.

## బీఆర్ఎస్‌లో బాబుజగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు



**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):**
బాబు జగ్జీవన్‌రామ్ ఆశయాల కోసం పనిచేయాలని శాసన మండలి ప్రతిపక్షనేత మధుసూదనాచారి కోరారు. మాజీ ఉపప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీజేఆర్ చిత్రపటానికి శాసన మండలిలో ప్రతిపక్షనేత ఎస్.మధుసుదానా చారి సహా పలువురు బీఆర్ఎస్ నేతలు ఘనంగా నివాళు లర్పించారు. జగ్జీవన్ రామ్‌కు భారత రత్న ఇవ్వాలని మధుసూదనా చారి డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలకు విరుద్ధంగా పని చేస్తున్నదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల శ్రీనివాస్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, పార్టీ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# సమసమాజ దార్శనికుడు బాబుజగ్జీవన్‌రామ్ : కేసీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):**
స్వాతంత్ర్య సమరయోధునిగా, భారత ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కొనియాడారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకున్నారు. చిన్ననాటి నుంచే సామాజిక వివక్షను ఎదుర్కొన్న ఆయన, వర్ణ కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాటాలు చేశారని తెలిపారు. దేశ స్వాతంత్ర పోరాటంలో క్రియాశీలకంగా పాల్గొన్న బాబు జగ్జీవన్ రామ్, అనంతర స్వయంపాలనలో కేబినెట్ మంత్రిగా కార్మిక శాఖలో అనేక సంస్కరణలు తీసుకొచ్చారని, టెలి కమ్యూనికేషన్స్, వ్యవసాయం, దేశ రక్షణ వంటి శాఖలకు వారు చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. దేశ ఉప ప్రధానిగా సేవలందించిన వారి సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. వివక్ష రహిత సమాజం కోసం, సామాజిక న్యాయం కోసం వారి సేవలను గుర్తించిన దేశ ప్రజలు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతిని సమతా దివస్‌గా జరుపుకోవడం, జాతి కోసం వారు చేసిన సేవలకు దర్పణంగా నిలుస్తుందని అన్నారు. వారి కార్యాచరణ నేటికీ ఆదర్శనీయమని, అంటరానితనం అనే దురాచారం, కులం పేరుతో కొనసాగుతున్న సామాజిక వివక్ష సంపూర్ణంగా సమసిపోయే దిశగా మనందరం పని చేసిననాడే, డాక్టర్ బాబు రామ్‌కి ఘనమైన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ తెలిపారు.

# బాబు జగ్జీవన్ రాం ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్

**వెలుతురు, బేగం పేట్,ఏప్రిల్ 5:**



నేడు సమాజంలో ప్రతి ఒక్కరు దళిత పోరాట యోధుడు భారత దేశ ఉప ప్రధాని పదవికే వన్నె తెచ్చిన బాబు జగ్ జీవన్ రామ్ ఆశయాలను, అడుగు జాడల్లో నడువాలని పలువురు ప్రముఖులు పేర్కొన్నారు. శనివారం నాడు సనత్ నగర్ నియోజకవర్గం లోని బేగంపేట్ డివిజన్ పాటి గడ్డ లో ఉన్న బాబు జగ్ జీవన్ రామ్ విగ్రహానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ సనత్ నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోట నీలిమ, బి జె పి నాయకులు మర్రి అపూర్వ రెడ్డి, బేగంపేట్ డివిజన్ కార్పొరేటర్ టీ మహేశ్వరీ, బి ఆర్ యస్ నాయకుడు టీ శ్రీహరి,ఎమ్మార్పిస్ నాయకులు రాములు, బసప్ప, నారాయణ, మచ్చగిరి, కే. యాదగిరి, చిరంజీవి, విశాల్, సరోజమ్మ, అభినవ్, తదితరులు పూల మాలలు వేసి 118 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ మహా పోరాట యోధుడు అని కొనియాడారు,పక్క స్వాతంత్ర ఉద్యమం మరో పక్క దళితల అభ్యునతి కోసం పోరాటం చేసిన మహోన్నత మైన నేత,దేశంలో వివిధ శాఖల మంత్రి పదవులను చేపట్టి వన్నె తేవడం తో పాటు దళితులసమానత్వం కోసం తన ప్రాథమిక విద్య స్థాయి నుంచే పోరాటం చేశారాని అన్నారు. అయన దేశానికి చేసిన సేవలు మరువలేవని ఈ సందర్భంగా గుర్తు చేశారు,అటు రాజకీయంగా ఇటు దళితకోసం పోరాటం చేశారాని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్, సాయి, నర్సింహా. లక్ష్మన్, శ్రీనీ వాస్, కృష్ణ, బబ్లు బి ఆర్ యస్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల గొంతుక డాక్టర్ బాబు బాబు జగ్జీవన్ రామ్

- ఆయన జీవితం భావి తరాలకు స్ఫూర్తి
- బీజేపీ రాష్ట్ర నాయకులు బోసుపల్లి ప్రతాప్

**ఇబ్రహీంపట్నం, వెలుతురు ఏప్రిల్ 5:**



అణగారిన వర్గాల గొంతుకగా డాక్టర్ బాబు బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి నిరంతర స్ఫూర్తి కేంద్రమని బీజేపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు బొసుపల్లి ప్రతాప్ అన్నారు.భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి పురస్కరించుకొని ఇబ్రహీంపట్నం మండలం దండు మైలారంలో ఆయన విగ్రహనికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఇబ్రహీంపట్నం మండలం బీజేపీ అధ్యక్షులు గోదాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పోరెడ్డి అర్జున్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ సామాజిక సమానత్వం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన యోధుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అంటూ కొనియాడారు. భారతదేశంలో వలసవాదానికి, సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న స్వాతంత్ర్యోద్యమ పోరాటంతో పాటు కుల నిర్మూలన, సామాజిక సంస్కరణ ఉద్యమాల్లో కీలకంగా పని చేసిన వ్యక్తి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరం తో పాటు భవిష్యత్ తరాలకు స్ఫూర్తి దాయకం అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నిట్టు శ్రీశైలం, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బూర దిలీప్ గౌడ్, మాజీ మండల అధ్యక్షులు దండే శ్రీశైలం, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు రమేష్ చారీ, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు గుండ్ల బాలశివుడు గౌడ్ నాయకులు మేకల సత్యనారాయణ, విటల్ రెడ్డి, సాయికుమార్, చింతల నర్సింహా, డైనర్రా అయ్యప్ప రెడ్డి గారు బూత్ అధ్యక్షులు జంగం వెంకట్ రెడ్డి,చింతల కృష్ణ, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇమాంపూర్ లో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన సత్యనారాయణ గౌడ్




**వెలుతురు తూప్రాన్, ఇమాంపూర్, ఏప్రిల్, 5:**
తూప్రాన్ మండలం ఇమాంపూర్ లో శనివారం ఉదయం ఆ గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ బక్క సత్యనారాయణ గౌడ్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇమాంపూర్ గ్రామ నాయకులు బక్క నవీన్ గౌడ్, యాదగిరి, వడ్ల శ్రీనివాస్, అల్లాడి రాములు, మన్నె ముత్యాలు, వడ్ల భూమలింగం, ఎం.కృష్ణ, ఎం.జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## యంజాల్ కూడలి లో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**తూర్కయంజాల్ వెలుతురు ఏప్రిల్ 05:**
స్థానిక అంబేద్కర్ మరియు జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో బాబు జగ్జీవన్ రామ్ గారి 117వ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి కొత్త కురుమ శివకుమార్ మరియు బిజెపి రాష్ట్ర నాయకులు బచ్చిగళ్ళరమేష్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశ మాజీ ఉపప్రధాని,ఈ దేశంలో దళిత బహుజనులకు హక్కులు కావాలని చట్ట సభలలో తన వాణిని వినిపించి, ఎన్నో లేబర్ చట్టాల రూపకల్పనలో కీలక పాత్ర వహించిన నాయకులు బాబు జగ్జీవన్ రామ్ గారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కొత్తకుర్మమంగమ్మ అంబేద్కర్ యువజన సంఘ నాయకులు గుడ్ల శ్రీనివాస్ కొమ్మని దర్శన్ జగ్జీవన్ రామ్ కమిటీ నాయకులు శ్రీధర్, మెతరి శంకర్, చెక్క సుధాకర్ బిఎస్పి నాయకులు పట్నం రమేష్ కుర్మ లపంగి రాజు, యూత్ కాంగ్రెస్ నాయకులు గుడ్ల అర్జున్ మరియు జేఏసీ నాయకులు కొండ్రు పురుషోత్తం వద్దిగల్ల బాబు మేతరి కుమార్, గుడ్ల తిరుమలేశ్, మేతరి సత్తయ్య, మెతరి ప్రభాకర్, చెక్క రంజిత్ కుమార్, మల్లెల బాల కిషన్, మల్లెల రఘు, మెతరి అర్జున్, మెతరి సాయి కుమార్ గారు, కొమ్మని వంశి, ఏర్పుల రవి, కంతి సుధాకర్ పాల్గొన్నారు

# ఇంటర్ పేపర్ కరెక్షన్స్ లో కీలక మార్పులు

**హైదరాబాద్, ఏప్రిల్ 5, ( వెలుతురు)**



తెలంగాణలో ఇంటర్ ఫలితాల్లో ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ఇంటర్మీడియట్ బోర్డు జాగ్రత్తలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా జవాబుపత్రాల మూల్యాంకనంలో ఈసారి ముందస్తు పునఃపరిశీలన చేయాలని బోర్డు నిర్ణయించింది. సాధారణంగా ఇంటర్ ఫలితాలు వెలువడిన తర్వాత మార్కులు సరిగా రాలేదని, లెక్చరర్లు చేసిన తప్పిదం వల్లే తాము ఫెయిల్ అయ్యామని విద్యార్థులు ఆరోపిస్తుంటారు. ఈ నేపథ్యంలో 35 మార్కులు రాని విద్యార్థులకు సంబంధించి జవాబుపత్రాలను చీఫ్ ఎగ్జామినర్, సబ్జెక్టు నిపుణులతో క్షుణ్నంగా పునఃపరిశీలన చేయించనున్నట్లు బోర్డు వర్గాలు తెలిపాయి. దీంతో విద్యార్థులకు అన్యాయం జరగకుండా ఉంటుందని వారంటున్నారు. ఏప్రిల్ 10 నాటికి ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థుల జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తికానుంది. ఫలితాలను ఏప్రిల్ చివరి వారంలోగా వెల్లడించేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.తెలంగాణలో ఇంటర్ ప్రధాన పరీక్షలు మార్చి 20తో ముగిసిన సంగతి తెలిసిందే. అయితే బ్రిడ్జ్ కోర్సు, అన్ని సబ్జెక్టుల పరీక్షలు మార్చి 25తో పూర్తయ్యాయి. ఇప్పటికే ప్రధాన సబ్జెక్టులకు సంబంధించి జవాబుపత్రాల మూల్యాంకన ప్రక్రియ కూడా ప్రారంభమైంది. పరీక్షల మొదట్లో ప్రశ్నపత్రాల్లో చిన్నచిన్న తప్పులు దొర్లినా... ఆ తర్వాత అన్ని సబ్జెక్టుల పరీక్షలు సజావుగా జరిగాయి. పరీక్షల ఫలితాలను ఏప్రిల్ నెలాఖరులోపు విడుదల చేయాలని ఇంటర్ బోర్డు భావిస్తోంది.రాష్ట్రంలో అగ్రికల్చర్, ఫార్మ, ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించిన 'టీజీఎప్‌సెట్-2025' పరీక్షలు ఏప్రిల్ 29 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ఆ పరీక్షల ప్రారంభానికి కనీసం రెండు మూడు రోజుల ముందుగా... అంటే ఏప్రిల్ నాలుగో వారంలో ఫలితాలు విడుదల చేయాలని ఇంటర్ లక్ష్యంగా పనిచేస్తోంది.గతేడాది మార్చి 19 నాటికి ఇంటర్ పరీక్షలు పూర్తికాగా.. ఏప్రిల్ 24న ఫలితాలు విడుదల చేశారు. ఈసారి కూడా దాదాపు అదే తేదీలో ఫలితాలు వెలువడే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 9.80 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు.

మూల్యాంకనం సాగుతోందిలా..

ఇంటర్ పత్రాల మూల్యాంకనం కోసం అధికారులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఎలాంటి లోపాలు లేకుండా మూల్యాంకనం ప్రక్రియ చేపట్టనున్నారు. మార్కుల వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన తర్వాత.. ఫలితాలను విడుదల చేయనున్నారు. తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 19 స్పాట్ వ్యాల్యుయేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. దాదాపు 14 వేలమంది సుమారు 60 లక్షల జవాబుపత్రాలను దిద్దాల్సి ఉంటుంది.

సమాధాన పత్రాలను పలు స్థాయిల్లో పరిశీలిస్తారు. ఆ తర్వాతే మార్కులను ఖరారు చేస్తారు. రోజుకు ఒక్కో అధ్యాపకుడు 40 సమాధాన పత్రాలను మాత్రమే మూల్యాంకనం చేయాల్సి ఉంటుంది. వారిని అసిస్టెంట్ ఎగ్జామినర్ అంటారు.

పరీక్షలో ఇచ్చిన ప్రశ్నలకు తగిన సమాధానాలను నిపుణులు మూల్యాంకన ప్రక్రియ కోసం పంపుతారు. వీటి ఆధారంగా అసిస్టెంట్ ఎగ్జామినర్ జవాబుపత్రాలను పరిశీలించి మార్కులు వేస్తారు. కొన్ని పరిమితుల మేరకు విచక్షణాధికారంతో మార్కులు వేయవచ్చు. తర్వాత ఆ జవాబుపత్రం చీఫ్ ఎగ్జామినర్‌కు వెళ్తుంది. వారు మార్కులను, మూల్యాంకన తీరును పరిశీలిస్తారు.

తర్వాతి దశలో జవాబుపత్రం సబ్జెక్టు నిపుణుల వద్దకు వెళుతుంది. ఎక్కడైనా పొరపాటు ఉంటే నిపుణులు సరిచేస్తారు. ప్రతీ ప్రక్రియ, ప్రతీ మార్పును చీఫ్ ఎగ్జామినర్ రికార్డు చేస్తారు. ఇన్ని దశలు దాటిన తర్వాత మార్కులు బోర్డుకు వెళతాయి. మూల్యాంకన సమయంలో ఇచ్చిన కోడ్‌ను ఇంటర్ బోర్డ్‌లో డీకోడ్ చేస్తారు. ఆ విద్యార్థి మార్కులను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. సాఫ్ట్‌వేర్‌పై ట్రయల్ రన్ చేస్తారు. కొందరు విద్యార్థుల మార్కులను నమోదు చేసి.. సాంకేతిక లోపాలేమైనా ఉన్నాయా.. అని మానవ వనరుల ద్వారా పరిశీలిస్తారు. ఇలా మొత్తం 4 రౌండ్లు ట్రయల్ జరుపుతారు. ఎలాంటి సమస్య లేకపోతే.. తుది దశ ఫలితాలను నమోదు చేస్తారు.

జవాబుపత్రాల మూల్యాంకనం ఇవాళ ప్రారంభమై నెల రోజుల పాటు కొనసాగుతుంది. మే మొదటి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది. మూల్యాంకనం ప్రక్రియను ఈసారి ఆధునిక పద్ధతుల్లో చేపట్టబోతున్నారు. హైదరాబాద్‌లోని ఇంటర్ బోర్డ్ కార్యాలయానికి ప్రతీ కేంద్రాన్ని అనుసంధానం చేస్తున్నారు.

ఈసారి ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ విధానాన్ని అందుబాటులోకి తెచ్చారు. మూల్యాంకనం చేసే అధ్యాపకులు ఏ సమయంలో వస్తున్నారు.. ఎప్పుడు కేంద్రం నుంచి వెళుతున్నారనే వివరాలను రికార్డు చేస్తారు.

ఎలాంటి ఆరోపణలు, ఫిర్యాదులు లేని అధ్యాపకులనే మూల్యాంకనం కోసం ఎంపిక చేయాలని.. జిల్లా అధికారులకు తెలంగాణ ఇంటర్ బోర్డ్ ఆదేశాలిచ్చింది.

ఫస్ట్, సెకెండ్ ఇయర్ కలిపి మొత్తం 9లక్షల 96వేల 971 మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు. వీరందరి అన్ని సబ్జెక్టులు కలిపి సుమారు 60 లక్షల సమాధాన పత్రాలను మూల్యాంకనం చేయాల్సిఉంది.

స్పాట్ వ్యాల్యుయేషన్ జరిగే 19 కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. శాస్త్రీయ పద్ధతిలో ఈసారి మూల్యాంకనం ఉండబోతోంది. ఎలాంటి సాంకేతిక లోపాలు లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

# బీజేపీ, కాంగ్రెస్ చీకటి ఒప్పందాలు

- ఎల్బీనగర్ నియోజకవర్గంలో ప్రోటోకాల్‌కు తిలోదకాలు : దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి



**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):**
ఆరు నెలలు అమెరికాలో ఆరు నెలలు భారత్‌లో ఉంటూ కాంగ్రెస్ పార్టీలో తన ఉనికిని కాపాడుకునేందుకు రాజకీయాలు చేయడం మధుయాష్కీకి పరిపాటిగా మారిందని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి విమర్శించారు. ఎల్బీనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మధుయాష్కీ తీరును సుధీర్‌రెడ్డి ఎండగట్టారు. ఎల్బీనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్, బీజేపీల చీకటి పొత్తుతోనే ప్రోటోకాల్ రగడ సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మధుయాష్కీ అవగాహన లేమితో బీజేపీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులను తప్పుదోవపట్టించి రాజకీయాలు చేస్తున్నాడని మండిపడ్డారు. సంవత్సర కాలంగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభించకుండా అటు అధికారులను, జిల్లా ఇన్‌చార్జి మంత్రిని తప్పుదోవపట్టించే విధంగా వ్యవహరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసేలా మధుయాష్కీ వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. ఎన్నడూ లేని విధంగా బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు కలిసి బీఆర్ఎస్‌ని విమర్శిస్తున్నారన్నారు. కనీస అవగాహన లేకుండా బీజేపీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ నేతలు కలిసి ప్రజలను తప్పుదోవ పట్టించేలా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో మూడవస్థానంలో నిలిపి ప్రజలు బుద్ధి చెప్పినా మధుయాష్కీ చిల్లర రాజకీయాలు మానుకోవడం లేదని మండిపడ్డారు. మధుయాష్కీ తనపై వ్యక్తిగత దూషణలకు దిగడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రాజకీయాలలో హుందాతనం చాలా అవసరమన్నారు. రెండుసార్లు ఎంపీగా పనిచేసిన వ్యక్తి ఈ విధంగా ప్రవర్తించడం తగునా అని అన్నారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాతానాయక్ వ్యవహారం కోర్టు పరిధిలో ఉన్నదని కావునా తానేమి మాట్లాడనని ఆయన చెప్పారు. కోర్టుతీర్పు అనంతరం ఆ అంశంపై మాట్లాడుతానన్నారు.

# ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు మిస్సింగ్




**హైదరాబాద్, ఏప్రిల్5( వెలుతురు):**
సికింద్రాబాద్‌లోని బోయిన్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు వ్యక్తులు అదృశ్యమయ్యారు. ఈ ఘటన స్థానికంగా సంచలనంగా మారింది. న్యూ బోయిన్‌పల్లి ఏడుగుళ్ల సమీపంలో నివాసం ఉండే మహేశ్, ఉమా దంపతులుగా తెలుస్తోంది. వారి ముగ్గురు పిల్లలతోపాటు సంధ్యా అనే మరో కుటుంబ సభ్యురాలు కూడా కనిపించకుండా పోయారు. స్థానిక నీటి సరఫరా కేంద్రంలో ఆపరేటర్‌గా మహేష్ పనిచేస్తున్నాడు. గురువారం మహేష్ ఇంటికి సంధ్యా వెళ్లింది. సంధ్యాతో పాటు అదే రోజు బయటకు వెళ్లి మహేష్, భార్య పిల్లలు తిరిగిరాలేదు. ఇంటి యజమాని సమాచారంతో పోలీసులకు మహేష్ బావ భిక్షపతి ఫిర్యాదు చేశాడు. భిక్షపతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారు అదృశ్యమైనట్లు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఆరుగురు ఆటో బుక్ చేసుకుని బోయిన్‌పల్లి నుంచి ఎంజీబీఎస్ స్టేషన్‌కు వెళ్లినట్లు పోలీసులు గుర్తించారు. అక్కడి నుంచి ఎటు వెళ్లారనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. సీసీ కెమెరాల ఆధారంగా ఆరుగురి ఆచూకీ తెలుసుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పోలీసులు విచారణ చేస్తున్నారు. వీరి మిస్సింగ్ సికింద్రాబాద్‌లో మిస్టరీగా మారింది.

# క్రికెట్ ఆడుతూ కూప్పకూలిన విద్యార్థి

- మేడ్చల్ సీఎంఆర్ కాలేజ్‌లో ఘటన

**ఖమ్మం, ఏప్రిల్5( వెలుతురు):**
"హార్ట్ ఎటాక్" ఒకప్పుడు వయస్సు మళ్లిన వారికే ఎక్కువగా వచ్చేది..కానీ ఇటీవల కాలంలో వయస్సుతో సంబంధం లేకుండా..పిల్లల నుంచి పెద్దల వరకు హార్ట్ ఎటాక్ కారణంగా ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలా హార్ట్ ఎటాక్‌తో ప్రాణాలు కోల్పోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతూనే ఉంది. జిమ్‌లో వర్కౌట్ చేస్తూ పడిపోవడం, పెళ్లి భరత్‌లో డ్యాన్సులు చేస్తూ గుండెపోటుతో ప్రాణాలు వదలడం వంటి ఘటనలు మనం చాలానే చూస్తున్నాం. అప్పటి వరకు అందరితో సరదాగా నవ్వుతూ గడిపిన వారు క్షణాల్లో నేల కూలి ప్రాణాలు వదిలేస్తున్నారు. ఇలాంటి ఘటనే తాజాగా మేడ్చల్ జిల్లాలోని కండ్లకోయలో ఉన్న సీఎంఆర్ కాలేజ్‌లో చోటుచేసుకుంది. సీఎంఆర్ కాలేజ్‌లో బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఓ స్టూడెంట్ క్రికెట్ ఆడుతూ గుండె పోటుతో గ్రౌండ్‌లోనే కుప్పకూలి ప్రాణాలు వదిలాడు. ఖమ్మం జిల్లాకు చెందిన వినయ్.. మేడ్చల్ జిల్లా కండ్లకోయలోని సీఎంఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫైనల్ ఇయర్ చదువుతున్నాడు. అయితే క్రికెట్ ఆడుదామని స్నేహితులతో కలిసి కాలేజీ గ్రౌండ్‌కు వెళ్లారు. అందరూ కలిసి సంతోషంగా క్రికెట్ ఆడుతూ ఉన్నారు. అయితే గ్రౌండ్‌లో ఫీల్డింగ్ చేస్తున్న వినయ్.. ఒక్కసారిగా ఛాతీలో నొప్పితో కుప్పకూలిపోయాడు. వెంటనే గ్రౌండ్‌లో ఉన్న స్నేహితులంతా వినయ్ దగ్గరకు వచ్చారు. వినయ్‌కు సీపీఆర్ చేశారు. అయినా ఎలాంటి ఫలితం లేకపోవడంతో.. వినయ్‌ను సమీపంలోని ఓ ప్రైవేటు హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. వినయ్‌ను పరీక్షించిన వైద్యులు అప్పటికే చనిపోయినట్టు నిర్ధారించారు. అప్పటిదాకా సరదాగా తమతో కిక్రెట్ ఆడిన ఫ్రెండ్ కళ్లముందే ప్రాణాలు కోల్పోవడంతో స్నేహితులు కన్నీటి పర్యంతమయ్యారు. క్రికెట్ ఆడుదామని వచ్చి..స్నేహితుడి చావు చూడాల్సి వచ్చిందేనని ఆవేదన వ్యక్తం చేశారు.



# ప్రజల మనస్సులు గెలుచుకున్న జగ్జీవన్‌రామ్ : పురందేశ్వరీ



**అమరావతి, ఏప్రిల్5( వెలుతురు):**
ముప్పై ఏళ్లుగా ఆయన మంత్రిగా పని చేస్తూ ప్రజలకు సేవలు అందించారని బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ఇప్పుడు ఉన్న పీడీఎస్ వ్యవస్థను జగజ్జీవన్ రామ్ ప్రారంభించారని గుర్తుచేశారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో మాజీ ఉప ప్రధాని జగజ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి బీజేపీ ఏపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి, మధుకర్, షేక్ బాజీ, ఇతర నేతలు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడారు. జగజ్జీవన్ రామ్ బాల్యం నుంచి ఎన్నో పోరాటాలు చేశారని అన్నారు. పాఠశాల స్థాయిలోనే వివక్షను ఎదుర్కొని అవమానాలకు గురయ్యారని చెప్పారు. కులాల వారీగా సమాజాన్ని విభజించడం సరికాదని బాల్యంలోనే చైతన్యాన్ని నిరూపించుకున్నారని అన్నారు. మతపరమైన అంశాల్లో ఎక్కడా మార్పులు చేయలేదు.. తల దూర్చలేదని తేల్చిచెప్పారు. భక్తుల కోసం ఇచ్చిన భూములను సరిగా వినియోగిస్తున్నారా లేదా అనేది సరి చేయడానికి మార్పులు చేశారన్నారు. 2013 సంవత్సరంలో ఎన్నికలకు కొన్ని నెలలు ముందు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం వక్ఫ్ యాక్ట్‌ను సవరణ చేశారని అన్నారు. మైనార్టీ బోర్డును డైల్యూట్ చేసి.. కావాల్సిన వారు బోర్డులు పెట్టుకోవచ్చని మైనార్టీల్లో విభజన తెచ్చారన్నారు. 2013లో యూపీఏ ప్రభుత్వం ఆనాడు ఓటు బ్యాంకు రాజకీయాలు చేసిందని విమర్శించారు.కళాశాల స్థాయిలో కూడా ఏదోక పోరాటం చేస్తూనే ఉన్నారని తెలిపారు. 40 ఏళ్ల పాటు పార్లమెంటేరియన్‌గా ఉండటం చాలా గొప్ప విషయమని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పారు. 1977లో కాంగ్రెస్ నుంచి బయటకు వచ్చి జనతాలో చేరారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. దేశానికి ఆయన అందించిన సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. మన సైనికులను హతమారుస్తున్న సమయంలో పొరుగు దేశంలోకి వెళ్లి ఉగ్రవాద సంస్థలను హతమార్చారని అన్నారు. జమ్ము కాశ్మీర్ భారతదేశంలో అంతర్ భాగం అని చెప్పారని గుర్తుచేశారు. శరణార్థులుగా వచ్చిన వారికి సిటిజన్ షిప్ ఇచ్చి ఆశ్రయం కల్పించారని ఉద్ఘాటించారు. 500 సంవత్సరాల బారతీయుల కల రామమందిరం నిర్మాణాన్ని నిజం చేశారని తెలిపారు. ట్రిపుల్ తలాక్‌ను తొలగించి ముస్లిం మహిళలకు స్వేచ్ఛను ఇచ్చారని చెప్పారు. మోదీ సారథ్యంలో ఎన్డీఏ కూటమి అసాధ్యాలను సుసాధ్యం చేసిందని అన్నారు. వక్ఫ్ సవరణ చట్టం బిల్లును కూడా లోక్ సభ, రాజ్యసభల్లో ఆమోదించారని తెలిపారు. ముస్లింల గురించి అందరూ మాట్లాడటమే తప్ప.. వారి క్షేమం కోసం చేసిన ఘనత మోదీదేదని.. అయితే రాష్ట్రపతి ఈ బిల్లును త్వరలో ఆమోదిస్తారని భావిస్తున్నామని అన్నారు. చట్ట రూపంలో అమల్లోకి వచ్చాక.. ఫలితాలను అందరూ చూస్తారని తెలిపారు. సరైన చర్చ జరగకుండా ఈ చట్టం చేశారని సోనియా తమపై అపవాదు వేశారని దగ్గుబాటి పురందేశ్వరి చెప్పుకొచ్చారు. ధార్మిక కార్యక్రమాలకు ఎవరైనా భూమి ఇస్తే అది వక్ఫ్ ఆస్తులు అవుతాయని దగ్గుబాటి పురందేశ్వరి స్పష్టం చేశారు. ఇచ్చిన భూములను ఉద్దేశించిన కార్యక్రమానికి నిర్వహిస్తున్నారా లేదా అని పరిశీలించడానికి వక్ఫ్ బోర్డు వచ్చిందని తెలిపారు. వక్ఫ్ బోర్డు నిర్వహించే బాధ్యతల్లో ఇంకా సమర్థవతంగా చేయడానికి మార్పులు చేశారని అన్నారు. ఎన్డీఏ కూటమి కేంద్రంలో ఎస్సీ కులాల అభ్యున్నతి కోసం చాలా కార్యక్రమాలు చేస్తూ వస్తున్నారని తెలిపారు. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద మహిళల పేరుతో ఇళ్లు కేటాయిస్తున్నారని చెప్పారు. చదువుల్లో ముందుకు వెళ్లేలా ఎస్సీ, ఎస్టీ కులాల వారికి స్కాలర్ షిప్‌లు అందిస్తున్నారని అన్నారు. స్టార్ట్ అప్ ఇండియా, స్టాండప్ ఇండియా కార్యక్రమాలను ప్రధానమంత్రి నరంద్ర మోదీ తీసుకు వచ్చారని తెలిపారు. యువతను పారిశ్రామిక వేత్తలకు తీర్చిదిద్ది, పది మందికి ఉపాధి కల్పించేలా చేశారని అన్నారు. డి.ఐ.సి.సి.ఐ (డిక్కీ) అనే పారిశ్రామిక సంస్థను దళితుల అభ్యున్నతి కోసం అమల్లోకి తీసుకు వచ్చారని చెప్పారు. బాబూ జగజ్జీవన్ రామ్ సేవలను ఆదర్శంగా తీసుకుని మోదీ అనేక పథకాలను అమల్లోకి తెచ్చారని దగ్గుబాటి పురందేశ్వరి తెలిపారు. అసాధ్యాన్ని సుసాధ్యాన్ని చేసే నాయకత్వం బీజేపీకి ఉందని ప్రజలకు సగర్వంగా చెబుతున్నానని దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు.వక్ఫ్ భూమిగా పరిగణిస్తే.. ఇక దానిని ఎవరూ ప్రశ్నించడానికి లేదు.. వక్ఫ్ ఆస్తిగా తీసుకోవడమేనని స్పష్టం చేశారు. దేశ వ్యాప్తంగా తొమ్మిదన్నర లక్షల ఎకరాల భూమి వక్ఫ్ కింద ఉందని దగ్గుబాటి పురందేశ్వరి గుర్తుచేశారు.

# పీఠాపురం నియోజకవర్గంలో వేడెక్కిన వాతావరణం

- టీడీపీ, జనసేన కార్యకర్తల పోటాపోటీ నినాదాలు
- ఒకనొక సమయంలో నాగబాబును అడ్డగించిన టీడీపీ కార్యకర్తలు



**అమరావతి, ఏప్రిల్5( వెలుతురు):**
పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు పర్యటనలో టీడీపీ, జనసేన కార్యకర్తలు పోటాపోటీ బల ప్రదర్శనతో వాతావరణం వేడెక్కింది. ఎమ్మెల్సీ నాగబాబు పర్యటనను టీడీపీ కార్యకర్తలు అడుగడుగునా అడ్డుకుంటున్నారు. కుమారపురంలో సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమానికి నాగబాబు వెళ్లగా.. టీడీపీ కార్యకర్తలు జైవర్మ, జై టీడీపీ అంటూ నినాదాలు చేశారు. దానికి ప్రతిగా జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ జనసేన కార్యకర్తలు ప్రతి నినాదాలు చేశారు. అంతేకాకుండా ఒకరునొకరు నెట్టుకున్న పరిస్థితి. అయితే నాగబాబు చేస్తున్న ప్రారంభోత్సవాలకు టీడీపీ ఇన్‌ఛార్జ్ వర్మకు ఆహ్వానం లేకపోవడంతో ఈ రగడ చెలరేగినట్లు తెలుస్తోంది. గడిచిన రెండు రోజులుగా కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో జనసేన, టీడీపీ పార్టీలు పోటాపోటీగా నినాదాలు చేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్సీగా నాగబాబు పదవీ బాధ్యతలు చేపట్టాక శుక్రవారం తొలిసారి పిఠాపురం నియోజకవర్గంలో ఎమ్మెల్సీ హోదాలో పర్యటించారు. అందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈ క్రమంలో కార్యక్రమానికి హాజరైన టీడీపీ కార్యకర్తలు జై వర్మ అంటూ నినాదాలు చేశారు. దీంతో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలందరూ జై పవన్ అంటూ నినాదాలు చేశారు. ఇరుపార్టీలు తమ నేత గురించి పొగుడుతూ నినాదాలు చేయడంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. అయితే రెండో రోజు పర్యటనలో భాగంగా ఈరోజు పిఠాపురంలో సీసీ రోడ్ల శంకుస్థాపనకు భారీ బందోబస్తుతో నాగాబాబు రాగా.. అదే సమయంలో అక్కడే ఉన్న జనసేన కార్యకర్తలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ఇరువురు కూడా నినాదాలు చేశారు. జై వర్మ అంటూ టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేయగా.. జై పవన్ అంటూ జనసేన కార్యకర్తలు పోటాపోటీగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో జనసేన కార్యకర్తలు కొందరు టీడీపీ శ్రేణుల దగ్గరగా వచ్చి నినాదాలు చేయడంతో ఇరు వర్గాల మధ్య తోపులాట చోటు చేసుకుంది. ఎమ్మెల్సీగా నాగబాబు పిఠాపురంలో వచ్చిన సందర్భంలో టీడీపీ ఇన్‌చార్జ్ వర్మను ఆహ్వానించలేదని టీడీపీ శ్రేణులు తీవ్ర స్థాయిలో మండిపడుతున్నారు. అంతేకాకుండా ఇటీవల జరిగిన జనసేన ప్లీనరీ సమావేశంలో నాగబాబు చేసిన వ్యాఖ్యలు కొంత కలకలం సృష్టించాయి. పిఠాపురంలో పవన్ గెలుపుకు తానే కారణమని ఎవరైనా అనుకుంటే వారి ఖర్మ అంటూ నాగబాబు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో పెను దుమారాన్ని రేపాయి. మరీ దీనిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

# హైదరాబాద్ లో బీజేపీ వర్సెస్ ఎంఐఎం

## క్రాస్ ఓటింగ్ పైపూ ఆశలు



**హైదరాబాద్, ఏప్రిల్ 5 ( వెలుతురు)**
హైదరాబాద్ స్థానిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోలింగ్ అనివార్యమైంది. ఇప్పటి వరకు ఎం ఐ ఎం, కాంగ్రెస్ అవగాహనతో ఎమ్మెల్సీ సీటు ను ఎంఐఎం ఏకగ్రీవంగా ఎగురేసుకుపోతుందని భావించిన రాజకీయ వర్గాలు ఇప్పుడు బి జెపి కూడా పోటీలో నిలవడంతో గెలుపు ఎవరిదనేది ప్రధానంగా చర్చ మొదలైంది. హైదరాబాద్‌లో స్థానిక సంస్థ కేటగిరీ ఎమ్మెల్సీలో బిజెపికిగానీ, బిఆర్ఎస్‌కు గానీ పూర్తిస్థాయిలో బలం లేదు. దీంతో వీరు పోటీలో నిలవరనేది ప్రచారం జోరుగా సాగింది. కాంగ్రెస్, ఎంఐఎంలు అవగాహనతో ఎమ్మెల్సీని మరోమారు ఎంఐఎంకు దక్కుతుందని భావిస్తూ వస్తున్నారు.అయితే, నామినేషన్లకు చివరి రోజు న బిజెపి నామినేషన్ దాఖలు చేయడంతో ఓటింగ్ తప్పనిసరిగా మారింది. ప్రస్తుతం స్థా నిక సంస్థల కేటగిరి ఎమ్మెల్సీ ఎన్నికల్లో స్థానిక సంస్థలు జిహెచ్‌ఎంసి, సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డులు ఉన్నాయి. కంటోన్మెంట్ బో ర్డుకు ఎన్నికలు జరగనందున సభ్యులెవ్వరూ లేరు. ఇక జిహెచ్‌ఎంసిలో హైదరాబాద్ జిల్లా పరిధిలోకి వచ్చే కార్పొరేటర్లు, ఎక్స్‌అఫిషియో సభ్యులు ఓటర్లుగా ఉన్నారు. ఇందులో బిజె పి, బిఆర్ఎస్‌లకు ఎంఐఎం పార్టీకన్నా తక్కువగా ఓట్లు ఉన్నాయి. హైదరాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి ఒక్క కార్పొరేటర్ కూడా లే రు. ఇక ఎక్స్‌అఫిషియో సభ్యుడిగా రాజ్యసభ కు ప్రాతినిథ్యం వహిస్తున్న ఒక్క ఎంపీ ఉన్నా రు.దీంతో కాంగ్రెస్ పార్టీ పోటీలో లేదు. లోకల్ బాడీ కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికలు రసవత్తరంగా మారనున్నాయి. ఈ సీటును గెలుచుకునేందుకు బీజెపి రంగంలోకి దిగినట్టు చర్చ మొదలైంది. ఈ ఎన్నిక నేపథ్యంలో బీఆర్ఎస్, బీజెపిలు అంతర్గతంగా చర్చించుకున్నాకనే బీజెపి పోటీలోకి వచ్చినట్టు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. బీఆర్ఎస్‌కు హైదరాబాద్ జిల్లాలో కార్పొరేటర్లు 20 మంది, 11 మంది ఎక్స్ అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 31మంది ఉన్నారు. బీజెపి నుంచి 20 మంది కార్పోరేటర్లు, 6 మంది ఎక్స్‌అఫిషియో సభ్యులు మొత్తం ఓటర్లు 26 మంది బలం ఉంది. ఎంఐఎం పార్టీకి కార్పొరేటర్లు 41 మంది, ఎక్స్‌అఫిషియో సభ్యులుగా 7 మంది ఎమ్మెల్యేలు, ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ మొత్తం ఓటర్లు 50 మంది ఉన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఎక్స్ అఫిషియో సభ్యులు 5 మంది ఓటర్లు ఉన్నారు. ఈ నేపథ్యంలో ఓటింగ్ జరిగితే ఎంఐఎం గెలవడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, బీజెపి పోటీకి దిగడంతో ఒక్కసారిగా రాజకీయ సమీకరణలు మారాయి. మొత్తం ఓటర్లుగా 112 మంది ఉండగా ఇందులో కార్పొరేటర్లు 81 మంది, ఎక్స్ అఫిషియో సభ్యులు 31 మంది ఉన్నారు. అభ్యర్థి గెలవాలంటే 57 ఓట్లు రావాల్సి ఉంది. ఇటు ఎంఐఎంకు 50 మంది ఉండగా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు 6 మంది ఉండటంతో ఈ రెండు పార్టీలు ఈపాటికే అవగాహనతో ఉన్నట్టు ప్రచారంలో ఉంది. కాంగ్రెస్, ఐఎంఎంలు కలిస్తే 56 ఓట్లు, బీజెపి బీఆర్ఎస్‌లు కలిస్తే 56 ఓట్లు రావడం ఖాయంగా కనిపిస్తుంది. అయితే, కొందరు కార్పొరేటర్లు బీఆర్ఎస్, బీజెపిల నుంచి కాంగ్రెస్‌లోకి చేరిన విషయం తెలిసిందే.ఎమ్మెల్యే కేటగిరీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 8 మంది ఎమ్మెల్యేలు ఉన్న బీజెపి పోటీకి దిగలేదు. కానీ, ఇప్పుడు స్థానిక సంస్థల కోటాలోని ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలవాలంటే 57 ఓట్లు కావాల్సి ఉండగా.. 25 మంది ఓటర్లున్న బీజెపి పోటీలోకి దిగడం రాజకీయ వర్గాలను కాస్తంత ఆలోచనల్లోకి నెట్టేసింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో బీజెపి చర్చించిన అనంతరమే బీజెపి పోటీలోకి వచ్చినట్టు, ఈ రెండు పార్టీల ఓట్లను లెక్కించుకుని మరీ రంగంలోకి చేరినట్టు తెలుస్తుంది. ఈ రెండు పార్టీలు కలిస్తే ఓట్లు 56గానూ ఉన్నాయి. అయితే, ఆ రెండు, ఈరెండు పార్టీల బలాబలాలు మాత్రం సమంగా కనిపిస్తున్నాయి. ఏ పార్టీ ఓట్లు క్రాస్ జరుగుతాయనేది ఆసక్తికరంగా మారింది.ప్రతిష్టాత్మకంగా మారిన ఎమ్మెల్సీ ఎన్నికలో ఇరు పార్టీలకు క్రాస్ ఓటింగ్ బెంగపట్టుకుంది. పార్టీ విప్ జారీచేసినా.. సభ్యులు ఎవరికి ఓటు వేస్తారనేది సందేహాన్ని రేకెత్తిస్తుంది. వరీ మీర్జా రియాజ్ ఉల్ అసన్? మీర్జా రియాజ్ ఉల్ అసన్ 2019లోనే ఎమ్మెల్సీ ఎన్నికయ్యారు. కానీ ఆ పదవి 2023తోనే ముగిసింది. అందుకే ఇప్పుడు మరో ఛాన్స్ ఇస్తున్నారు. ఆయన 2009లో నూర్ ఖాన్ బజార్, 2016లో డబీర్‌పురా కార్పొరేటర్‌గా విజయం సాధించారు. ఎవరీ గౌతమ్‌రావు? ఆయన్ని రాజాసింగ్ ఎందుకు వ్యతిరేకిస్తున్నారు? బీజేపీ తరపున పోటీ చేస్తున్న గౌతమ్‌రావు హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడిగా పని చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి పార్టీ సిద్ధాంతలకు కట్టుబడి పని చేస్తున్నారు. ఆయన పనిచేశారు. అభ్యర్థిగా గౌతమ్ రావును ప్రకటించడంపై ఎమ్మెల్యే రాజాసింగ్ మండిపడుతున్నారు. కిషన్ రెడ్డిని టార్గెట్ చేసుకొని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయన పార్లమెంట్ నియోజకవర్గానికే పదవులు ఇస్తున్నారని మిగతా బీజేపీ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గులాంగిరీ చేసేవాళ్లకే పదవులు కట్టబెడుతున్నారని అసంతృప్తి వ్యక్తంచేశారు. నెల రోజుల క్రితమే బీజేపీ తీన్ మార్ నెల రోజుల క్రితం జరిగిన మూడు ఎమ్మెల్సీ ఎన్నికల్లో నేరుగా రెండింటిని కైవశం చేసుకున్న బీజేపీ మరో స్థానంలో మద్దతుదారుణ్ని గెలిపించుకుంది. ఉమ్మడి కరీంనగర్– ఆదిలాబాద్– నిజామాబాద్– మెదక్ జిల్లాల పట్టభద్రుల, టీచర్స్ ఎమ్మెల్సీ సీట్లను బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. బిజెపి నేతలు మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డి ఈ రెండు స్థానాల్లో ఘన విజయం సాధించారు. ఉమ్మడి వరంగల్– నల్గొండ– ఖమ్మం టీచర్ నియోజకవర్గంలో బీజేపీ మద్దతు పలికిన పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి ఎంగిలి శ్రీపాల్ రెడ్డి కూడా గెలుపొందదారు.

# వెకేషన్‌లో ఎంజాయ్ చేస్తున్న ఫొటోలు షేర్ చేసిన నేషనల్ క్రష్

అందాల ముద్దుగుమ్మ రష్మిక గురించి ఎంత చెప్పినా తక్కువే. ఛలో సినిమాతో టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ తర్వాత వరస సినిమాలతో ఫుల్ బిజీ అయిపోయింది. గీతా గోవిందం సినిమాతో మంచి క్రేజ్ సంపాదించుకొని, వరసగా స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్ కొట్టేసింది. ముఖ్యంగా పుష్ప సినిమాతో పాన్ ఇండియా లెవల్?లో మంచి క్రేజ్ సొంతం చేసుకుంది. దీంతో ఈ అమ్మడుకు విపరీతంగా ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగిపోయింది. పుష్ప, పుష్ప 2, యానిమల్, ఛావా ఇలా ఈ అమ్మడు చేసిన సినిమాలన్నీ బ్లాక్ బస్టర్ హిట్స్ అవ్వడంతో లక్కీ హీరోయిన్ మారిపోయింది. కానీ రీసెంట్?గా విడుదలైన సికిందర్ మూవీ ఫ్లాప్ కావడంతో ఈ ముద్దుగుమ్మ కెరీర్?కు కాస్త బ్రేక్ పడినట్లు తెలుస్తోంది. ఇక కాస్త ఫ్రీ టైమ్ దొరకడంతో ఈ ముద్దుగుమ్మ వెకేషన్ కు వెళ్లి ఎంజాయ్ చేస్తుంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. ఇందులో రష్మిక చాలా క్యూట్ గా కనిపిస్తుంది. ఇక నేడు ఈ బ్యూటీ పుట్టిన రోజు కావడంతో పలువురు సెలబ్రిటీలు ఈ ముద్దుగుమ్మకు బర్త్ డే విషెస్ తెలుపుతున్నారు.



# వాల్తేరు వీరయ్యతో పుష్పరాజ్

## ఎడిట్ వీడియో మెగా ఫ్యామిలీకి కిక్



ఒకప్పుడు మెగా ఫ్యామిలీలో అల్లు ఫ్యామిలీ ఇమిడి ఉండేది. కాని ఇప్పుడు రెండు ఫ్యామిలీలు వేరు వేరు అని, అల్లు అర్జున్ మెగా హీరోగా కాకుండా అల్లు హీరోగానే చెప్పుకుంటున్నాడని ప్రచారాలు జరుగుతున్నాయి. గత కొద్ది రోజులుగా అల్లు వర్సెస్ మెగా రచ్చ గురించి నెట్టింట జోరుగా చర్చ నడుస్తూ ఉంది. ఏ చిన్న ఛాన్స్ దొరికిన సోషల్ మీడియాలో వీరిద్దరి మధ్య విబేధాలు వచ్చాయని దానికి సాక్షం ఫలానా అంటూ ఏవో ఫొటోలు, వీడియోలు చూపిస్తూ ఉంటారు. అయితే తాజాగా నెట్టింట చక్కర్లు కొడుతున్న వీడియో అటు కొణిదెల, ఇటు అల్లు ఫ్యాన్స్‌కి మాంచి కిక్ ఇస్తుంది. మెగాస్టార్ రీఎంట్రీ తర్వాత బిగ్గెస్ట్ హిట్‌గా నిలిచిన చిత్రం 'వాల్తేరు వీరయ్య'. బాబీ కొల్లి దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 సంక్రాంతికి వచ్చింది. ప్రపంచ వ్యాప్తంగా రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూలు చేయడంతో పాటు ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరించింది. మరోవైపు అల్లు అర్జున్ పుష్ప, పుష్ప2 చిత్రాలతో తన క్రేజ్‌ని మరింత పెంచుకున్నాడు. బన్నీ క్రేజ్ ఇప్పుడు గ్లోబల్ స్థాయికి చేరింది. అయితే ఓ నెటిజన్ ఇప్పుడు వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలను కలిపి క్రాస్ ఓవర్ వీడియో మాదిరిగా ఎడిట్ చేసాడు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతుంది. 'వాల్తేరు వీరయ్య', 'పుష్ప 2' సినిమాలలోని కొన్ని ఇంట్రెస్టింగ్ సీన్స్ తో ఈ వీడియో రూపొందించారు. 'పుష్ప 2' ఇంట్రడక్షన్ సన్నివేశంలో జపాన్ హార్బర్ లో అల్లు అర్జున్ ను వేలాడదీస్తారు. అక్కడికి వచ్చిన చిరంజీవి "వాల్తేరు వీరయ్యని నేనే.. మీరు వెతుకుతున్న గ్యాంగ్ లీడర్ ని నేనే.. మీ కథలోకి నేను రాలేదు. నా కథలోకే మీరందరూ వచ్చారు. నేను ఇక్కడికి అడుగెట్టిందే వీడి కోసం" అని డైలాగ్ చెబుతారు. సీఎం అవ్వడానికి 100 కోట్ల దాకా ఖర్చు అవుతుందని బన్నీతో రావు రమేష్ చెప్పే సన్నివేశంలోకి చిరు వచ్చినట్టుగా క్రియేట్ చేశారు. ఫోటో తీయమని అల్లు అర్జున్ అంటే.. ఒక్క నిమిషం ఉండమని చిరంజీవి కళ్లద్దాలు పెట్టుకోవడం బాగా సింక్ అయింది. ఇక పుష్ప-2 ఇంటర్వెల్ సీన్ లో షెకావత్ కి పుష్పరాజ్ సారీ చెప్పడానికి రెడీ అవుతుండగా.. మధ్యలోకి వచ్చిన వీరయ్య తెలుగులో నాకు నచ్చని పదం అంటూ డైలాగ్ చెబుతాడు. ఇలా సరదాగా వాల్తేరు వీరయ్య, పుష్ప రాజ్ పాత్రలతో ఎడిట్ చేసిన వీడియో ఫ్యాన్స్‌ని ఎంతగానో అలరిస్తుంది.

# కూలీ వర్సెస్ వార్-2

### ఆ రెండు బిగ్ సినిమాలకు మధ్య తీవ్ర పోటీ

### ఆగస్టులో రజనీ, ఎన్టీఆర్ సినిమాలు రిలీజ్

తలైవా రజనీకాంత్ ప్రస్తుతం లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో 'కూలీ' అనే చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. సన్‌పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధిమారన్ ఈ సినిమాను భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా.. తలైవ కెరీర్‌లో ఇది 171వ సినిమా ఇది. సౌత్ ఇండియన్ మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం అందించనున్నారు. అగ్ర నటులు నాగార్జున, ఉపేంద్ర, సత్యరాజ్, చౌబిన్ సాహీర్, శృతి హాసన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. తమిళ చిత్రసీమలో ఉన్న టాప్ దర్శకుల్లో ఒకరైన లోకేష్ కనగరాజ్‌తో రజనీకాంత్ జోడీ కడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం నుంచి మేకర్స్ విడుదల తేదీని ప్రకటించారు. ఈ సినిమాను ఇండిపెండెన్స్ కానుకగా ఆగష్టు 14న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు మేకర్స్. అయితే ఇదే రోజున బాలీవుడ్ నుంచి మరో అగ్ర సినిమా రాబోతుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ హీరోలుగా నటిస్తున్న చిత్రం వార్ 2. ఈ సినిమాకు అయాన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తుండగా.. ఆదిత్య చోప్రా నిర్మిస్తున్నాడు. అయితే ఈ మూవీ కూడా ఆగష్టు 14నే విడుదల కాబోతుంది. రెండు పాన్ ఇండియా సినిమాలు అలాగే భారీ అంచనాలు కూడా ఈ రెండు సినిమాలకు ఉండడంతో బాక్సాఫీస్ వద్ద క్లాష్ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. కూలీ గ్యాంగ్‌స్టర్ బ్యాక్‌డ్రాప్‌లో రాబోతుండగా.. వార్ 2 దేశభక్తి నేపథ్యంలో రాబోతుంది.







# సింహానికి పాస్‌పోర్టు ఇచ్చిన రాజమౌళి

గత కొన్నిరోజులుగా షూటింగ్‌తో బిజీగా ఉన్న సూపర్ స్టార్ మహేశ్ బాబు తాజాగా ఫ్యామిలీతో కలిసి వెకేషన్‌కి వెళ్లాడు. రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని తిరిగిఇవ్వడంతో హైదరాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దర్శనమిచ్చాడు ప్రిన్స్. ఆర్ఆర్ఆర్ వంటి బ్లాక్ బస్టర్ తర్వాత దిగ్గజ దర్శకుడు ఎస్-ఎస్ రాజమౌళి, మహేశ్ బాబు కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 29 అనే వర్కింగ్ టైటిల్‌తో రాబోతున్న ఈ ప్రాజెక్ట్‌ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్‌పై కె.ఎల్. నారాయణ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. మహేశ్ రాజమౌళి కాంబోలో ఫస్ట్ మూవీ కావడంతో భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇక ఈ చిత్రంలో ప్రియంకా చోప్రా కథానాయికగా నటిస్తుండగా.. మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ విలన్ పాత్రలో నటించబోతున్నట్లు సమాచారం. అయితే ఈ సినిమా మొదలుపెట్టినప్పుడు రాజమౌళి మహేశ్ పాస్‌పోర్ట్‌ని లాక్కొని ఎటు వెళ్లకుండా చేసినట్లు ఒక వీడియో విడుదల చేసిన విషయం తెలిసిందే. దీంతో ఈ వీడియో కూడా అప్పుడు పాపులర్‌గా మారింది. అయితే ఆ వీడియోకు తాజాగా కౌంటర్ ఇచ్చాడు మహేశ్ బాబు. నా పాస్‌పోర్ట్ నాకు వచ్చినట్లు ఒక వీడియోను విడుదల చేశాడు. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.

# పృథ్వీరాజ్ సుకుమార్‌కు షాక్

## నోటీసులు జారీచేసిన ఆదాయపు పన్ను శాఖ

ఎల్ 2 ఎంపురాన్ సినిమా పై వివాదం నడుస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పటికే సీనియర్ హీరో మోహన్ లాల్ ఈ కాంట్రావర్సీపై క్షమాపణలు చెప్పారు. అలాగే నటుడు పృథ్వీరాజ్ సుకుమార్ తల్లి మల్లికా సుకుమారన్ సైతం ఈ విషయంపై రియాక్ట్ అయ్యారు. తాజాగా పృథ్వీరాజ్ కు ఆదాయపు పన్ను శాఖ నోటీసు జారీ చేసింది. మూడు చిత్రాలలో నటుడి పారితోషికం గురించి సమాచారం కోరుతూ ఆదాయపు పన్ను శాఖ నోటీసులు పంపించినట్లు తెలుస్తోంది. కడువ, జనగణమన, గోల్డ్ చిత్రాల పారితోషికానికి సంబంధించిన సమాచారం అందించాలని ఆ నోటీసులు పేర్కొంది. ఈ చిత్రాలకు నటుడు ఎటువంటి పారితోషికం తీసుకోలేదు. అయితే సహ నిర్మాతగా దాదాపు 40 కోట్లు సంపాదించాడని సమాచారం. ఈ పేరుతో వచ్చిన డబ్బుపై ఆదాయపు పన్ను శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది. ఇది సహజమైన ప్రక్రియ అని ఆదాయపు పన్ను శాఖ వివరించింది. గత నెల 29న పృథ్వీరాజ్ కు ఇమెయిల్ ద్వారా నోటీసు అందింది. ఈ నెల 29వ తేదీలోపు నోటీసుకు వివరణ ఇవ్వాలని వారికి తెలిపింది. ఇదిలా ఉండగా, ప్రముఖ పారిశ్రామికవేత్త గోకులం గోపాలన్ చెన్నై కార్యాలయం, నీలంకర నివాసంపై ఈడీ నిన్న దాడులు నిర్వహించింది. అలాగే కేరళ, తమిళనాడులోని ఐదు ప్రదేశాలలో ఈ తనిఖీలు జరిగాయి. 14 గంటలపాటు ఈ తనిఖీలు జరిగాయని.. అర్ధరాత్రి పూర్తైనట్లు తెలుస్తోంది. నిన్న కోజికోడ్‌లో ఉన్న గోపాలన్‌ను సాయంత్రం చెన్నైకి పిలిపించి, అర్ధరాత్రి వరకు ప్రశ్నించారు. విచారణ అనంతరం పత్రాలు, రూ.1.5 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన పత్రాలను వివరంగా పరిశీలించి, మళ్ళీ ప్రశ్నించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.



# ఎన్టీఆర్ అంటే నాకు ఎంతో ఇష్టం : హృతిక్‌రోషన్



యంగ్ రెబల్ స్టార్ ఎన్టీఆర్ ఇటీవలే దేవర సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహించిన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టింది. ఇందులో తారక్ సరసన బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించింది. ఈ సినిమా తర్వాత తారక్ ప్రస్తుతం వార్ 2 చిత్రంలో నటిస్తున్నారు. డైరెక్టర్ అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ఎన్టీఆర్ తోపాటు బీటౌన్ హీరో హృతిక్ రోషన్ సైతం ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. కొన్ని నెలలుగా ఈ మూవీ షూటింగ్ వేగంగా జరుగుతుంది. ఇందులో తారక్ రా ఏజెంట్ పాత్రలో కనిపించనున్నారని టాక్. ఈ మూవీ అప్డేట్స్ కోసం తారక్ ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఎన్టీఆర్ గురించి బాలీవుడ్ స్టార్ హృతిక్ రోషన్ ఆసక్తికర కామెంట్స్ చేశారు. తాజాగా ఓ ఈవెంట్‌లో పాల్గొన్న హృతిక్ రోషన్ వార్ 2 సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ మూవీ ఆగస్ట్ 14న రిలీజ్ కాబోతుందని మరోసారి స్పష్టం చేశారు. అలాగే తారక్ గురించి మాట్లాడుతూ.. "నాకు ఇష్టమైన సహనటుడు ఎన్టీఆర్. అతడు గొప్ప నటుడు. మంచి టీమ్ మేట్. మా సినిమా అద్భుతంగా వచ్చింది. ఒకపాట మినహా వార్ 2 సినిమా షూటింగ్ పూర్తయ్యింది. ఆగస్ట్ 14న ఈ సినిమా థియేటర్లలో విడుదల కానుంది. ఈ మూవీ కోసం ఎంతో ఆసక్తిగా వెయిట్ చేస్తున్న" అని అన్నారు. దీంతో అక్కడున్నవారంత ఫుల్ ఖుషీ అయ్యారు. గతంలో స్పై థ్రిల్లర్ యాక్షన్ డ్రామాగా వచ్చిన వార్ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ అయ్యింది. ఇందులో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ హీరోలుగా నటించారు. ఇప్పుడు ఈ సినిమాకు సీక్వెల్ తెరకెక్కిస్తున్నారు. అదే వార్ 2. ఇందులో హృతిక్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీ పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి.

https://youtu.be/5LAUEZ0XLYw?si=XHx1mNpct2wbRBVDhttps://youtu.be/5LAUEZ0XLYw?si=v3z_R8WJIFspEiyP
Song Details :
Lyrics : Parlapalli Rajamogili
Singer : Telu Vijaya
Chorus: Srilatha & Siri
Music : Rajesh Pothuganti
Dj mixing : Linga
Final mixing : Danala Sreenu
DOP : Madhu Swasa
Direction & Editing : Laxman Mamindla
Producers : Sirisugathri & Sukrutha
sharmikartha, Karma, Kriya :
Sumanthkumar. B



## శ్రీరామనవమి సర్వ శ్రేయస్కరం

● ఉత్సాహం మధ్య కళ్యాణోత్సవాలు



**భద్రాచలం,ఏప్రిల్5( వెలుతురు):**

శ్రీరామనవమి పండుగ రోజే సీతారామ కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. భద్రాచలంలో ప్రత్యేకంగా కళ్యాణం జరగడం ఆనవాయితీగా వస్తోంది. కడప జిల్లా ఒంటిమిట్ట, రామతీర్థంలో కూడా కళ్యాణాలు జరుగబోతున్నాయి. శ్రీరామనవమి తొమ్మిది రోజుల పండుగగా కొందరు జరుపుకొంటారు. కొంతమంది పాడ్యమి నుంచి శ్రీరామనవమి వరకూ మరికొంత మంది శ్రీరామనవమి నుంచి వరుసగా తొమ్మిది రోజులు జరపటం కూడా కనిపిస్తుంది. నవమి ఉత్సవాల సందర్భంగా పెద్ద పెద్ద పందిళ్లు వేసి సీతారాముల కళ్యాణాన్ని శాస్త్రబద్ధంగా జరిపించి ఎంతో వైభవంగా అనేక ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను పట్టణాలు, నగరాలలో, పల్లెల్లో కూడా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. విధితో నిర్వహించుకోడానికి ముందుగా సీతారామ లక్ష్మణ, భరత, శత్రుఘ్నుల విగ్రహాలను కానీ పటాన్ని కానీ పెట్టి పూజ చేయాలి. కొంతమంది హనుమత్ సమేతుడుగా సీతామాతతో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని పూజిస్తుంటారు. పూజా ప్రదేశంలో పసుపు రాసిన పీట వేసి దాని మీద ముగ్గుదిద్ది, కుంకుమతో అలంకరించి ఆ పీట మధ్య భాగంలో చందనంతో అష్టదళ పద్మాన్ని వేయాలి. దానిమీద ఒక నూతన వస్త్రాన్ని పరిచి ఆ వస్త్రం మీద బియ్యం నలుచదరంగా ఉండేలాగా అంగుళం మందంలో పోయాలి. ఆ బియ్యం మధ్యలో ఒక కలశాన్ని పెట్టి దాని మీద కొబ్బరికాయను, ఆ కొబ్బరికాయకు ఎర్రటి వస్త్రాన్ని కిరీటంలో అమర్చాలి. కలశానికి పసుపు, కుంకుమ, చందనంతో చుట్టూ పెట్టి అలంకరించాలి. ఆ కలశంలో మామిడి ఆకులు వేయాలి. కలశానికి గంధంతోనూ, పూలు, అక్షతలతోనూ పూజ చేసి కలశం చుట్టూ అష్టదిక్పాలకులను, నవగ్రహాలను, అధిదేవత, ప్రత్యధి దేవత సహితంగా ఆవాహన చేసి మండపారాధన చేయాలి. ఈ పూజా మండపం అందంగా అలంకారంగా ఉండేందుకు ఎవరికి వారు తమ శక్తిని అనుసరించి అరటి పిలకలు, మామిడాకులు, లేత చెరకుగడలు అలంకరిస్తుంటారు. పూజా సమయంలో రామ అష్టోత్తర శతనామావళి, సీతా అష్టోత్తర శతనామావళి, ఆంజనేయ అష్టోత్తర శతనామావళి చదువుతూ తులసీ, మారేడు, తమలపాకులతో పూజ చేయాలి. తులసీతో శ్రీరాముడిని, మారేడుతో సీతాదేవిని, తమలపాకులతో ఆంజనేయుడిని పూజించడం శ్రేయస్కరం. శ్రీసూక్తం, పురుషసూక్తం, విష్ణు సహస్రనామాలు పఠించాలి. నైవేద్యంగా చక్కెర పొంగలి, పానకం, వడపప్పు, మామిడిపళ్లు పెట్టి ఆనంద కర్పూర నీరాజనాన్ని సమర్పించాలి.

## పర్ణశాల రాముడి వనవాస క్షేత్రం

● ఆనాటి ఆనవాళ్లపై ప్రజల్లో నమ్మకం



**భద్రాచలం,ఏప్రిల్5( వెలుతురు):**

వనవాసకాలంలో రాములవారు సీతా, లక్ష్మణులతో కలిసి భద్రాద్రిలో నివాసమున్న పవిత్రనేల అని భక్తుల నమ్మిక. పర్ణశాల నుంచే అమ్మవారిని రావణాసురుడు అపహరించినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. దీనికి సంబంధించిన ఆనవాళ్లు ఉన్నాయి. రాముడు సీతసమేతుడై పర్ణశాలలో నివాసమున్న విషయం తెలుసుకొని రావణుడు ఇక్కడి నుంచే అమ్మవారు సీతను అపహరించారని రామాయణం చెబుతోంది. అనంతరం రాముల వారు సీత అన్వేషణకు బయలుదేరుతారు. రావణవధ అనంతరం అక్కడకు విచ్చేస్తానని భద్రునికి వరమిస్తాడు. కొంత కాలానికి రావణ వధ జరగడం, శ్రీరామ పట్టాభిషేకం వెంట వెంటనే జరిగిపోతాయి. భద్ర మహర్షి శ్రీరామ దర్శనం కోసం తపస్సు చేస్తాడు. భక్తుని తపస్సును గమనించిన వైకంఠరాముడు యావత్ వైకుంఠమే కదిలివచ్చిన రీతిలో భద్రుడికి ప్రత్యక్షయ్యాడు. తాను కొండగా వుంటానని తనపై స్వామివారు అధిష్టించాలని భద్రుడు కోరుకుంటాడు. భక్తుని కోరిక ప్రకారమే భద్రగిరిపై సీతాసమేతంగా స్వామి వెలిశారు. ఆ తరవాత భద్రాద్రిగా, భద్రాచలంగా ఈ క్షేత్రం ప్రసిద్ధి చెందింది. గోల్కొండ రాజ్యంలో పాల్వంచ పరగణాకు కంచెర్ల గోపన్న తహశీల్దారుగా పనిచేస్తున్న సమయంలో పరమ రామభక్తుడైన గోపన్న భద్రగిరిపై వున్న శ్రీరామచంద్రప్రభువుకు ఆలయ నిర్మాణం చేయాలని తలుస్తాడు. ఈ క్రమంలో ప్రభుత్వ ఖజానాకు సంబంధించిన ధనాన్ని ఆలయనిర్మాణానికి వినియోగిస్తాడు. సమాచారం అందుకున్న గోల్కొండ పాలకుడు తానీషా అతన్ని బందీఖానాలో బందిస్తాడు. తానీషాకు రామ, లక్ష్మణులే మారువేషాల్లో వచ్చి స్వయంగా గోపన్న చెల్లించాల్సిన ధనం చెల్లించి అతన్ని విడిపించినట్టు పురాణ కథనాలు వెల్లడిస్తున్నాయి. చెరసాలనుంచి విడుదలైన గోపన్న తన జీవితాన్ని శ్రీరాముని సన్నిధిలోనే గడిపి భక్త రామదాసుగా చరిత్రలో నిలిచిపోయారు. శ్రీరాముడిపై ఆయన అనేక కీర్తనలను రాశారు. తానీషా కూడా రాముడు గొప్పతనాన్ని గుర్తించి ఆనాటి నుంచి రామకళ్యాణానికి ముత్యాల తలంబ్రాలు పంపాడని చరిత్ర చెబుతోంది. ఆదే ఇప్పుడు ఆనవాయితీగా వస్తోంది. అంగరంగవైభవంగా నిర్వహించే బ్రహ్మోత్సవాలను వీక్షించేందుకు భారీగా ఏర్పాట్లు చేశారు.



# రామరాజ్యం సుభిక్షంగా సాగింది

● ధర్మాచారణలో రాముడే ముందున్నారు

**ఒంటిమిట్ట,ఏప్రిల్20( వెలుతురు):**



శ్రీరామచంద్రుడిలోని ఆదర్శ గుణగణాలు నేటికి చెప్పుకుంటున్నామంటే రామాయణం గొప్పతనం అది. వాల్మీకి తాను చూసిన రాముడి చరిత్రను కళ్లకు కట్టినట్లుగా రామాయణం ద్వారా మనకు తెలియ చేశారు. రాముడు ధర్మాన్ని ఆచరించాడు కనుక రామాయణం అయ్యింది. రాముడు లాంటి రాజు, భర్త,సీతలాంటి బార్య అంటే ఇలా ఉండాలని కోరుకోవడం రామాయణ ఘనత మాత్రమేనని శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి అభిప్రాయపడ్డారు. రామాయణంలో రాముడి గుణగణాలు ఆదినుంచి చివరదాకా మనకు కనిపిస్తూనే ఉంటాయి. వనవాసానికి వెళ్లిన అన్న రామచంద్రుడిని వెతుక్కుంటూ భరతుడు వచ్చినప్పుడు ఆ అన్నకు, తమ్ముడికి నడుమ జరిగిన కుశల ప్రశ్నలలోనే శ్రీరాముడి ఆదర్శ గుణగణాలన్నీ కనిపిస్తాయి. ఒక వ్యక్తి బిడ్డగా తల్లిదండ్రులకు, శిష్యుడిగా గురువుకు, పాలకుడిగా ప్రజలకు లేదా ఉద్యోగస్థుడిగా ఉన్నతాధికారులకు ఎలా సేవలు చేయాలి, తన కర్తవ్యాలను ఎలా నిర్వర్తించాలి అనే విషయాలన్నీ ఈ సంభాషణలో కనిపిస్తాయని స్వామివారు అన్నారు. బిడ్డ తండ్రికి చక్కగా సేవలు చేయాలి. ఆ బిడ్డే రాజైతే అధిక శాస్త్రపరిజ్ఞానం కలిగిన వారు చెప్పిన కర్తవ్యబోధలను ఆచరిస్తుండాలి. శాస్త్రవిధి తెలిసిన పురోహితుడితో ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ యజ్ఞయాగాలు, హోమాలు చేయాలో అక్కడ వాటన్నిటినీ చేయిస్తుండాలి. దేవతలను, తల్లిదండ్రులను, గురువులను, వృద్ధులను, పండితులను, వైద్యులను గౌరవిస్తుండాలి. కేవలం తానొక్కడే ఆలోచించడం కానీ, లేదా తన ఆలోచనను బహిరంగంగా చిన్నాపెద్దా అందరిముందు ఉంచటం కానీ చేయకూడదు. ఎందుకంటే కేవలం ఒక్కడే ఆలోచించి నిర్ణయం తీసుకొన్నా ఆ నిర్ణయం సరిగా ఉండకపోవచ్చు. కనిపించిన వారందరితోనూ తన మనసులోని మాటను చెప్పి అందరితోనూ ఆలోచన చేసినా ఆ విషయాలు అందరికీ తెలిసిపోయి రహస్యం అని లేకుండా పోయే ప్రమాదం వస్తుంది. అందుకే ప్రతి వ్యక్తీ తెలివైన ఆంతరంగికులు కొద్దిమందితో మాత్రమే మంత్రాలోచన చేసి నిర్ణయాలు తీసుకొంటుండాలి. సకాలంలో చేసిన ప్రయత్నం కొద్దిపాటి శ్రమతోనే ఫలిస్తుంది. అందుకే నిర్ణయాలు చురుగ్గా తీసుకొం టుండాలి. ఉపాయం చేతకానీ, ఊహ చేతకానీ మంత్రులు చేసే ఆలోచనలు శత్రువులదాకా వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. తనకెంతటి అభిమానులైనా సరే మూర్ఖులను విడిచిపెట్టడమే మేలు. సమర్థులైన సేవకులను ఉత్తమమైన పనులకోసం, సామాన్యమైన సామర్థ్యం ఉన్నవారిని సామాన్యమైన పనులకోసం, అతితక్కువ సామర్థ్యం ఉన్నవారిని చిన్నచిన్న పనులకోసం ఉపయోగిస్తుండాలి. పాలకుడన్నవాడు సైన్యానికి తగినంత ఆహారాన్ని, ఎంత ఇవ్వాలో అంత జీతాన్ని ఎప్పటికప్పుడు ఇస్తుండాలి. జీతంకానీ, ఆహారంకానీ తగిన సమయంలో అందకపోతే సేవకులు పాలకుడి మీద కోపించి ఎదురుతిరుగుతారు. ఇక దాంతో ఎన్నెన్నో అనర్థాలు ముంచుకొస్తాయి. పాలకుడనేవాడు శత్రువుల విషయంలో తెలివిగా ప్రవర్తిస్తుండాలి. స్వదేశీయుడు, సమర్థుడు, కచ్చితంగా నిజం చెప్పేవాడు, సమయస్ఫూర్తి కలిగినవాడు అయిన పండితుడిని మాత్రమే దూతగా పెట్టుకోవాలి. శత్రువుల కదలికల విషయంలో ఎంతో మెలకువగా ఉండాలి. వ్యవసాయదారులు, గోసంరక్షణతో జీవితాన్ని గడిపేవారికి ఎప్పటికప్పుడు తగిన వసతులను కల్పిస్తూ రక్షణ ఇవ్వాలి. పాలకుడనేవాడు ధర్మమార్గంలో వెళుతూ ధర్మంగా ప్రజలను రక్షించాలి. అప్పుడే ప్రజలంతా ప్రభువుకు అనుకూలంగా ఉంటారు. ఇలాంటి పనులన్నీ భరతుడు చేస్తున్నాడా? లేదా? అని రాముడు కుశలప్రశ్నల నడుమ అడిగాడు. అంటే అలా ధర్మబద్ధంగా నడుచుకొనే పాలకుడు ప్రజల మెప్పు పొందితీరుతాడని అవగతమవుతుంది. ఇన్ని ధర్మవిశేషాలు, ఆదర్శ గుణాలు ఉన్నాయి కనుకనే రామచంద్రుడిని ఈనాటికీ అంతా ఆదర్శ ధర్మమూర్తి అని అంటున్నారు.

# ఒంటిమిట్టలో నవమి వేడుకలు



**కడప,ఏప్రిల్5( వెలుతురు):**

శ్రీరామచంద్రుడు సీతా, లక్ష్మణ సమేతంగా వెలసిన క్షేత్రమే కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామాలయం. త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరాముడు ఇక్కడ నడిచినట్టు పురాణాలు పేర్కొంటున్నాయి. కలియుగంలో స్వామివారు శ్రీకోదండరామస్వామిగా తన భక్తులకు అభయమిస్తున్నారు. శ్రీరామునికి అనుంగు భక్తుడైన ఆంజనేయస్వామి విగ్రహం ఇక్కడ లేకపోవడం విశేషం. దీన్ని బట్టి చూస్తే ఆంజనేయుని రాకకు ముందే ఈ క్షేత్రంలో స్వామివారు విహరించినట్టు తెలుస్తోంది. వానరులలో బ్రహ్మజ్ఞాని జాంబవంతుడు. ఆయన ఎన్నో యుగాలను చూశారు. అనుభవశీలి, మేధావి, శ్రీరామచంద్రుని దర్శనం చేసుకున్న అనంతరం సీతారామ, లక్షణ విగ్రహాలను ప్రతిష్టించారు. కొద్దికాలానికి సంజీవరాయ మందిరంలో ఆంజనేయవిగ్రహాన్ని నెలకొల్పారు. కలియుగంలో ఈ ఆలయాన్ని 16వ శతాబ్దంలో ఒంటెడు, మిట్టడు అనే సోదరులు ఈ దేవాలయాన్ని నిర్మించినట్టు తెలుస్తోంది. వారిపేరుతోనే ఒంటిమిట్టగా ఈ గ్రామం ఖ్యాతిచెందింది. వీరి విగ్రహాలను కూడా ఆలయప్రాంగణంలో ఏర్పాటు చేశారు. చంద్రుని వెలుగుల్లో స్వామివారి బ్రహ్మోత్సవాలను ఇక్కడ నిర్వహించడం ఈ ఆలయ ప్రత్యేకత. దీని వెనుక ఒక పురాణగాథవుంది. క్షీరసాగర మథనం తరువాత మహాలక్ష్మీదేవి అమ్మవారిని నారాయణుడు తన సతీమణిగా స్వీకరించాడు. పగలు జరిగే స్వామివారి వివాహాన్ని తాను చూడలేకపోతున్నానని ఆమె సోదరుడు చంద్రుడు స్వామివారికి విన్నవించగా ఒంటిమిట్టలో వెన్నెల వెలుగుల్లో తన కల్యాణాన్ని వీక్షించవచ్చని వరమిచ్చాడు. దాని ప్రకారమే రాత్రిళ్లు ఇక్కడ స్వామివారి బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. రాష్ట్ర విభజన అనంతరం కడప జిల్లాలోని ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి ఆలయంలో శ్రీరామనవమి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తున్నారు. ఆలయ నిర్వహణ బాధ్యతలను కూడా తిరుమల తిరుపతి దేవస్థానం వారికి అప్పగించారు. అలయ నిర్మాణం విజయనగరవాస్తుశైలిలో అద్భుతంగా నిర్మితమైవుంటుంది. మూడు గోపురాలు సుందరంగా వుంటాయి. ఆలయం లోపల స్తంభాలు, గోడలపై సజీవమైన చిత్రకళను వీక్షించవచ్చు. విఘ్నేశ్వరుడు నాట్యభంగిమలో వుండి భక్తులకు ఆశీర్వచనం ఇస్తుంటాడు. 17వ శతాబ్దంలో ఈ ప్రాంతంలో పర్యటించిన ఫ్రెంచ్ యాత్రీకుడు టావెర్నియర్ ఆలయ గోపురం దేశంలోని పొడవైన గోపురాల్లో ఒకటని పేర్కొన్నారు. ఆలయాన్ని అన్నమయ్య సందర్శించి అనేక సంకీర్తనలు రచించారు. ఆంధ్ర మహాభాగవతాన్ని రచించిన పోతనామాత్యులు ఆ గ్రంథాన్ని ఇక్కడే స్వామివారికి అంకితమిచ్చారు. అష్టదిగ్గజ కవుల్లో ఒకరైన రామభద్రకవి ఈ ప్రాంతానికి చెందినవాడేనని తెలుస్తోంది.

# జగ్జీవన్‌రామ్ సేవలు ఎప్పటికీ అజరామరం

● ఆయన జీవితం అందరికీ ఆదర్శనం
- చంద్రబాబునాయుడు

**అమరావతి, ఏప్రిల్5( వెలుతురు):**



సమసమాజ స్థాపన కోసం భారత మాజీ ఉప ప్రధానమంత్రి జగ్జీవన్‌రామ్ ఎంతో కృషిచేశారని, ఆయన సేవలను ఎప్పటికీ మరువలేమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. శనివారం ఎన్టీఆర్ జిల్లాలోని ముప్పాళ్లలో సీఎం చంద్రబాబు పర్యటించారు. ముప్పాళ్లలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పీ4లో 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద ఎంపికైన వారిని సత్కరించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రజావేదికలో సీఎం చంద్రబాబు ప్రసంగించారు. ఏపీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. అందరి ఆలోచనా విధానంలో మార్పు రావాలని సీఎం చంద్రబాబు సూచించారు. సమాజంలో అందరికీ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబు అన్నారు. మానవ జీవన ప్రమాణాలు మెరుగుపడాలని చెప్పారు. పీ4లో భాగంగా 'మార్గదర్శి-బంగారు కుటుంబం' కింద.. ఏపీలో 20 లక్షల కుటుంబాలను ఎంపిక చేశామని ప్రకటించారు. 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ అగ్రగామిగా నిలుస్తుందని తెలిపారు. దేశంలో రెండోతరం సంస్కరణలకు శ్రీకారం చుట్టామని అన్నారు. ఏపీ ఆర్థిక వ్యవస్థ ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని చెప్పారు. నాయకుడు దూరదృష్టితో ఆలోచిస్తేనే సమాజం బాగుపడుతుందన్నారు. ఏపీలో సంపద సృష్టించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సంపద సృష్టించి పేదలకు పంచుతామని అన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని తెలిపారు. పిల్లలను బాగా చదివిస్తేనే ప్రపంచాన్ని ఏలుతారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. అందరి భవిష్యత్ బాగు కోసమే తమ ఆలోచన అని సీఎం చంద్రబాబు తెలిపారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని అన్నారు. దేశంలోనే ఎక్కువ పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. దీపం-2 కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని సీఎం చంద్రబాబు ప్రకటించారు. 30 ఏళ్ల క్రితమే మహిళల కోసం డ్రాక్రా సంఘాలు తీసుకొచ్చానని గుర్తుచేశారు. ఆర్థికంగా పైకి ఎదిగిన వారు.. ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయపడాలని పిలుపునిచ్చారు. అందరికీ సమాన అవకాశాల కోసమే పీ4 విధానమని స్పష్టంచేశారు. గతంలో పీ3 విధానం వల్ల రోడ్లను బాగుచేసుకున్నామని తెలిపారు. గత జగన్ ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పులు చేసి పోయిందని ఆరోపించారు. తమది మానవతా దృక్పథంతో పనిచేసే ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అట్టడుగున ఉన్నవారికి చేయూత అందించాలని సీఎం చంద్రబాబు చెప్పారు. ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికీ తల్లికి



వందనం అందజేస్తామని సీఎం చంద్రబాబు మాటిచ్చారు. జనాభా పెరుగుదల అత్యంత ముఖ్యమని చెప్పారు. దేశంలో ఉన్న ఏ వ్యక్తీ పేదరికంలో ఉండకూడదని తెలిపారు.

Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com